ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-12-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 303 పేజీలు: 16 వెల: 8.00

'మహా' సిఎం రేసులో కొత్తపేరు 5లో

వయనాడ్ ప్రజల సంక్షేమానికి నిరంతర కృషి: ప్రియాంక

# సంపద సృష్టితో అభివృద్ధి



శనివారం నేమకల్లులో జరిగిన ప్రజావేదికలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు. చిత్రంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తదితరులు

### విజన్ 2047 పేరుతో ప్రణాళికలు

### రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం

### జీడిపల్లి, భైరవానితిప్ప ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

### నేమకల్లు ప్రజావేదికలో సిఎం చంద్రబాబు

**అనంతపురం, నవంబరు 30 ప్రభాతవార్త బ్యూరో:** విజన్ 2047 పేరుతో ప్రణాళికల రూపొందించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నానని, నా అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపచేస్తాను.రాష్ట్రంలో సంపద సృష్టి ద్వారా అభివృద్ధి చేస్తూ ఆ అభివృద్ధి ఫలాలను తిరిగి పేదలకు అందజేస్తామని, ఇదే తమ ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో శనివారం మధ్యాహ్నం లబ్ధిదారురాలు పాల్తూరు రుద్రమ్మ జూ/వీ పాల్తూరు మరిచేడప్ప ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పథకం కింద 4,000 రూపాయల వితంతు పెన్షన్‌ను ముఖ్యమంత్రి స్వయంగా అందజేశారు. అనంతరం ఇందిరమ్మ కాలనీలో గ్రామస్తులతో ముచ్చటించి వారితో ముఖ్యమంత్రి ఫొటో దిగారు. తదనంతరం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో లబ్ధిదారురాలు బోయ భాగ్యమ్మ జూ/వీ బోయ ముక్కన్న ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పథకం కింద 15 వేల రూపాయల వికలాంగుల పెన్షన్‌ను స్వయంగా అందజేశారు.ఆ తరువాత ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకుని స్వామివారి సీఎం దర్శించుకున్నారు. దేవాలయంలోని స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి ముఖ్యమంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆంజనేయస్వామి దేవాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక పేదల సేవలో కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ తమ్ముళ్ల హుషారుగా ఉన్నారా.... ఆడ బిడ్డలూ.. ఆనందంగా ఉన్నారా అంటూ ఆప్యాయంగా పలకరించి ప్రసంగాన్ని ప్రారంభించారు. తాను ప్రతిపక్షనేతగా ఏప్రిల్ 11వ తేదీన అనంతపురం జిల్లాలోని కనేకల్లుకు వచ్చాను. తిరిగి మరల ఈరోజు వచ్చాను. ఆరోజు నేను 11న వచ్చినందుకు ఈరోజు మీరు ప్రతిపక్షానికి 11సంఖ్యనే ఇచ్చి కూటమి సర్కారును అధికారం లోకి తీసుకువచ్చారు. ఆరోజు గ్రామలకు మంచి రోజులు వస్తాయని, మీ బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని, భూకబ్జాలు చేసే వారి భరతం పడతానని ఆనాడు హామీ ఇచ్చాను. రాయలసీమను రాళ్ల సీమ కాదు రతనాలసీమగా చేస్తామని చెప్పాను. మీ ఆశలు ఏ ప్రభుత్వం నెరవేస్తుందో ఆ ప్రభుత్వానికే మీరు పట్టం కట్టారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 93 శాతం స్ట్రైకింగ్ తో, 57 శాతం ఓట్లు వేసి కూటమి సర్కార్‌ను గెలిపించారు. ఆఘనత మీకే దక్కింద >>2

# ఇక 'ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు'!

### రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇచ్చే యోచనలో ప్రభుత్వం

### ప్రజల ఆర్థిక స్థితిగతులను అంచనావేసి వారి అభివృద్ధికి మరిన్ని ప్రోత్సాహకాలు

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు(ఎఫ్‌బీసీ) ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.వివిధ శాఖల వద్ద ఉన్న కుటుంబ సమాచారాన్ని క్రోడీకరించి ఈ కార్డును రూపొందించనుంది. దీని జారీలో ప్రధాన లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడం, వారిని ఆర్థికంగా పైకి తేవడం. కృత్రిమ మేధ(ఏఐ) ఆధారంగా ఇది పనిచేస్తుంది. ఇందులో భాగంగా ఒక కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించి, వారికి ఇప్పటికే అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలను విశ్లేషణ చేసి ఆ సభ్యుల ఆర్థికాభివృద్ధికి ఇంకా ఎలాంటి పథకాలు అవసరమో వాటికి అనుసంధానం చేస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) తనంతట తానే కుటుంబానికి ఏది అవసరమో ఉత్తమ ఎంపిక చేస్తుంది. రైతులకు సంబంధించిన పొలం వివరాలు ఉంటాయి. ఇందులో ఈక్రాప్‌లో నమోదు నుంచి పెట్టుబడిసాయం, ఇతర పథకాలు, అందిన సాయం వివరాలు కన్పిస్తాయి. గ్రామం నుంచి మరో గ్రామానికి, పట్టణానికి వలస వెళ్లినప్పుడు ఈ యాప్ ద్వారా చిరునామా మార్చుకునే వెసులుబాటు కల్పిస్తారు. రాష్ట్రంలో పట్టణాలు, నగరాలతోపాటు 13,000లకు పైగా గ్రామాలకు సంబంధించి మౌలిక సౌకర్యాలు, కుటుంబాల వివరాలు ఉంటాయి.

పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ఏపీ ప్రభుత్వం త్వరలో విడుదల చేయనున్న స్వర్ణాంధ్ర2047(విజన్ డాక్యుమెంట్) సాధనకు ఇది కీలకంగా మారనుంది. ఇందుకు సంబంధించి మొబైల్ యాప్‌లో ఆయా కుటుంబాల సభ్యులూ ఈ సమాచారాన్ని అంతా చూసుకోవచ్చు. డిసెంబర్ 2న సచివాలయంలో సీఎం చంద్రబాబు దీనిపై వివిధ శాఖల అధికారులతోపాటు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో చర్చించనున్నారు. వారి నుంచి సూచనలు తీసుకోనున్నారు.

**2019లోనే ఎఫ్‌బీసీని సిద్ధం చేసిన లోకేశ్ :** 2019లోనే అప్పుడు మంత్రిగా ఉన్న లోకేశ్ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డుకు సంబంధించిన కార్యక్రమ అమలును ప్రారంభించారు. ప్రపంచబ్యాంకుకు దీనిపై ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర డేటా సెంటర్‌లోని అన్ని వివరాలనూ దీనికి అనుసంధానించే చర్యలు చేపట్టారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే దీన్ని పక్కన పెట్టింది. దేశంలోని వివిధ రాష్ట్రాలు ప్రస్తుతం ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రభుత్వం వివిధ రకాలుగా కుటుంబాల సమాచారాన్ని సేకరిస్తోంది. అర్హులను వీటి ఆధారంగా ఎంపిక చేసి పథకాలను అమలు చేస్తోంది. పౌరసరఫరాలశాఖ (రేషన్‌కార్డులు), సెర్ప్ (పింఛన్లు, పొదుపు సంఘాలు), గ్రామ/వార్డు సచివాలయ (కుటుంబాల సమాచారం), పంచాయతీరాజ్(గృహనిర్మాణ), సీఎఫ్ఎంఎస్ (ప్రభుత్వ ఉద్యోగులు) తదితర శాఖల వద్ద ఏపీలోని కుటుంబాలు, అందులోని సభ్యుల సమాచారం ఉంది. టన్నిటినీ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ద్వారా అనుసంధానించి ఒకే వేదికపైకి తెస్తారు.

**కుటుంబానికి ఒక గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడీ) :** ఎఫ్‌బీసీ అమల్లో భాగంగా కుటుంబానికి యూనిక్ ఐడీ ఇస్తారు. అందులో వారి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు ఉంటాయి. ఏ పథకం ద్వారా ఎంత ప్రయోజనం వస్తోంది? అనే సమాచారం ఉంటుంది.కొత్త పథకానికి అర్హులైతే కుటుంబ సభ్యుల్ని వాటికి అనుసంధానించి వర్తింపజేస్తుంది. లబ్ధిదారులు ఏదైనా పథకం తమకు వద్దనుకుంటే యాప్‌లోనే నిలిపివేసుకోవచ్చు. కుటుంబం పేరుపై ఉన్ననెలవారీ బిల్లులు, విద్యుత్ మీటర్ల వివరాలు ఇందులో కనిపిస్తాయి.

# అధికారులు అప్రమత్తం

### తుఫానుపై సమీక్ష జరిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ నవంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** పెంగాల్ తుపాను పై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష చేపట్టారు. విపత్తు నిర్వహణ శాఖ, కలెక్టర్లు, సీఎంవో, రియల్ టైం గవర్నెన్స్ అధికారులతో చర్చించారు. అన్ని స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.అన్ని స్థాయిల అధికార యంత్రాంగంతో సీఎం చంద్ర బాబు వర్చువల్‌గా మాట్లాడారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం శుక్రవారం మధ్యాహ్ననానికి తుపానుగా మారినట్లు భారత వాతావరణ శాఖ పేర్కొంది. దీనికి ఫెంగాల్‌గా నామకరణం చేశారు. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ శనివారం మధ్యాహ్ననికి కారైకాల్ మహాబలిపురం మధ్యలో తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. ఈ కారణంగా ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ఇన్‌ఛార్జిడైరెక్టర్ కేవీఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, >>2


శనివారం భారీ వర్షాలకు జలమయమైన చెన్నైలోని రహదారులు

# ముంచెత్తిన తుఫాను

### తడలో అత్యధిక వర్షపాతం

### నీట మునిగిన చెన్నై నగరం

### వణుకుతున్న తీరప్రాంత గ్రామాలు


తుపానుతో వేటకు వెళ్లకుండా పడవల రేవులో నిలిచిన బోట్లు


**తడ, నవంబరు 30 ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగస్ తుపాను ఇప్పటికీ తీరం దాటకపోవడంతో తమిళనాడుతో పాటు ఆ రాష్ట్ర సరిహద్దుల్లోని గ్రామాల్లో తుపాను ప్రభావం దడదడలాడిస్తోంది. ఈదురుగాలులు, భారీ వర్షాలతో తిరుపతి జిల్లా తడ మండలంలో జనజీవనం స్తంభించింది. గత నాలుగురోజులుగా పులికాట్ సరస్సులో జాలర్లు వేట నిలిపేశారు. తడ, భీములవారిపాలెం పడవల రేవుల్లో బోట్లు నిలిచిపోయాయి. సరిహద్దు గ్రామాల ప్రజలు ఇళ్లు దాటడానికి భయపడుతున్నారు. ఇదిలా >>2

## దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమవాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరికి 150 కిలోమీటర్లు, చెన్నైకి 140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. సాయంత్రానికి తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తమిళనాడుపుదుచ్చేరి తీరాల వద్ద, కారైకాల్‌మహాబలిపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.ఈ ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురస్తాయని వాతావరణ శాఖ వివరించింది. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. 70 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలకు అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ ప్రకటించింది. తిరుపతి జిల్లాపై ఫెంగల్ తుపాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. శుక్రవారం రాత్రి నుంచి ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది. దీంతో తిరుపతి ఎయిర్‌పోర్టు నుంచి రాకపోకలు సాగించే 4విమాన సర్వీసులను రద్దు చేశారు. హైదరాబాద్, విశాఖ, బెంగళూరు వెళ్లాల్సిన విమానాలను ఇండిగో ఎయిర్ లైన్స్ రద్దు చేసింది. మరోవైపు భారీ వర్షాల కారణంగా ఏర్పేడు మండలంలో సీత కాలువ పొంగిపొర్లుతుంది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. గడిచిన 6గంటల్లో గంటకు 12కిలోమీటర్ల వేగంతో తుపాన్ కదులు >>2

### రాజధానిలో భారీ స్థాయిలో ఇఎస్ఐ

# హాస్పిటల్, మెడికల్ కాలేజి



### ఈ నెలాఖరుకు భూకేటాయింపులు పూర్తి

### జనవరి నుంచి రాజధాని నిర్మాణ పనులు

### మీడియాతో మంత్రి నారాయణ

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వ మూడు ముక్కలాటతో రాజధానిలో కార్యాలయాల ఏర్పాటుకు సంస్థలు ముందుకు మంత్రి నారాయణ రాలేదన్నారు 2019 కి ముందు 131 సంస్థలకు భూములు కేటాయించగా వాటిలో కొన్ని మాత్రమే తమ కార్యాలయాలు ఏర్పాటు ప్రారంభించాయన్నారు. భూములు కేటాయించిన ఇతర సంస్థల నుంచి రాతపూర్వకంగా వివరాలు కోరుతున్నట్లు మంత్రి తెలిపారు..రాజధానిలో సంస్థలకు భూకేటాయింపులపై వేసిన కేబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో సమావేశమైంది.మంత్రులు నారాయణ,కొల్లు రవీంద్ర తో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.మంత్రులు పయ్యావుల కేశవ్,టీజీ భరత్, దుర్గేష్, సంధ్యారాణి జూమ్ ద్వారా సమావేశానికి హాజరయ్యారు.2019 కి ముందే టీడీపీ ప్రభుత్వంలో 131 సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. అయితే ఆయా సంస్థలకు కేటాయించిన భూములను సంబంధించి కాల పరిమితి ముగియడంతో తిరిగి వారి నుంచి రాత పూర్వకంగా అంగీకారం తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు,ఈ వివరాలు మంత్రి పి.నారాయణ కార్యాలయం నుంచి సమాచార పత్రం విడుదల చేసారు.అమరావతిలో భారీ స్థాయిలో ఈఎస్ఐ ఆసుపత్రి,మెడికల్ కాలేజీ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఈరోజు కేబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు...అలాగే గత ప్రభుత్వంలో భూములు పొందిన సంస్థలకు పూర్తి అంగీకారం తెలుపుతూ మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుందన్నారు. ఆయా సంస్థల వివరాలు..సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్స్ అండ్ డిజైన్ కు(దిగిగిడీ)5 ఎకరాలు కేటాయింపు.. ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ(బివివీగీ)కి 0.8 ఎకరాలు కేటాయింపు, బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌కు 15 ఎకరాలు కేటాయింపు, లార్సన్ అండ్ టర్బో స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కి 5 ఎకరాలు కేటాయింపు, బ్రహ్మకుమారి ఎడ్యుకేషన్ సొసైటీ కి 10 ఎకరాలు కేటాయింపు... టీటీడీ కి గతంలో కేటాయించిన 25 ఎకరాలకు పూర్తి అంగీకారం. అయితే గతంలో ఇచ్చిన వారికి అప్పటి ధరలకే భూములు ఇస్తున్నామన్నారు మంత్రి. దీంతో పాటు ఆయా సంస్థలకు ఇతర రాష్ట్రాల్లో ఎంత భూమి కేటాయించారు..ప్రస్తుతం ఎంత అవసరం అనేదానిపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు.కొత్తగా భూ కేటాయింపులు చేసే సంస్థలకు ధరల అంశంలో ఒక పాలసీ తయారు చేస్తామన్నారు.అన్నీ సంస్థలకు వచ్చే నెలాఖరులోగా భూకేటాయింపులు పూర్తవ్వాలని అధి కారులను ఆదేశించామన్నారు. >>2

### విజయనగరం జిల్లాలో ఘోర ప్రమాదం

# కారు బోల్తా: నలుగురి మృతి

### మృతులంతా శ్రీకాకుళం వాసులు

**భోగాపురం (విజయనగరం జిల్లా) నవంబరు 30 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా భోగాపురం జాతీయ రహదారిపై పోలిపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు బోల్తాపడిన సంఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులంతా శ్రీకాకుళం టౌన్‌కి చెందిన వారుగా పోలీసులు భావిస్తున్నారు. కారు శ్రీకాకుళం నుంచి విశాఖ వెళుతుండగా పోలిపల్లి సమీపం లోని పెట్రోల్ బంకు వద్ద అదుపు తప్పి అవతలి రోడ్డు మీదకు పల్టీలు కొట్టింది. అవతలి రోడ్డులో ఎదురుగా వస్తున్న లారీ ఈ కారును బలంగా ఢీ కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఒక మహిళతో పాటు నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కారులో చిక్కుకున్న మృతదేహాలను వెలికి తీశారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం శ్రీకాకుళం టౌన్‌కి చెందిన గవిడి కౌశిక్, వద్దే అభినవ్, వద్దే మాణిమాల, డ్రైవర్ జేఎస్ మృతి చెందారు. ఇందులో వద్దే అభినవ్, మణిమాల భార్యభర్తలు కాగా కౌశిక్ అభినవ్ స్నేహితుడు. విశాఖపట్నంలో జరిగే ఐబీపీఎస్ బ్యాంకు మెయిన్ ఎగ్జామ్ కోసం స్నేహితుడు కౌశిక్ కారులో బయలుదేరారు.ఇంతలో పోలిపల్లి వద్దకు వచ్చేసరికి టైరు పేలడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. కౌశిక్ బంగారం షాపు నిర్వహిస్తుండగా అభినవ్ శ్రీకాకుళంలో ల్యాబ్ నిర్వహిస్తున్నారు.



# రూ.60వేల కోట్లతో పెట్రో కెమికల్ కాంప్లెక్స్

### పారిశ్రామిక హబ్‌గా సంతబొమ్మాళి

### రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం/సంతబొమ్మాళి, నవంబరు 30 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టుకు అనుబంధంగా తీర ప్రాంతంలో రూ.60వేలకోట్లతో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖమాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సంతబొమ్మాళి మండలంలో శనివారం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ పెట్రో కాంప్లెక్స్ ఏర్పాటు కోసం పోర్టు పరిసర ప్రాంతంలో 8వేల ఎకరాలు భూసమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. మూలపేట నుంచి భోగాపురం వరకు తీరం వెంబడి 6 లైన్ల రహదారి నిర్మిస్తే ఈ ప్రాంతం టూరిజంగా అభివృద్ధి చెంది వేలాది మందికి ఉపాధి దొరకుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ జగన్మోహన్‌రెడ్డి నిర్వీర్యం చేశారని ఏ శాఖ చూసినా అప్పులు కుప్పలుగా అస్తవ్యస్తంగా తయారయ్యారని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలలు గడచినా గత ప్రభుత్వం పాపాలే కనబడుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాటిని గాడిలో పెట్టేందుకు ప్రయత్నం చేస్తూ ముందుకు వెళ్తున్నారని మంత్రి పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్లలో 13.5లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజల నెత్తిన పెనుభారం మోపిందని వాటికోసం ఏటా వడ్డీ చెల్లిం చడానికి ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారిందన్నారు. ఆధాని కంపెనీతో విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్న జగన్మోహన్‌రెడ్డి ఏకంగా 1750 కోట్లు రూపాయలు ముడుపులుతో అవినీతికి పాల్పడిన విషయం ఇటీవల అమెరికాలో వెలుగు చూసిందన్నారు.ఇంత దోపిడీకి పాల్పడిన వ్యక్తి ఇప్పుడు విద్యుత్ ఒప్పందాలపై ఆవాకుల చెవాకులు చెప్పి అవినీతిని కప్పి పుచ్చుకోవడానికి చూస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు.

# కాంతిరాణా, విశాల్ గున్నీకి బెయిల్ ఇవ్వొద్దు

### కాదంబరీ జత్వాని కేసులో అఫిడవిట్ వేసిన సిఐడి

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబై నటి కాదంబరీ జత్వాని వైకాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుల వేధింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతి రాణా టాటా, విశాల్ గన్నీలపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు ముగ్గురి సస్పెన్షన్ ఫైల్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకం చేశారు. అధికార దుర్వినియోగ ఆరోపణలు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఐపీఎస్ అధికారులు కాంతి రాణా టాటా, విశాల్ గున్నికు బెయిల్ ఇవ్వొద్దని సీఐడీ అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ మేరకు ఏపీ హైకోర్టులో సీఐడీ శనివారం అఫిడవిట్ దాఖలు చేసింది. తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని >>2



లోక్‌సభలో విపక్షనేత రాహుల్, ఎంపి ప్రియాంక శనివారం వయనాడ్ చేరుకున్న దృశ్యం

# తొలి రోజే 90శాతం పింఛన్లు పంపిణీ

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ ఒక రోజు ముందుగా జోరుగా సాగుతోంది. డిసెంబరు 1వ తేది ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఈరోజు ఉదయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు కూడా పింఛన్ల పంపిణీలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేస్తున్నారు. పలు చోట్ల వర్గాలు పడుతున్నప్పటికీ పింఛన్ల పంపిణీ మాత్రం ఆగడం లేదు. జోరు వానలోనూ నేతలు పెన్షన్లను లబ్ధిదారులకు అందజేస్తున్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అనుకున్న విధంగానే ఈరోజు పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. వృద్ధులు, వితంతువులు, వివిధ ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, ఆయా వ్యాధుల చేత బాధింపబడేవారు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ ముందస్తు ఏర్పాట్లను ప్రభుత్వం చేసింది. అయితే శనివారం పెన్షన్ పొందని వారికి డిసెంబరు 2న అందజేయనున్నారు. కృష్ణా జిల్లా మోపిదేవి మండలంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ఏప్రిల్, మే, జూన్ నెల పింఛన్లు కలిపి జులై మొదటి తారీఖుని అందజేశామని ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా సీఎం చంద్రబాబు క్రమం తప్పకుండా పింఛన్లు అందజేస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. పింఛన్ల పంపిణీ అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. అనకాపల్లి జిల్లా నర్సీ పట్నంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. జోరువానలోనూ స్పీకర్ పెన్షన్లను పంపిణీ చేశారు. అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం ఏలేశ్వరపేట గ్రామంలో ఒకరోజు ముందుగా ప్రభుత్వం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాల్గొని లబ్ధిదారులకు డబ్బులు అందజేశారు.

### ఆ తేడాలను గమనించండి: ఎమ్మెల్యే కందికుంట

అలాగే శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో పెన్షన్లను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఒకటో తేదీ ముందే పెన్షన్ ఇవ్వాలన్న ఆలోచన ఉన్న దేశ చరిత్రలో ఏకైక ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం అని చెప్పుకొచ్చారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల తేడాలను గమనించాల్సిన్నారు. వాలంటీర్ వ్యవస్థ లేకపోతే ఏదో జరిగిపోతుందని అపోహ కల్పిస్సున్నారని అన్నారు. ఉదయం 9 గంటలకే 90 పెన్షన్లు పంపిణీ పూర్తి చేశాన్నారు. సామాజిక పెన్షన్ల టీడీపీ ఆవిర్భావం నుంచే మొదలయ్యాయన్నారు. ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వెల్లడించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని 31వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణఎన్షన్ల పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ హయాంలో పెన్షన్లు పెంచుతామని పెంచలేదని విమర్శించారు. పథకాలను వెంటనే అమలు చేస్తున్నది ఎన్డీయే ప్రభుత్వమని కన్నా లక్ష్మీనారాయణ వెల్లడించారు. సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి నూజివీడు నియోజకవర్గంలోని ముసునూరులో ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసారు.ఎన్ని ఇబ్బందులున్నా పేదలకు సకాలంలో ప్రజలందరికి పెన్షన్లు అందించాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయమన్నారు.

# కాంతిరాణా, విశాల్ గున్నీకి బెయిల్ ఇవ్వొద్దు

>> హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఐడీ అధికారులు పేర్కొన్నారు. పోలీస్ అధికారులను కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సిన అవసరం ఉందని అఫిడవిట్‌లో సీఐడీ అధికారులు తెలిపారు. జత్వానీని అక్రమంగా అరెస్ట్ చేశారని అఫిడవిట్‌లో సీఐడీ అధికారులు వివరించారు. అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఇదంతా జరిగిందని సీఐడీ అధికారులు చెప్పారు. పీఎస్ఆర్ ఆంజనేయులు చెప్పిన వెంటనే అప్పటి విజయవాడ సీపీ కాంతి రాణా ముంబైకి ఫ్లైట్ టిక్కెట్లు బుక్ చేశారన్నారు. వీళ్లకు బెయిల్ మంజూరు చేస్తే కేసు దర్యాప్తు పక్కదారి పట్టే అవకాశం ఉందని తెలిపారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని వ్యవహరించిన అధికారులకు బెయిల్ మంజూరు చేస్తే ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉందని సీఐడీ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ, ఏసీపీ హనుమంతరావులను డీజీపీ సస్పెండ్ చేశారు. డీజీపీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ముగ్గురు ఐపీఎస్ అధికారులపై కూడా వేటు పడింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది. జీవో నంబర్ 1590, 1591,1592 విడుదల చేసింది. కాన్ఫిడెన్షియల్ అని వెబ్‌సైట్‌లో ప్రభుత్వం పేర్కొంది. వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తనపై అన్యాయంగా కేసు పెట్టి, తల్లిదండ్రులను అరెస్ట్ చేశారని నటి జత్వానీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పారిశ్రామికవేత్తపై తాను పెట్టిన కేసును వెనక్కి తీసుకునేలా చేసేందుకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారని, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే ఆగమేఘాల మీద ముంబై వచ్చి తనతో పాటు తల్లిదండ్రులను అరెస్ట్ చేయడం కుట్రలో భాగమేనని ఆమె పేర్కొన్నారు.పీఎస్ఆర్ ఆంజనేయులు నేతృత్వంలోనే తనను అక్రమంగా నిర్బంధించారని ఆమె పేర్కొన్నారు. తన పూర్వాపరాలు, ముంబైలో తన నివాసం తదితర అంశాలపై విశాల్ గున్నీ ద్వారా ఆరా తీయించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యాసాగర్‌ను వెంటనే అరెస్ట్ చేసి తనకు, తన కుటుంబ సభ్యులకు పోలీసు రక్షణ కల్పించాలని కాదంబరి కోరిన విషయం తెలిసిందే.

**నిబంధనలకు పూర్తి విరుద్ధంగా..** పక్కా స్కెచ్‌తోనే ముంబై నటి కాదంబరి జెత్వానీని ముంబై నుంచి ప్రత్యేక ఫ్లైట్‌లో తీసుకొచ్చి వేధించారు. నాటి ముఖ్యమంత్రి జగన్ తన సొంత మనుషులను కాపాడుకోవడం కోసం ఓ మహిళను బలి చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఎస్ఐ అధికారులు, పోలీసులు 24 గంటల్లో కథ నడిపారు. నిబంధనలకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించారు. నాటి ప్రభుత్వ పెద్దల ఆదేశంతో పోలీసులు దారుణం వ్యవహరించిన తీరు వెలుగులోకి వచ్చింది. సాధారణంగా పరిశ్రమల పెద్దలపై పెట్టే కేసు, సినిమా కేసులో మహిళను విచారించేందుకు నోటీసు ఇవ్వాలి. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం విచారించాలి. ఆ నిబంధనలన్నీ తుంగలోకి తొక్కారు. ఈ కథ మొత్తం తాడేపల్లి డైరెక్షన్‌లో సాగింది. పోలీసులు ఆగమేఘాలపై వారెంట్ తీసుకుని ముంబై వెళ్లారు. ఎస్ఐ స్థాయి అధికారి వెళ్లాల్సిన ఈ కేసులో ఏసీపీ స్థాయి అధికారి వెళ్లారు. కాదంబరి జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రులను విజయవాడకు తీసుకొచ్చి ఎన్నో విధాలుగా వేధించారు. కాగా ఈ వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. ప్రత్యేకంగా నియమించిన అధికారి వివరాలు సేకరిస్తున్నారు.

# వక్ఫ్ బోర్డును రద్దు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వక్ఫ్‌బోర్డును ఏపీ ప్రభుత్వం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించే దిశలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. వైకాంగ్రెస్ పార్టీలో ఏర్పాటు చేసిన వక్ఫ్ బోర్డును ఆ దిశలో రద్దు చేసినట్లు తెలిపింది.బోర్డులో సుపరిపాలన, ఆస్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.త్వరలోనే కొత్త బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.

# ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్

**విజయవాడ నవంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని విద్యా శాఖ నిర్ణయించింది. బడుల్లోని మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యా ఆధారంగా వాటిని రెండు రకాలుగా కేటాయిస్తారు. అయాచోట్ల పరిస్థితులను మదింపు చేసి, ఒకటి నుంచి ఐదు వరకు స్టార్లు ఇస్తారు. తక్కువ స్టార్లు సాధించిన పాఠశాలలపై దృష్టి సారించి, వాటి అభివృద్ధికి కృషి చేస్తారు. డిసెంబరు 7న నిర్వహించనున్న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మెగా సమావేశాల నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, పదో తరగతిలో ఉత్తీర్ణత, 1-9 తరగతుల్లో పిల్లలు సాధించిన మార్కుల ఆధారంగా అకడమిక్ స్టార్ రేటింగ్ ఇస్తారు. బడుల్లో మరుగుదొడ్ల విద్యుత్, డిజిటల్ సదుపాయం ప్రహరీ, తాగునీరు, ఫర్నీచర్ , తరగతి గదులు , గ్రంథాలయం వంటి సౌకర్యాల ఆధారంగా కూడా రేటింగ్ కేటాయిస్తారు. ఆన్‌లైన్‌లో ఇప్పటికే ఆయా వివారలు ఉన్నందున వాటి ఆధారంగా ఈ కసరత్తు చేస్తున్నారు. మొదటిసారిగా విద్యార్థుల తల్లి దండ్రులు - ఉపాధ్యాయుల సమావేశాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఒకేసారి ప్రభుత్వం నిర్వహించనుంది. కొన్నేళ్లుగా విద్యాశాఖలో ఇలాంటి ప్రయత్నాలు జరగలేదు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. బాపట్లలోని పురపాలక పాఠశాల తల్లిదండ్రుల సమావేశంలో సీంఎ పాల్గొంటారు. ఈ సమావేశాల నిర్వహణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. తల్లిదండ్రులను ఆహ్వానించేందుకు ప్రత్యేక పత్రికను రూపొందించడంతోపాటు వారి ఫోన్లకు సంక్షిప్త సందేశాలు పంపిస్తారు.



శనివారం నేమకల్లులో జరిగిన సభకు హాజరైన పింఛన్ దారులు, ప్రజలు

# సంపద సృష్టితో అభివృద్ధి

>> న్నారు. మీ జీవితాల్లో వెలుగు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. మన దేశంలో ఇచ్చినంత విధంగా పెన్షన్లు ఇవ్వడం లేదని, కర్ణాటకలో 1,200, కేరళలో 1,600, ఒరిస్సాల 700, తెలంగాణలో 2,000, మధ్యప్రదేశ్, వెస్ట్ బెంగాల్లో వెయ్యి రూపాయలు చొప్పున పెన్షన్లు ఇస్తున్నారని, కానీ తాను అన్ని రాష్ట్రాల కన్నా అధికంగా పెన్షన్లను ఇస్తున్నానని, ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలన్నారు. అధికారంలోకి రాగానే ఉద్యోగుల మాదిరిగానే ప్రతినెలా ఒకటవ తేదీనే పెన్షన్లను అందించే ఏర్పాటు చేశామని, ఒకటో తేదీ సెలవు రోజు ఉన్న కారణంగా ముందు రోజే 30వ తేదీనే పెన్షన్లను మీ ఇంటి వద్దకు వచ్చి అందించామన్నారు. రాబోయే రోజుల్లో పింఛన్ల పంపిణీకి సంబంధించి నేరుగా లబ్ధిదారులకు తాను ఫోన్ చేస్తానని, ఆలస్యంగా ఇచ్చే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించానని, పింఛన్ల పంపిణీ అవినీతి రహితంగా చేయాలని, మీ ఇంటికి వచ్చి మిమ్మల్ని ఆప్యాయంగా పలకరించి పింఛన్లను అందజేయాలని ఆదేశించామన్నారు. అందుకే ఈ కార్యక్రమానికి పేదల సేవలో అని నామకరణం చేశామన్నారు.గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, విధ్వంస పాలన చేశారని, తవ్విన కొద్దీ అవినీతి, అప్పులు కనబడుతున్నాయని, 10 లక్షల కోట్లు అప్పు చేశారని, అయినా కూడా నెల నెల జీతాలు ఇచ్చేవారు కాదన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని అధికారంలోకి వచ్చి మద్యాన్ని 25 సంవత్సరాలు తాకెట్టు పెట్టి అప్పులు తీసుకువచ్చారన్నారు. చాలా దుర్మార్గమైన పనులు చేశారని, ఎమ్మార్వో కార్యాలయాలను, ఆసుపత్రులను సైతం తాకట్టు పెట్టారన్నారు. నాకున్న అనుభవంతో మళ్ళీ రాష్ట్రాన్ని గట్టి ఎక్కిస్తామన్నారు. ఇందుకోసం ఆరు నెలలుగా శ్రమిస్తున్నానన్నారు.రైతుల మేలు కలిగేలా ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేసామని, భూ కబ్జాల నిరోధనకు ఆంటీ ల్యాండ్ గ్రాబింగ్ ఆక్ట్ తీసుకొచ్చామన్నారు. మీ భూమి జోలికి వస్తే వారి తాట తీస్తామన్నారు. భూ రికార్డులు కూడా గత పాలకులు ఇష్టానుసారంగా మార్పు చేశారన్నారు. తనకు అందే అర్జీలలో 40 నుంచి 50 శాతం పిటిషన్లు భూ సమస్యలపైనే వస్తున్నాయన్నారు. గత పాలకులు మధ్యాన్ని కూడా ఆదాయంగా మార్చుకున్నారని, ఇప్పటికే మీరు చూస్తున్నారు మద్యంపైన చెక్ పెట్టి దానిని కూడా ప్రభుత్వ ఆదాయంగా మారుస్తున్నామని, నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని గుంతల మయంగా చేసి వెళ్లారని, 998 కోట్ల రూపాయలు ఫైనాన్స్ కమిషన్ నిధులు ఇస్తే దుర్వినియోగం చేశారని, 4,500 ఓట్లు సద్వినియోగం చేయకుండా డైవర్ట్ చేశారన్నారు. ఈ ప్రభుత్వంలో 4,500 కోట్లతో 35 వేల పనులు పూర్తి చేయాలని, సంక్రాంతిలోపు పనులు పూర్తి చేసేందుకు ముందుకు వెళ్తున్నామన్నారు. ఆర్ అండ్ బి రోడ్ లకి 861 కోట్లు శాంక్షన్ చేసామని, మరొక 500 కోట్లు ఇస్తున్నామని, యుద్ధ ప్రాతిపదిగిన ఈ పనులు చేపడుతున్నామన్నారు. ఈ ప్రభుత్వ పని విధానాన్ని మీరు కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చెప్పిన పనులన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని, ఎవరు ఎక్కువ ఉద్యోగాలు ఇస్తే ఆ పరిశ్రమకు ఎక్కువ ఇన్సెంటివ్ ఇస్తామని, దాన్ని దేశంలోనే మొట్టమొదటిగా ప్రకటించిన ఘనత ఈ ప్రభుత్వానిదన్నారు. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ బిజినెస్ డూయింగ్ అన్నానని, ప్రస్తుతం స్పీడ్ అఫ్ బిజినెస్ డూయింగ్ అంటున్నానన్నారు. నా తమ్ముళ్లకు నాలుగు లక్షల ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మాదన్నారు. యువత అందరూ సెల్ఫోన్ ద్వారా డబ్బులు సంపాదించే మార్గం చూపిస్తామని, యువత నాలుగు గంటలు పనిచేస్తే తల్లిదండ్రులకు గౌరవం పెరుగుతుందన్నారు. చదువుకున్న యువత మీ పరిసరాల్లోని పనిచేస్తే నాలుగు డబ్బులు వస్తాయని, కుటుంబాలు బాగుపడతాయన్నారు. మహిళలలో కూడా చదువుకున్న వారు ఉన్నారబి, ఇంట్లో పని చేసుకుంటూనే తీరిక సమయంలో ఐదారు గంటలు పని చేయగలిగితే మీరు కూడా డబ్బులు సంపాదించే అవకాశం చూపిస్తామని, ఇందుకు మీరందరూ పూర్తిగా సహకరించాలని కోరుతున్నానన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తయారు చేస్తామని, తాడిపత్రి నుంచి విదేశాలకు ఒక ట్రైన్ వేసి ఇక్కడి నుంచి అరటిని ఎగుమతి చేస్తున్నారు అంటే అదే తెలుగుదేశం పార్టీ దూర దృష్టి అని మీరు అర్థం చేసుకోవాలన్నారు.

## THE GOVERNMENT OF BODOLAND THE GOVERNMENT OF BODOLAND

Results of 30/11/2024 Results of 30/11/2024

M.R.P. ₹.2/- M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 872717
2nd Prize Rs.7000/- 15533
3rd Prize Rs.3500/-
02144 12918 32601 36327 53414
57159 59803 76679 79256 84633
4th Prize Rs.200/-
0720 1945 2779 7309 7671
7876 8288 8677 8836 9113
5th Prize Rs.100/-
1071 1810 2873 4594 5440
6121 6138 6141 9364 9802
6th Prize Rs.50/-
0054 1806 2887 5172 6725 8548
0098 1867 2907 5360 6768 8660
0104 1897 2969 5405 6780 8838
0119 1932 3070 5563 6801 8938
0241 2072 3245 5686 7068 8958
0509 2076 3305 5689 7097 9002
0699 2123 3635 5752 7109 9226
0756 2176 3683 5860 7215 9294
0761 2201 3789 5899 7288 9420
0908 2204 3798 5968 7325 9448
0983 2228 4181 5969 7806 9479
1178 2280 4432 6092 7912 9736
1224 2568 4523 6149 8135 9774
1322 2663 4970 6270 8188 9879
1329 2726 5073 6422 8189 9886
1576 2836 5109 6531 8438
1694 2843 5165 6628 8508

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 025774
2nd Prize Rs.7000/- 41931
3rd Prize Rs.3500/-
00298 09477 11087 18426 40295
58677 65180 66526 76614 79170
4th Prize Rs.200/-
0325 1117 1283 1713 4649
5053 6053 6658 6985 7057
5th Prize Rs.100/-
2440 3526 3961 4346 5786
7935 8255 8410 9034 9204
6th Prize Rs.50/-
0053 1837 3720 4763 6248 8232
0294 1883 3756 4825 6577 8273
0326 2146 3762 4872 6584 8625
0462 2152 3781 4939 6590 8733
0565 2236 3842 5045 6654 8981
0625 2398 3917 5096 6661 9040
1073 2400 3918 5244 6935 9047
1214 2612 3934 5340 7118 9093
1236 2641 4031 5357 7377 9098
1331 2686 4159 5443 7401 9196
1370 2749 4253 5462 7422 9288
1432 2784 4265 5469 7458 9521
1551 3297 4306 5564 7638 9656
1617 3348 4328 5655 7779 9723
1632 3448 4403 5963 7997 9947
1691 3586 4548 6010 8086
1830 3666 4699 6145 8197

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 522514
2nd Prize Rs.7000/- 77326
3rd Prize Rs.3500/-
08689 10836 24403 32808 33598
45203 57439 73391 86422 98517
4th Prize Rs.200/-
2047 2197 2210 2619 3905
4850 5163 7568 7794 9174
5th Prize Rs.100/-
0515 2258 2833 4136 6288
6322 6995 9548 9741 9839
6th Prize Rs.50/-
0031 2260 3681 5237 6916 8482
0057 2446 3741 5242 7081 8662
0075 2515 3825 5391 7232 8677
0114 2544 3846 5451 7273 8796
0430 2606 4038 5636 7353 8885
0471 2643 4134 5707 7380 8996
0516 2800 4179 5724 7398 9108
0613 2911 4380 5752 7622 9192
0742 3220 4480 5949 7665 9206
0874 3286 4482 5976 7759 9313
1203 3304 4499 6338 7911 9480
1395 3360 4620 6424 7942 9515
1399 3409 4691 6507 7969 9567
1464 3417 4735 6705 7970 9776
1635 3444 4763 6744 7984 9868
1673 3471 4806 6760 8230
2138 3498 5056 6772 8406

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 341783
2nd Prize Rs.7000/- 20845
3rd Prize Rs.3500/-
28454 31468 33240 42532 60388
63135 71372 82281 92632 94720
4th Prize Rs.200/-
0508 0945 3677 4466 5763
6341 6567 6780 7868 7891
5th Prize Rs.100/-
0539 3214 3613 3860 5172
5873 5912 6997 7447 9640
6th Prize Rs.50/-
0281 1750 3261 5064 6254 8268
0296 1806 3337 5093 6286 8463
0307 1832 3615 5106 6760 8537
0326 1902 3760 5307 6818 8593
0387 1982 3838 5343 6825 8651
0422 1994 3847 5494 7108 8880
0556 2106 3898 5623 7153 9011
0661 2255 3912 5642 7351 9056
0700 2282 4152 5738 7456 9171
0710 2327 4331 5795 7530 9261
1279 2436 4539 5831 7623 9305
1298 2771 4599 5884 7838 9307
1335 2875 4719 5951 8034 9444
1369 2941 4785 6041 8036 9809
1606 3019 4789 6074 8104 9880
1686 3057 4856 6158 8163
1720 3178 4874 6203 8196

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 843977
2nd Prize Rs.7000/- 65584
3rd Prize Rs.3500/-
03086 25858 37059 44041 53315
55636 61439 84153 84655 90398
4th Prize Rs.200/-
1600 2367 2855 3594 5998
7909 8242 8794 8973 9265
5th Prize Rs.100/-
2531 2659 4482 6817 6825
7818 8449 8719 8864 9166
6th Prize Rs.50/-
0023 2014 3063 5212 6643 8688
0099 2035 3118 5272 6695 8806
0179 2099 3198 5321 6936 8881
0234 2131 3382 5576 6940 8911
0458 2140 3468 5577 7259 8950
0545 2167 3527 6054 7290 9122
0697 2213 3713 6066 7406 9149
0898 2270 3796 6210 7419 9247
1023 2305 4194 6223 7433 9529
1035 2379 4266 6293 7616 9651
1226 2405 4321 6323 7645 9730
1279 2530 4332 6437 7781 9819
1622 2536 4537 6461 7832 9822
1724 2565 4729 6496 7922 9883
1773 2626 4945 6534 8128 9991
1891 2652 5002 6549 8294
1958 2950 5090 6641 8615

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 168377
2nd Prize Rs.7000/- 50338
3rd Prize Rs.3500/-
09967 16809 19688 24756 43365
68771 77527 81688 91934 92284
4th Prize Rs.200/-
0109 0881 1404 2788 3522
5394 5682 7386 7566 7704
5th Prize Rs.100/-
0238 1355 3163 3781 6849
7376 8903 9090 9213 9299
6th Prize Rs.50/-
0082 2059 3467 5192 6959 8342
0187 2155 3663 5216 7132 8600
0337 2262 3703 5808 7162 8663
0449 2433 3739 5842 7366 8705
0662 2527 3756 5934 7470 8837
0675 2701 3882 5966 7539 8851
0718 2716 4007 6056 7642 9264
0721 2749 4041 6059 7664 9460
0798 2773 4159 6060 7680 9563
0917 2779 4465 6272 7766 9646
1036 2874 4481 6329 7773 9667
1110 2926 4639 6350 7881 9711
1118 2983 4797 6567 8018 9742
1419 3009 4939 6675 8072 9812
1541 3057 5002 6769 8108 9894
1753 3085 5078 6773 8230
1782 3284 5153 6816 8329

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 911772
2nd Prize Rs.7000/- 79456
3rd Prize Rs.3500/-
02306 08620 26888 59544 59906
64986 83457 84821 96775 98880
4th Prize Rs.200/-
0683 1300 1494 2262 4219
5845 6839 7507 7752 9214
5th Prize Rs.100/-
0219 1511 1536 2194 3716
6525 7962 8430 8692 9867
6th Prize Rs.50/-
0077 1487 3408 4744 6468 8969
0113 1862 3540 5071 6523 9019
0301 1912 3544 5082 6626 9172
0423 1919 3559 5262 6807 9236
0488 2119 3668 5267 7053 9301
0490 2150 3705 5282 7059 9317
0579 2192 3723 5305 7255 9323
0582 2213 3730 5441 7425 9572
0589 2444 3907 5495 7820 9590
0668 2686 3919 5795 7823 9697
0699 2768 4016 5916 7907 9714
0835 2850 4089 6012 8305 9802
0896 2954 4103 6065 8663 9940
0985 2956 4109 6081 8703 9954
1201 3070 4117 6110 8742 9990
1291 3108 4396 6308 8805
1452 3131 4720 6446 8913

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 559206
2nd Prize Rs.7000/- 80569
3rd Prize Rs.3500/-
12207 16763 34701 38775 42957
67175 83488 83949 89897 93766
4th Prize Rs.200/-
0838 4610 5392 5656 5974
8147 8210 9440 9597 9603
5th Prize Rs.100/-
0462 1003 1322 1802 4474
6934 8286 8370 8584 9720
6th Prize Rs.50/-
0068 1844 3552 5084 6464 7839
0264 1851 3657 5152 6498 7990
0374 1907 3668 5270 6558 8643
0386 1940 3718 5279 6568 8729
0561 2171 3854 5395 6639 8777
0865 2362 3886 5456 6851 8791
0982 2696 3988 5608 6975 8983
1004 2753 4018 5712 7004 8990
1019 2840 4026 5876 7030 9217
1047 2968 4070 5892 7215 9291
1105 3008 4116 6037 7316 9470
1264 3013 4416 6072 7332 9550
1348 3031 4423 6201 7365 9634
1400 3090 4529 6223 7585 9741
1514 3102 4943 6261 7616 9925
1606 3222 4979 6320 7624
1819 3336 5039 6378 7671

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 829613
2nd Prize Rs.7000/- 78943
3rd Prize Rs.3500/-
11533 12785 26902 56695 62370
72120 90549 91494 97712 98151
4th Prize Rs.200/-
0152 3272 4818 4964 5341
7141 7966 8669 8678 9642
5th Prize Rs.100/-
0181 1631 1735 1820 2170
4096 5249 5268 6054 8559
6th Prize Rs.50/-
0396 2093 3421 6032 7223 8111
0486 2141 3605 6057 7286 8513
0507 2169 3627 6086 7352 8534
0682 2176 3915 6102 7444 8555
0768 2303 4291 6201 7472 8684
0769 2344 4414 6205 7488 8692
0927 2467 4470 6233 7547 8962
0947 2549 4593 6360 7673 9006
1085 2612 4664 6369 7806 9113
1447 2744 4723 6480 7811 9148
1562 2779 5155 6529 7854 9578
1774 2807 5451 6950 7905 9616
1806 3084 5456 6980 7926 9770
1908 3233 5604 7012 7927 9927
1962 3240 5641 7060 8007 9928
1993 3265 5832 7163 8034
2081 3266 5892 7169 8101

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 236916
2nd Prize Rs.7000/- 56912
3rd Prize Rs.3500/-
15064 30758 39546 49888 70949
78610 82638 83080 93231 96693
4th Prize Rs.200/-
0617 0632 2498 2671 2857
4357 5460 6131 6776 7534
5th Prize Rs.100/-
1889 1944 2197 2215 2228
2641 4825 6564 8828 9131
6th Prize Rs.50/-
0033 1848 3593 4757 6657 8273
0074 1862 3596 4788 6661 8680
0080 2225 3695 4854 6704 8836
0165 2346 3721 5077 6718 8996
0202 2361 3747 5080 6764 9043
0218 2461 3769 5306 6848 9198
0372 2720 4006 5340 7103 9209
0483 2797 4153 5373 7316 9270
0495 2813 4325 5488 7336 9422
0697 2840 4343 5562 7453 9578
0754 2850 4430 5958 7476 9599
0826 3005 4620 6098 7539 9761
0944 3107 4626 6213 7613 9809
0967 3115 4643 6396 8021 9858
1067 3141 4705 6523 8063 9901
1131 3177 4724 6560 8179
1727 3385 4729 6565 8184

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 948940
2nd Prize Rs.7000/- 83966
3rd Prize Rs.3500/-
15841 26882 37500 48428 59539
61427 72191 83624 94182 94671
4th Prize Rs.200/-
0740 1588 2498 6042 6089
6478 6810 7407 8094 8677
5th Prize Rs.100/-
0336 0368 0426 1086 2392
5719 5917 6117 8245 8694
6th Prize Rs.50/-
0042 2145 3021 4725 7223 8748
0413 2172 3052 4780 7253 9010
0613 2199 3212 4794 7459 9095
0678 2254 3214 5081 7568 9131
0730 2326 3368 5121 7664 9336
0736 2343 3406 5409 7760 9435
0884 2372 3501 5562 7775 9562
0887 2381 3534 5651 7886 9667
1135 2520 3683 5849 7909 9729
1197 2541 3769 5935 7997 9737
1288 2550 4188 6005 8032 9752
1428 2556 4299 6285 8181 9885
1521 2690 4322 6340 8281 9907
1533 2717 4451 6559 8300 9959
1989 2851 4455 6652 8382 9979
2055 2853 4534 7208 8745
2067 2972 4631 7216 8746

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 469138
2nd Prize Rs.7000/- 93314
3rd Prize Rs.3500/-
14590 25857 36138 47796 58636
69580 71803 82380 93566 93740
4th Prize Rs.200/-
0593 0597 1105 2945 4203
4485 5871 6790 7372 7640
5th Prize Rs.100/-
1225 2208 3369 4751 6988
7407 8188 8568 9520 9618
6th Prize Rs.50/-
0123 1463 3281 4899 6935 8959
0261 1588 3319 5220 6989 9066
0274 1686 3467 5345 7077 9086
0276 1896 3581 5360 7112 9146
0288 2001 3594 5420 7229 9195
0410 2352 3617 5485 7310 9222
0671 2472 3757 5551 7553 9249
0803 2542 3845 5684 7556 9266
0847 2665 3904 6030 7729 9276
0942 2667 3956 6277 7993 9303
1031 2701 3978 6313 8208 9319
1079 3002 4004 6440 8432 9343
1155 3038 4604 6508 8543 9394
1157 3153 4610 6565 8634 9417
1201 3196 4812 6629 8707 9530
1411 3263 4884 6639 8867
1437 3274 4891 6801 8909

# హాస్పిటల్, మెడికల్ కాలేజి

>> మంత్రి జనవరి నుంచి రాజధాని నిర్మాణ పనులువచ్చే జనవరి నుంచీ రాజధానిలో నిర్మాణ పనులు మొదల వుతాయన్నారు మంత్రి నారాయణ. డిసెంబరు నెలాఖరుకల్లా 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, మిగతా టవర్ల నిర్మాణాలు కు టెండర్లు పూర్తవుతాయన్నారు. గతంలో పనులు నిలిచిపోయిన వాటికి సంబంధించి టెండర్ ల ఒప్పందాలు రెండు మూడు రోజుల్లో రద్దు చేస్తామన్నారు..ఆ వెంటనే కొత్తగా టెండర్లు పిలుస్తామని తెలిపారు.జగన్ చేసిన కన్ఫ్యూజన్ తో రాష్ట్రానికి తీరని నష్టం:కొల్లు రవీంద్రమాజీ సీఎం జగన్ రాజధానిపై చేసిన గందరగోళం తో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందన్నారు మంత్రి కొల్లు రవీంద్ర.గత ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి లేకుండా తీవ్ర అన్యాయం జరిగింది..కూటమి ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తోంది. కూటమి ప్రభుత్వం ఎంత వేగంగా నిర్ణయాలు తీసుకుంటుంది అనేది చెప్పడానికి రాజధాని విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలే ఉదాహరణ అన్నారు.

# అధికారులు అప్రమత్తం

>> వైఎస్సార్ జిల్లాల్లో ఆకస్మికంగా వరదలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. ఈ పరిస్థితులన్నింటిని దృష్టిలో ఉంచుకుని సహాయక చర్యలు చేపట్టాలన్నారు.ఆర్టీజీ ద్వారా నిరంతర పర్యవేక్షణతో ప్రజలను అప్రమత్తం చేయాలన్న ముఖ్యమంత్రిఅన్ని స్థాయిల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని పూర్తి సమన్వయంతో పని చేయాలని సూచన. తుఫాన్ కారణంగా ఆకస్మిక వరదలు వస్తాయనే సమాచారం నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు డిజాస్టర్ టీంను సిద్ధంగా ఉంచుకోవాలన్న సీఎం. ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ముందునుంచే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు. సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలకు సమాయాత్తం కావాలని జిల్లా కలెక్టర్లకు సీఎం ఆదేశాఉ జారీ చేశారు. తుఫాన్‌పై ధాన్యం రైతులు ఆందోళనగా ఉన్నారని, నిర్ధిష్టమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నదాతలకు ముఖ్యమంత్రి చేరవేయాలన్నారు.

# ముంచెత్తిన తుఫాను

>> వుంటే శనివారం తడలో అత్యధిక వర్షపాతం నమోదైంది. అధికారులు ఎప్పటికప్పుడు వర్షపాతం వివరాలను అందజేస్తున్నారు. మధ్యాహ్నం 1 గంటకు జిల్లాలోనే అత్యధికంగా 75.6 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. అంతకుముందు ఉదయం అధికారులు లెక్కలు తీసినప్పుడు 51.4 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు చెప్పారు. మళ్లీ సాయంత్రం 3 గంటలకు తడలో 114 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. ఈ వర్షంతో మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కాళంగి నది, పాముల కాల్వలకు దండిగా నీళ్లు చేరాయి. సాయంత్రం ఎగువన ఉన్న కాళంగి డ్యాంలో నాలుగు గేట్లు ఎత్తివేశారు. దీంతో వరద భయం లోతట్టు గ్రామాల వారికి చుట్టుకుంది. మండల పరిధిలోని అనేక గ్రామాల్లో వరిపైరు ఈ వర్షంతో మునిగిపోయింది. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులను హెచ్చరిస్తున్నారు. అయితే మండలంలో ఇప్పటికీ రెగ్యులర్ తహశీల్దార్ లేకపోవడం, ప్రతి పల్లెకి సమాచారం పంపే వ్యవస్థ లేదని కొందరు అంటున్నారు. ఉన్నతాధికారులు మండలానికి తుపాను ప్రత్యేక అధికారులను నియమించి, వీలైనంత త్వరలో రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించాలని కోరుతున్నారు.

## దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు

>> తుంది. బంగాళాఖాతంలో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతున్నట్టు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ప్రస్తుతానికి పుదుచ్చేరికి 150 కిలోమీటర్లు, చెన్నైకి 140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయ్యింది. శనివారం సాయంత్రానికి ఉత్తర తమిళనాడు పుదుచ్చేరి తీరాల దగ్గర కారైకాల్, మహాబలిపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం ఉంది.రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ఇన్‌ఛార్జి డైరెక్టర్ కేవీఎస్ శ్రీనివాసరావు తెలిపారు. చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఆకస్మికంగా వరదలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులు సోమవారం వరకు వేటకు వెళ్లరాదని సూచనలు చేశారు. కృష్ణపట్నం పోర్టుకు మూడో నంబర్, మచిలీపట్నం, నిజాంపట్నం, విశాఖపట్నం, కాకినాడ, గంగవరం పోర్టులకు రెండో నంబర్ హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు తుపాను ప్రభావంతో తమిళనాడులోని ఏడు జిల్లాలకు రెడ్అలెర్ట్ జారీ చేశారు. తంజావూరు, విళుపురం, నాగపట్టిణం, మయిలాడుదురై, తిరువారూరు, కడలూరు జిల్లాలకు విపత్తు నిర్వహణ దళాల్ని పంపించారు. ప్రభావిత జిల్లాల్లో 2229 సహాయక కేంద్రాలను సిద్ధం చేశారు.

## కారు బోల్తా: నలుగురి మృతి

>> మృతి చెందిన భార్యభర్తలకు కుమారుడు ఉండగా కౌశిక్‌కు వివాహం జరిగింది. సిఐ ప్రభాకర్, ఎస్.ఐ.లు పాపారావు, సూర్యకుమారి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## వారం - వర్జ్యం

తేది : 01-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
అమావాస్య ఉ.11.51
అనూరాధ మ.2.23
వర్జ్యం రా.8.18-9.59
దు.సా.4.07-4.52
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఉన్నత విద్యావకాశాలు కలసి వస్తాయి. కొత్త స్నేహాలు వృద్ధి చెందుతాయి. ధనలాభం.

**వృషభం:** వేషంలో స్నేహాలు వృద్ధి చెందుతాయి. కీడెంచి మేలెంచమన్న విధంగా వ్యవహరిస్తారు.

**మిథునం:** అలంకారం పట్ల మక్కువ చూపుతారు. ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** ఉన్నతాధికారులతో సఖ్యత మరింత పెరుగుతుంది. కుటుంబ సభ్యులను సాయం అందుకుంటారు.

**సింహం:** తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యవహారాలపైన దృష్టిని సారిస్తారు. పనులు సకాలంలో పూర్తి.

**కన్య :** ఏ పనినైనా పూర్తిగా చేసే వరకు ఇతరులకు తెలియనివ్వకండి. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**తుల :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కుటుంబంలో నూతన బాధ్యతను నిర్వహిస్తారు.

**వృశ్చికం:** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం.

**ధనుస్సు:** ఇతరుల విషయాలలో జోక్యం వద్దు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:** ఎంతటి తెలివిగలవారైనా ఒక సందర్భంలో తెలివితక్కువ నిర్ణయాలు తీసుకొంటారు. జాగ్రత్త అవసరం.

**కుంభం:** కుటుంబ సభ్యులతో ఐకమత్యం ఏర్పడుతుంది. నూతన ఉద్యోగావకాశాలు పొందుతారు.

**మీనం :** మీకు సహాయ సహకారాలు అందించే వారే ఎక్కువగా ఉంటారు. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

1-12Pg3exHMNWJQE.qxd:1-12Pg3exHMNWJQE.qxd 1/1/02 6:41 AM Page 1





## ఎస్వీఆరోగ్యవరప్రసాదినికి రూ.50లక్షలు విరాళం

**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా పేదవారికి ఉచితంగా అవసరమైన శస్త్రచికిత్సలు, గుండె ఆపరేషన్లు ఇతరత్రా మెరుగైన వైద్యసేవలందించేందుకు వీలుగా టిటిడి అమలుచేస్తున్న బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి ముంబైకి చెందిన ఛారిటీట్రస్ట్ ప్రతినిది చంద్రశేఖర్ శనివారం సాయంత్రం 50లక్షలు రూపాయలు చెక్కును టిటిడి ఇఒ శ్యామలరావుకు అందచేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలురైళ్లకు అదనపు బోగీలు!

**గుంతకల్లు రైల్వే,నవంబరు 30,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు రైలు సర్వీసులకు వెయిటింగ్ లిస్టు అధికంగా ఉండటంతో ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బోగీలను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నర్సాపూర్ నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17247 ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 1 నుంచి 31వరకు,ధర్మవరం నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17248నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 2నుంచి 2025జనవరి 1 వరకు అదనంగా మరో ఏసి 2వ తరగతి బోగీని ఏర్పాటు చేశారు. అలాగే విజయవాడ నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 12795ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 1 నుంచి 31వరకు లింగంపల్లి నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 12796ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 2 నుంచి 2025జనవరి 1వరకు అదనంగా మరో ఏసి చైర్ కార్ బోగీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన మంచు విష్ణు



విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి: టాలీవుడ్ కథానాయకుడు "మా" అధ్యక్షుడు మంచు విష్ణు శుక్రవారం ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను ఆయన నివాస గృహంలో కలిశారు. దీనిపై ఆయన సోషల్ మీడియాలో ఎక్స్(ట్వీటరు) వేదికగా స్పందించారు. "నా సోదరుడు, ఏపీ డైనమిక్ మంత్రి నారా లోకేశ్ తో సమావేశం ఎంతో ఫలప్రదంగా సాగింది. వివిధ అంశాలపై చర్చించాను. లోకేశ్ పాజిటివ్ ఎనర్జీ చూస్తే అమోఘం అనిపించింది. నా సోదరుడికి దేవుడి ఆశీస్సులు ఉండాలని, మరింత శక్తిమంతుడిగా కొనసాగాలని కోరుకుంటున్నాను. హరహర మహాదేవ్!" అంటూ మంచు విష్ణు ట్వీట్ చేశారు. మంచు విష్ణు మంత్రి లోకేష్ తిరుపతి ప్రాంతంలోని తమ విద్యాసంస్థలు.విశ్వవిద్యాలయం గురించినట్లు సమాచారం.మంచు విష్ణు హీరో, నిర్మాతగానే కాకుండా మా అసోషియేషన్ అధ్యక్షుడు కూడా. అలాగే విద్యా వేత్త కూడా. మంచు మోహన్ ప్రారంభించిన విద్యానికేతన్ విద్యాసంస్థలతో పాటు మోహన్ బాబు యూనివర్శిటీ బాధ్యతలను కూడా అతను చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ఎంబీయూ పని మీదనే నారా లోకేశ్ తో మంచు విష్ణు సమావేశమయ్యారని తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమాతో బిజీగా ఉంటున్నాడు మంచు విష్ణు. 'మహాభారతం' సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. మహాకవి ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర మహత్యంలోని భక్త కన్నప్ప చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ప్రభాస్ శివుడిగా కనిపించనున్నాడు.

అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, నయన తార, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా తదితర స్టార్ నటీనటులు వివిధ పాత్రల్లో మెరవనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 25న ఇది విడుదల అవుతుందని ప్రకటించారు.

# గత ఆరు నెలల ప్రభుత్వ పాలనపై శ్వేత పత్రం విడుదల చేయండి

### - ఎన్డీఏ ప్రభుత్వానికి సిబిఐ మాజీ ఇన్‌చార్జి డైరెక్టర్ మన్నెం నాగేశ్వరరావు బహిరంగ లేఖ

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తపతినిధి:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో గత ఆరు నెలల ప్రభుత్వ పాలనపై శ్వేత పత్రం విడుదల చేయాలని రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ముందుకు సీబీఐ మాజీ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ మన్నెం నాగేశ్వరరావు కీలక ప్రతిపాదన తీసుకొచ్చారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు హామీలు ఇచ్చారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని, ప్రభుత్వానికి జవాబుదారీతనంప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు చేసిన విమర్శలను నాగేశ్వరరావు గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానాలను, పరిపాలనను గతంలో చంద్రబాబు, జనసేన నాయకులు ఎన్నో విధాలుగా తప్పుపట్టారని అన్నారు. జగన్ ప్రభుత్వంలో సంభవించిన దుశ్చర్యలన్నింటినీ తాను అధికారంలోకి వచ్చిన వెంటనే సరిదిద్దుతామని లేకపోతే రద్దు చేస్తామని కూడా చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జగన్ పాలన దుర్మార్గమని, నేరపూరితమని, దౌర్జన్యపూరితమని, అవినీతి కుంపటి అని చంద్రబాబు చేసిన విమర్శలను నాగేశ్వరరావు తన లేఖలో ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పరిపాలనలో చోటు చేసుకున్న అవినీతి, దుర్మార్గపు చర్యలకు పాల్పడిన వారు, నేరస్తుపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన విషయం గుర్తు చేసారు. జగన్ ప్రభుత్వంలో సంభవించిన దుశ్చర్యలన్నింటినీ తాను అధికారంలోకి వచ్చిన వెంటనే సరిదిద్దుతామని లేకపోతే రద్దు చేస్తామని కూడా చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జగన్ పాలన దుర్మార్గమని, నేరపూరితమని, దౌర్జన్యపూరితమని, అవినీతి కుంపటి అని చంద్రబాబు చేసిన విమర్శలను నాగేశ్వరరావు తన లేఖలో ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పరిపాలనలో చోటు చేసుకున్న అవినీతి, దుర్మార్గపు చర్యలకు పాల్పడిన వారు, నేరస్తుపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కూడా చంద్రబాబు.. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు హామీలు ఇచ్చారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని, ప్రభుత్వానికి జవాబుదారీతనం ఉండాలని చంద్రబాబు ఎప్పుడు చెప్పుతుంటారని నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు.

# 4న షార్ నుంచి పిఎస్ఎల్వి సి-59 రాకెట్ ప్రయోగం

### - సూర్య పరిశోధనల కోసం ఈసాకు చెందిన ప్రోబా-3 ప్రయోగం



**శ్రీహరికోట (తడ), నవంబర్ 30 ప్రభాతవార్త** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ నెల 4న పిఎస్ఎల్వి సి-59 రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. షార్‌లోని మొదటి ప్రయోగ వేదికపై ఇప్పటికే అనుసంధానం పనులు పూర్తయ్యాయి. ఈ రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి చెందిన ప్రోబా-3 మిషన్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ మిషన్‌లో రెండు ఉపగ్రహాలను అమర్చారు. ఇందులో ఓకల్టర్ శాటిలైట్ (ఓఎస్‌సి), కరోనా గ్రాస్ శాటిలైట్ (సిఎస్‌సి) అనే రెండు ఉపగ్రహాలు ఉన్నాయి. మొదటి దానిని సూర్యకాంతిని లేదా సూర్యరశ్మిని నిరోధించేందుకు రూపొందించిన 1.4 మీటర్ల డిస్క్ కలిగి ఉంది. ఇది 150 మీటర్లు దూరంలో దాదాపు 8 సెంటీమీటర్ల వెడల్పుతో నీడను సృష్టిస్తుంది. ఈ నీడలోనే కరోనా గ్రాస్ శాటిలైట్ అమర్చినట్లు చెప్తున్నారు. ఇందులో 5 సెంటీమీటర్ల అపర్చర్‌తో కూడిన టెలిస్కోప్ ఉంటుంది. ఈ రెండు ఉపగ్రహాలు ఒకే లైనులో ఏర్పాటు చేశారు. ఈ అమరిక భూమి నుంచి సుమారు 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడ గురుత్వాకర్షణ శక్తి చాలా తక్కువగా ఉండటంతో ఉపగ్రహం స్థిరంగా ఉంటుంది. సూర్య పరిశోధనల కోసమే.. ఇప్పటికే ఇస్రో చంద్రయాన్ లాంటి ప్రయోగాలు చంద్రునిపై పరిశోధనల కోసం ప్రయోగించింది. సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1ను కూడా ప్రయోగించింది. అయితే ప్రస్తుతం మన ఇస్రో కాకుండా యూరోపియన్ స్పేస్ ఏజన్సీ రూపొందించిన ప్రోబా-3ని మన పిఎస్ఎల్వి సి59 రాకెట్ ద్వారా ప్రయోగించనుండటం విశేషం. ఇది ఆకాశంలో కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించేందుకు, సూర్యుడి యొక్క బాహ్య వలయం కరోనాని అధ్యయనం చేసేందుకు ప్రయత్నం. ఇది సవాలుతో కూడిన సాహసోపేతమైన నిర్ణయమని, ఈ ప్రయోగ విజయం తర్వాత మరిన్ని విదేశీ ఉపగ్రహాలను మన రాకెట్ల ద్వారా ప్రయోగించే అవకాశం లభిస్తుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇదిలావుంటే ఈ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్, ఇతర వివరాలు కీలక సమావేశంలో శాస్త్రవేత్తలు నిర్ణయిస్తారు.

ప్రస్తుతానికి 4వ తేదీ సాయంత్రం 4 గంటల పైన ప్రయోగాన్ని జరుపుతామని చెప్తున్నారు. ఇందుకు సంబంధించి వీక్షకులను ఇప్పటికే ఇస్రో ఆహ్వానించింది.

షార్‌లోని గ్యాలరీ నుంచి రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు పలువురు ఆన్‌లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకుంటున్నారు.

## హెచ్‌ఐవి రోగుల్లో రెండో స్థానంలోఎపి

**విజయవాడ నవంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి:** హెచ్‌ఐవీ రోగులు అధిక సంఖ్యలో ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. నేషనల్ ఎయిడ్స్ అండ్ ఎస్‌టీడీ కంట్రోల్ ప్రోగ్రాం కింద రాష్ట్రంలో 222338 మంది రోగులు చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని కేంద్ర వైద్యఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ లోక్‌సభలో చెప్పారు. హెచ్‌ఐవీ రోగుల్లో పురుషులు 99455 మంది, మహిళలు 122124 తర్వాతి స్థానంలో ఏపీ నిలిచింది. దేశవ్యాప్తంగా 1688925 మంది హెచ్‌ఐవీ రోగులు ఈ పథకం కింద చికిత్స పొందుతుండగా అందులో మహారాష్ట్ర , ఏపీల వాటా 27.36%. తెలంగాణలో వీరి సంఖ్య 103933కు పరిమితమైంది. ఏపీలో 2019-20 లో 192693 మంది మేర ఉన్న చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య 2023-24 నాటికి 222338 కు పెరిగింది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా 22.37% పెరిగింది. ఈ విషయాన్ని కేంద్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి అనుప్రియా పటేల్ శుక్రవారం లోక్‌సభలో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ వద్ద 105805 మంది డాక్టర్లు నమోదై ఉన్నారని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా లోక్‌సభలో తెలిపారు. తమిళనాడు కర్ణాటక తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోనే అధికంగా డాక్టర్లు ఉన్నారు. దేశవ్యాప్తంగా అన్ని మెడికల్ కౌన్సిళ్లలో కలిపి 1386145 మంది డాక్టర్లు నమోదుకాగా అందులో ఈ మూడు రాష్ట్రాల వాటా 29% గా ఉందని వివరించారు. మంగళగిరి ఎయిమ్స్‌లో ఫ్యాకల్టీ, 409 నాన్‌ఫ్యాకల్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ 259 బోధనా సిబ్బంది పోస్టులు మంజూరు చేయగా ప్రస్తుతం 152 మంది పని చేస్తున్నారు. బోధనేతర సిబ్బందిలో 1469 మందికిగాను 1060 మందే సేవలందిస్తున్నారు.

## రాష్ట్రంలోని 67 టోల్ ప్లాజాల ద్వారా మొత్తం రూ.22,377 కోట్లు వసూలు

**విజయవాడ,నవంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని 67 టోల్ ప్లాజాల ద్వారా అవి ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకూ మొత్తం రూ.22377 కోట్లు వసూలు చేసినట్లు కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. అందులోనూ కీలకమైన జాతీయ రహదారి నంబర్ 16 (కోల్ కతాచెన్నై) నుంచే ఏకంగా రూ.14550 కోట్లు వసూలు చేసినట్లు గడ్కరీ తెలిపారు. రాష్ట్రంలోని మిగతా రోడ్లతో పోలిస్తే ఈ ఒక్క జాతీయ రహదారిపైనే వసూలైన మొత్తంలో 65 శాతం వచ్చినట్లు గణాంకాలు చెప్తున్నాయి. ఏపీలో దాదాపు ప్రతీ 60 కిలోమీటర్లకు ఒకటి చొప్పున జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాల ద్వారా ఇప్పటివరకూ ఎంత మొత్తం వసూలు చేశారో వివరించారు. తెలంగాణకు చెందిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా గడ్కరీ ఈ వివరాలు బయటపెట్టారు. ఏపీలో ప్రస్తుతం 67 టోల్ ప్లాజాలు పనిచేస్తున్నాయి.రాష్ట్రంలోని జాతీయ రహదారులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడం మొదలుపెట్టాక ఇలా టోల్ ట్యాక్స్ వసూళ్ల కార్యక్రమం మొదలైంది. పీపీపీ విధానంలో కాంట్రాక్టర్లకు రోడ్లను అభివృద్ధి చేసే కాంట్రాక్టులు కట్టబెట్టడం, ఆ తర్వాత వారు ఖర్చుపెట్టిన మొత్తానికి వడ్డీతో కలిపి వసూలు చేసుకోవడానికి ఎంత సమయం పడుతుందో లెక్కించి అప్పటివరకూ వాహనాల నుంచి ఇలా టోల్ ట్యాక్స్ వసూలు చేయడం జరుగుతోంది. అందులోనూ ఏటికేడాది ఈ లెక్కలు తీసి సదరు రోడ్డుపై ప్రయాణించిన వాహనాల సంఖ్య తక్కువగా ఉంటే అక్కడ టోల్ ట్యాక్స్ అందులోనూ ఏటికేడాది ఈ లెక్కలు తీసి సదరు రోడ్డుపై ప్రయాణించిన వాహనాల సంఖ్య తక్కువగా ఉంటే అక్కడ టోల్ ట్యాక్స్ పెంచుతున్నారు.

# రాష్ట్ర వాణిజ్య పన్నుల విభాగంలో రెండు స్కాచ్ ప్రతిష్టాత్మక అవార్డులు



**విజయవాడ,నవంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి వాణిజ్య పన్నుల శాఖలో రెండు స్కాచ్ ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయి. రెండు సాఫ్ట్వేర్ అప్లికేషన్స్ రూపకల్పనలో రాష్ట్ర వాణిజ్యశాఖ ప్రతిభకు ఈ అవార్డులు లభించాయి. శనివారం ఢిల్లీ లో జరిగిన స్కాచ్ (స్కాచ్) అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ స్వర్ణ.రజత పురస్కారాలను కైవసం చేసుకొంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ డెవలప్ చేసిన రిటర్న్ స్క్రూటినీ ఆటోమేషన్ టూల్ . మిత్ర అనే రెండు సాఫ్ట్వేర్ అప్లికేషన్ లకు ఈ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా శ్రీ ముళ్ళపూడి జయకృష్ణ , డిప్యూటీ కమిషనర్ మరియు చావా హిమబిందు,అసిస్టెంట్ కమిషనర్ ఆ శాఖ తరపున ఈ పురస్కారం అందుకున్నారు. ఏపీకి వాణిజ్య పన్నుల విభాగంలో రెండు స్కాచ్ ప్రతిష్టాత్మక అవార్డులు రావడం పట్ల సీఎం చంద్రబాబు,ఆర్దిక మంత్రి పయ్యావుల కేశవ్ హర్షం వ్యక్తం చేసారు.అధికారులను అభినందించారు.

# హెచ్‌ఐవి పిల్లల్లో ధైర్యాన్ని కల్పించాలి

### - డాక్టర్ సరస్వతి, ఎపి శాక్స్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్



60 మంది హెచ్‌ఐవి ప్రభావిత పిల్లలతో ఏపీ శాక్స్ అధికారుల బ్రెక్ పాస్ట్ దృశ్యం

**విజయవాడ,నవంబరు 30,ప్రభాత వార్తప్రతినిధి:** చిన్న పిల్లల్లో ఎయిడ్స్ పట్ల అవగాహనతోపాటు వారిలో మనో ధైర్యాన్ని కల్పించి వారికి అండగా నిలబడేందుకు కమ్యూనిటీ బ్రేక్‌ఫాస్ట్ ను పున్నమి ఘాట్ లో శనివారం ఏర్పాటు చేసినట్లు ఏపీ శాక్స్ (ఏపీ శాక్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ) అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సరస్వతి తెలిపారు. ముఖ్యంగా హెచ్‌ఐవి తో జీవిస్తున్న పిల్లల్లో ధైర్యాన్ని పెంచడానికి దోహదం చేస్తాయన్నారు.పిల్లలతో కలిసి అందరూ కూడా బ్రేక్ ఫాస్ట్ చేయడం ద్వారా వాళ్లలో మనోధైర్యాన్ని పెంచాలి అనే ఒక మంచి సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 60 మంది చిన్నపిల్లలు తో పాటు ప్రముఖులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యంగా వైఆర్జీ కేర్ సంస్థ మరియు ఏపీ శాక్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు.బ్రేక్ ఫాస్ట్‌లో జాయింట్ డైరెక్టర్లు డా. టి. మంజుల, డా. కామేశ్వర్ ప్రసాద్, డా. భాగ్యలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ డా. చక్రవర్తి, అడిషనల్ డీఎం అండ్ హెచ్వో డా. జే. ఉషారాణి, కోఆర్డినేటర్ డా.రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, తంబు రాజ్, వైఆర్జీ కేర్ సంస్థ, ఏపీ శాక్స్ సిబ్బంది తదితరలు పాలోన్నారు.

# తిరుపతి సమాచారం

## దేవుని చెంత రాజకీయ ప్రసంగాలు నిషేధం

### - దైవదర్శనానికి వచ్చి రాజకీయాలు మాట్లాడితే కేసులే

**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠంగా విరాజిల్లుతున్న తిరుమల పుణ్యక్షేత్ర పవిత్రతను, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడేందుకు తిరుమలతిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంది. దేవుని దర్శనానికి వచ్చి ప్రముఖులు ఎవరైనా రాజకీయ,ద్వేషపూరిత ప్రసంగాలు చేస్తే కేసులు నమోదుకు వెనుకాడబోరనేది స్పష్టం చేశారు. నిత్యం గోవిందనామస్మరణలతో అలరారుతున్న తిరుమలకొండపై ఆలయం ముందు ఎక్కడైనా రాజకీయ నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు, ఉచిత ప్రచారం కోసం మీడియాతో రాజకీయ ఆరోపణలు, విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా పరిగణిస్తూ గోవింద నామం తప్ప మరెలాంటి పదం వినిపించ కూడదని ఆదేశించారు. గతనెల 18న కొలువుదీరిన టిటిడి నూతన ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తొలి సమావేశంలోనే కొండపై రాజకీయ వ్యాఖ్యలు నిషేధించారు. దీన్ని ఇప్పుడు డిసెంబర్ 1నుండి అమలు చేసేందుకు టిటిడి అధికారులు సిద్ధమయ్యారు. తిరుమలకు వస్తున్న రాజకీయనేతలు, ప్రముఖులు ఎవరూ కూడా దేవుని స్మరణ తప్ప రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని టిటిడి విజ్ఞప్తి చేసింది.

అంతేగాక నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఆపదమొక్కుల వాడు... వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి దర్శ నానికి తిరుమలకు వచ్చి తమ కోర్కెలు చెప్పుకుని,కష్టాలు తీర్చమని సామాన్య భక్తుల నుండి వివిఐపిలు వేడుకోవడం పరిపాటి. కోట్లాదిమంది హిందూ భక్తుల పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతో రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని ,ఆలయ పవిత్రతను దెబ్బ తీయవద్దని హితవు చేసింది.

## పవిత్రత మంటగలుస్తున్నా.. పట్టించుకోరా?

### - కొండపైకి.. అన్యమత వాహనాలు - ప్రాంక్ వీడియోలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ పవిత్రత మంటగలుస్తున్నా తిరుమల తిరుపతిదేవస్థానం విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం,పోలీసు అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇటీవల కాలంలో అన్యమత లోగోలతో, స్టిక్కర్లతో ఉన్న వాహనాలు ఏకంగా కొండపైకి చేరుకుని కాటేజీల వద్ద పార్కింగ్ చేయడం, ఆలయం ముందువరకు రావడం పరిపాటిగా మారింది. పదిరోజుల క్రిందట ఏకంగా పాపవినాశనం ప్రాంతంలో ముగ్గురు షికారీలు ఏకంగా అన్యమతానికి చెందిన దేవుని ప్రార్థనలు పాడి వీడియోలు తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేయడం సంచలనం రేకెత్తించింది, తాజాగా మూడురోజుల క్రిందట వైసిపి నేత ఏకంగా ఆలయం ముందు టిటిడి నిబంధనలకు విరుద్ధంగా పవిత్రత దెబ్బతీసేలా నలుగురు ఫోటోగ్రాఫర్లతో ఫోటోషూట్‌కు దిగడం మరో విమర్శలకు కారణమైంది. అదేగాక ఇద్దరు ప్రముఖులు నడకదారిలో ప్రాంక్ వీడియోలు తీసి పోస్టుచేయడం సంచలనం కలిగించింది. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా కొందరు వ్యవహరిస్తున్నా టిటిడి మాత్రం నామమాత్రంగా స్పందించడం పరిపాటిగా మారింది. ఇలాంటి చట్టవ్యతిరేక, ఆలయ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారనే విమర్శలు భక్తుల నుండి వినిపిస్తోంది. తిరుమల ఆలయ పవిత్రతను, పుణ్యక్షేత్ర ప్రాధాన్యతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి హిందూ భక్తునిపై, టిటిడి అధికారులపై ఉంది. పవిత్రమైన తిరుమలలో కొందరు పిచ్చిపిచ్చి వేషాలు, అల్లరిచేష్టలు చేస్తూన్నా విజిలెన్స్ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. తిరుమల అంటేనే భక్తులకు అలజడిగా మారింది. కలియుగవైకుంఠంగా భాసిల్లుతున్న తిరుమలలో కొందరు సామాజిక మాధ్యమాల పిచ్చితో ఏదేదో చేష్టలు చేస్తుండటం భద్రత చర్యలను వెక్కిరిస్తున్నాయి. గతంలో భక్తుల మనోభావాలతో తమిళయూట్యూబర్స్ ప్రాంక్ చేయడం, ఇటీవల షికారీలు, బిగ్‌బాస్ ఫేమ్ నటులు భక్తుల విశ్వాసాలతో ఆడుకున్నారు. కొండపై అత్యంత భక్తిప్రపత్తులతో వ్యవహరించాల్సి ఉండగా భక్తిని పక్కకు నెట్టేసి ఇష్టానురీతిలో వ్యవహరిస్తున్నారు. తిరుమల ఆలయ పవిత్రత, భద్రత దృష్ట్యా ప్రత్యేకంగా ముఖ్యభద్రతనిఘా విభాగం ఏర్పాటుచేసుకున్నారు. ఐపిఎస్ హోదా ఎస్పీస్థాయి అధికారి ఇక్కడ సివిఎస్‌ఒగా కీలకంగా ఉంటారు. ఆయన క్రింద డిఎస్పీ హోదాలో విఎస్‌ఒలు, ఏవిఎస్‌ఒలు, విఐలు ఇలా మందీమార్బలం లెక్కకు మించి ఉంటూ సెక్టార్ల వారీగా పర్యవేక్షణ చేస్తుంటారు. అయితే ఇవన్నీ కూడా విజిలెన్స్ విభాగం పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. విజిలెన్స్ విభాగం నుండి ఫిర్యాదు లేనిదే ఆలయానికి సంబంధించి, ఆలయం పరిసరాలకు సంబంధించి తిరుమల పోలీసులు ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. శాంతిభద్రతల పరిరక్షణలో, భక్తుల భద్రతలో పోలీసులు కీలకం. అలాంటిది విజిలెన్స్ పర్యవేక్షణ ఉండటంతో పోలీసులు చేతులుముడుచుకుని ఉండాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్న, పవిత్రతను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు వెనువెంటనే తీసుకుంటే తప్ప ఇలాంటి వారి ఆగడాలకు అడ్డుకట్టపడదనేది భక్తుల అభిప్రాయం.

## శాస్త్రోక్తంగా కాలభైరవ హోమం



**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం అనుబందంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం కాల భైరవ హోమం నిర్వహించారు. కార్తీకమాస విశేష పూజలు,హోమాల్లో భాగంగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు జరిపించారు. సాయంత్రం మహాపూర్ణాహుతి, మహాశాంతి అభిషేకం కాలభైరవస్వామి కలశస్థాపన,కలశ ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, అర్చకులు ,భక్తులు పాల్గోన్నారు.

## ప్రయాగరాజ్ కుంభమేళాకు టిటిడి ఏర్పాట్లు






**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్‌రాష్ట్రంలోని ప్రయాగరాజ్ (అలహాబాద్)లో జనవరి 13నుండి ఫిబ్రవరి 26వతేదీ వరకు నిర్వహించనున్న కుంభమేళా కార్యక్రమానికి టిటిడి ఏర్పాట్లు చేపడుతోంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో టిటిడి భాగస్వామ్యం కానుంది. అక్కడ టిటిడి నమూనా ఆలయాన్ని ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఇందుకు కుంభేళాకు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు, ఆలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయాగ అధికారులు 2.50ఎకరాల స్థలాన్ని కేటాయించారు.

ఆ స్థలాన్ని శనివారం తిరుపతి నుండి వెళ్ళిన టిటిడి జెఇఒ గౌతమి. ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఇఇ సురేంద్రనాద్‌రెడ్డి, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్ ఇతర అధికారులు కుంభమేళా స్థలాన్ని, అధికారులను కలసి పలు సూచనలు చేశారు.

## ఫెంగల్ తుఫాన్‌తో అతలాకుతలం

### - జిల్లాలో రవాణాకు బ్రేక్ - తిరుమల ఘాట్‌లో విరిగిన చెట్లు,రాళ్లు

**తిరుమల,నవంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల తుఫాన్‌తో మూడురోజులుగా కురుస్తున్న జోరువర్షాలకు తిరుపతి జిల్లాలో ప్రజాజీవనం అతలాకుతలమైంది. ముఖ్యమంత్రి తిరుపతి నగరం, తిరుమల ఘాట్‌రోడ్లపై వర్షపునీటికి చెట్లు విరిగిపోయాయి. ఘాట్‌లో కొండచరియలు జారిపడి, చెట్లు విరిగిపడ్డాయి. దీంతో ఘాట్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ఫెంగల్ తుఫాన్‌తో శ్రీకాళహస్తి, ఏర్పేడు, బిఎన్‌కండ్రిగ, సత్యవేడు, పుత్తూరు ప్రాంతాల్లో కాజ్‌వేలు వరదనీరు నిలచిపోయి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

1-12Pg6exHMNWJQE.qxd:1-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:16 AM Page 1



# జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం




## 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

**ఒంగోలు, ప్రభాతవార్త** జిల్లా అభివృద్ధికి అవసరమైన అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి జిల్లా అన్ని విధాల ముందడుగు వేసేలా చర్యలు తీసుకుంటానని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ చెప్పారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన 20 సూత్రాల అమలు కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని పలు అంశాలపై సమీక్షించారు. అనంతరం ఆ వివరాలను మీడియాకు తెలియజేశారు. సమావేశంలో చర్చించిన అంశాలపై మూడు నెలల తరువాత మరో మారు సమీక్షించి పురోగతిని పరిశీలిస్తానన్నారు. సమాజంలోని అట్టడుగువర్గాల వారు కూడాఅభివృద్ధి సాధించేలా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వీటికి అవసరమైన మ్యాచింగ్ గ్రాండ్స్ విడుదల చేసి అభివృద్ధిని వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రయోజిత పథకాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే రెండు సార్లు సమీక్షించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో లఖ్‌పతి దీదీ పథకం విజయవంతంగా అమలవుతోందని,

మరింత మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని దినకర్ సూచించారు. ప్రస్తుతం జిల్లాలో లక్షా ఇరవై వేల మంది వరకు లఖ్‌పతి దీదీలు ఉన్నారని, ఈ సంఖ్యను రెండున్నర లక్షలకు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. వ్యవసాయంలో పిచికారి కోసం డ్రోన్‌లు వినియోగం పెంచాలని కేంద్రప్రభుత్వం దృష్టి సారించిందని, ప్రతి గ్రామ పంచాయతీలోనూ కనీసం ఒక డ్రోన్ అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో 5 లక్షల ఇళ్లకు విస్తరించేలా దృష్టి సారించాలని దినకర్ చెప్పారు. ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపొనెంట్ క్రింద అవసరమైన సామాగ్రిని స్థానిక సరఫరాదారుల నుంచే సమకూర్చుకోవాలనేది ప్రభుత్వ ప్రాధాన్యమని ఆయన వివరించారు. జలజీవన్ మిషన్ అమృత్ పథకాలను విస్తృతంగా అమలు చేసి ప్రకాశం జిల్లాలో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గతంలో చేప్టిన పనులలో నాణ్యతాలోపానికి బాధ్యులైన వారిని చట్టం ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

# స్వర్ణముఖి నదిలో గంగమ్మకు హారతులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శతాబ్దాల క్రితం నిర్వహించిన 'గంగా హారతుల్ని' శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ప్రణాళికలతో ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి ఆలయాధికారులు, అర్చకులు, వేదపండితుల సారధ్యంలో గంగా హారతులను తప్పక నిర్వహించాలని ధృడ సంకల్పంతో చేపట్టారు. అయితే ఓ వైపు ఫెంగల్ తుఫానుతో శనివారం ఉదయం నుంచి ఎడతెరపిలేని వర్షం కురుస్తున్నప్పటికి అధికారులు మొక్కవోని మనోబలంతో సత్ సంకల్పంతో చేపట్టిన కార్యక్రమం విజయవంతం అయ్యింది.శాసనసభ్యుని నిర్ణయం జనం మదిలో ప్రత్యేక స్థానం సాధించారు. శనివారం రాత్రి ఇక్కడి జీవనది స్వర్ణముఖి నదిలో గంగమ్మకు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. కాశి, విజయవాడ కృష్ణానదిలో నిర్వహించే పవిత్ర హారతుల్ని ఇక్కడ పున: ప్రారంభింపజేశారు. పూర్వం రాయలసీమను రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు తన విజయయాత్రలో భాగంగా శ్రీకాళహస్తికి వచ్చినపుడు కార్తీక మాసం. ఆ రోజుల్లో స్వర్ణముఖి నదిలో హారతులు నిర్వహించే వారని ఆ హారతుల్లో శ్రీకృష్ణదేవరాయాలు కుటుంబసమేతంగా పాల్గొన్నారని స్థానికులు చెబుతారు.అయితే తరువాత కాలంలో ఈ ఉత్సవం దేవస్థానం నిర్వహించేది లేదు.2019 నుంచి ఆలయంలో పురాతన కాలంలో నిర్వహించే పూజలు,సేవలకు సంబంధించి ఆరా తీశారు. క్షేత్ర పరిరక్షణ సమితిలోని వృద్ధులైన బ్రాహ్మణుల్ని విచారించారు.వారి సూచనలతో కార్తీక మాసం చివరి రోజు 'స్వర్ణమ్మ హారతులు' ఇవ్వటానికి నిర్ణయించారు. శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డు నుంచి స్వర్ణముఖి నది ప్రవహిస్తుంది.ఏడు కొండల్లో పుట్టి సముద్రంలో కలిసే జీవనది స్వర్ణముఖి శ్రీకాళహస్తి పట్టణాన్ని రెండుగా విభజిస్తుంది.ఈ నది ఒకప్పుడు బంగారు చాయ కల్గి ఉండేది. నేడు ఇసుకాసురులతో బక్క చిక్కింది. రాళ్ళు రప్పలతో నిండింది. ఇటు అటు ఆక్రమణలతో కుచించుకుపోయింది. మున్సిపల్ మురికి నీటితో నిండి 'మురికి ముఖిగా మారింది'శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో,సూచనలతో ఇఓ టి.బాపిరెడ్డి వారి సిబ్బంది దగ్గరుండి స్నాన ఘట్టాలు నదీ ఒడ్డును ఆకట్టుకునే రీతిలో లైటింగ్ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా తాత్కాలిక షెడ్డులను నిర్మింపజేసారు. శ్రీకాళహస్తి ఏరియాలోని స్వర్ణముఖిని చక్కగా శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదల్ని తొలగించారు. నదికి పూర్వ వైభవం కాకున్నా చక్కటి రూపం



కల్పించారు. చూపరుల్ని ఇట్టే ఆకట్టుకునే విధంగా తీర్చి దిద్దటానికి ఇంజనీరింగ్ అధికారుల కృషి అభినందనీయం. అంతేకాక కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇఓ బాపిరెడ్డి ప్రతి అంశం ధార్మికతకు నిదర్శనంగా ఉండాలని భావించి చర్యలు తీసుకుంటున్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం తరఫున కార్తీక అమావాస్య పవిత్ర దినమైన శనివారం 'స్వర్ణముఖి హారతులు' ఏర్పాటు చేశారు. గంగమ్మఅమ్మవారు, మరో వైపు సోమాస్కందమూర్తి అయిన శివయ్యలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేసి జలవినాయక ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. వర్షం భయభ్రాంతుల్ని చేస్తున్నా నభూతో అన్నట్లు హారతుల్ని నిర్వహించారు.

# ఆటలతో విద్యార్థులకు క్రమశిక్షణ : సిపి రాజశేఖరబాబు




**విజయవాడ క్రైం,నవంబరు 30,ప్రభాతవార్త** క్రీడలు ఆడటం వలన క్రమశిక్షణ అలవడుతుందని విజయవాడ సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్,గేమ్స్ మీట్ -2024 ముగింపు కార్యక్రమం సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విచ్చేయగా పోలీస్ కమీషనరేట్ తరఫున సిపి రాజశేఖరబాబు,పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా సాదర స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం క్రీడల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది,అధికారుల నుండి జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించి గెలుపొందిన విజేతలను అభినందించారు.అనంతరం సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్,గేమ్స్ మీట్-2024లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది, రిఫరీలు, కోచ్‌లకు, పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ మీట్‌లో క్రియాశీలక పాత్ర పోషించిన సిఆర్ ఏడిసిపి డి.ప్రసాదరావు, వారి సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడు వారి కుటుంబాలు కూడ సంతోషంగా ఉంటాయని మనసు సక్రమంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చున్నారు. పోలీస్ వెల్ఫేర్‌పై దృష్టి సారించి త్వరలో మెరుగైన సంక్షేమాలు అందించే విధంగా తగిన ప్రణాళికలు వేసుకొని సిబ్బందికి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌గా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని,ఇంత బిజీ సమయంలో కూడ పోలీస్ యాన్యువల్ మీట్ నిర్వహించడం చాలా సంతోషమని, ఈ స్ఫూర్తితో రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో కూడ ఇటువంటి మీట్‌ను నిర్వహించడానికి ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ లక్ష్మీశా,సిపి రాజశేఖరబాబులు ఇద్దరు తమ చేతుల మీదుగా పతకాలు,మెడల్స్‌ను పంపిణీ చేసి ప్రశంసాపత్రాలను అందించారు.కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బందిని ఏడు జోన్లుగా విభజించారు.1.క్రైం అండ్ సిఎస్‌బి జోన్,2.ఈస్ట్ జోన్,3.ట్రాఫిక్ జోన్,4.వెస్ట్ జోన్,5.సిఏఆర్,సిఎస్‌డబ్ల్యూ జోన్ 6.రూరల్ జోన్ 7.సిపిఓ స్టాఫ్‌గా ఏర్పడి క్రీడల్లో పాల్గొన్నారు.కబడ్డీ,వాలీబాల్,టగ్ ఆఫ్ వార్,హ్యాండ్‌బాల్,బాస్కెట్ బాల్,త్రోబాల్,షటిల్ బ్యాట్మింటన్,రన్నింగ్-100మీటలు,200 మీ.లు,400 మీటర్లు,800 మీటర్లు,1500 మీటర్లు తదితర విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా పోలీస్ మీట్‌లో పోలీస్ వారితో సమానంగా సచివాలయ మహిళా పోలీసులు కూడ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా విభాగంలో కబడ్డీ,త్రోబాల్‌లలో ఈస్ట్ జోన్ బృందం టగ్ ఆఫ్ వార్,త్రో బాల్,బాస్కెట్ బాల్,వాలీబాల్ ఆటల్లో క్రైం,సిఎస్‌బి విభాగం వారు,సిఏఆర్ రెండు బృందాల వారిని విన్నర్లుగా ప్రకటించారు. ఓవరాల్ ఛాంపియన్ సిఏఆర్ జోన్ కైవసం చేసుకోగా,పురుషుల బెస్ట్ అథ్లెటిక్ ఏఆర్‌పిసిలు బి.ప్రదీప్‌కుమార్,ఎన్.విజయేంద్ర,మహిళల బెస్ట్ అథ్లెటిక్‌లు మహిళా హెచ్‌సి ఆర్.సుజాత,పిసిడి కృష్ణవేణిలు నిల్చారు. వీరందరిని జిల్లా కలెక్టర్,సిపి, ఇతర పోలీసు అధికారులు అభినందించారు. కార్యక్రమంలో డిసిపిలు గౌతమీ షాలి, తిరుమలేశ్వర రెడ్డి, కృష్ణమూర్తి, ఎన్ విడి ప్రసాద్, జి.ఆనందబాబు, ఏడిసిపిలు, ఏసిపిలు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగావకాశాలు పొందిన ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

**గుంటూరు విద్య,నవంబర్ 30,ప్రభాతవార్త :** బహుళ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీ టిసిఎస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ప్రైమ్ రోల్ 9లక్షలు,డిజిటల్‌రోల్ 7లక్షలు,నింజా రోల్ 3.5లక్షలు భారీ ప్యాకేజీలతో 321మంది తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించడం తమ కళాశాల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న మెరుగైన శిక్షణకు నిదర్శనమని ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్,డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు.కంపెనీల అవసరాలకు అనుగుణంగా,నిత్యం మారుతున్న టెక్నాలజీ ని తమ కశాశాల విద్యార్థులకు నేర్పించడం ద్వారానే బహుళ అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు సులభతరంగా పొందుతున్నారని కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ,ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.టిసిఎస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో సిఎస్‌ఈ విభాగం నుండి 102, ఈసీఈ విభాగం నుండి 51,ఐటి విభాగం నుండి 45,సిఎస్‌ఎమ్ విభాగం నుంచి 33,సిఎస్‌బిఎస్ విభాగం నుంచి 26, సిఎస్‌డి విభాగం నుండి 20,ఐఓటి విభాగం నుంచి 20,ఈఈఈ విభాగం నుంచి 9,మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి 5,సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి 3, ఎమ్‌సిఏ విద్యార్థులు7, మొత్తం 321మంది ఉన్నారు.

# బిజినెస్ ఎక్స్‌పో ప్రారంభం

**విజయవాడ, నవంబర్ 30, ప్రభాత'వార్త' :** విజయవాడ ఎస్‌ఎస్ కన్వెన్షన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిజినెస్ ఎక్స్‌పో శనివారం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో జ్యోతిగ్రానైట్ మేనేజింగ్ డైరెక్టర్, చాంబర్ ఆఫ్ కామర్స్ జోనల్ చైర్మన్ శిద్దా సుధీర్ కుమార్, ఏపి ఇండస్ట్రీ కమీషనర్ యువరాజ్, ఏపిఐఐసి వైస్ చైర్మన్, ఎండి అభిషిక్త్ కిషోర్, కుమార్‌పంప్స్ ఇండస్ట్రీ ఎండి కొత్త సుబ్రహ్మణ్యం సిడ్బి జిఎం చంద్రమౌళి, చాంపియన్ ఇన్ఫ్రాటెక్ చైర్మన్ సూరపనేని సుధాకరరావు, బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎండి శేషసాయి, ఏపిఎంఎస్ఎంఇ చైర్మన్ బాయన సత్యనారాయణ, కిర్బై బిల్డింగ్ సిస్టం జిఎం డివిఎల్ నరసింహం, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు, జనరల్ సెక్రటరి బి రాజశేఖర్, ట్రెజరర్ ఎస్ అక్కయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే నిర్వహించిన ఎఎల్‌పి రాత పరీక్షకు 62శాతం మంది హాజరు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 30,ప్రభాతవార్త** కంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో ఖాళీగా ఉన్న సహాయ లోకో పైలట్(ఏ ఎల్‌పి) పోస్టుల భర్తీకి నవంబరులో నిర్వహించిన వ్రాత పరీక్షలకు 62శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలో దేశవ్యాప్తంగా మొత్తం 18,799ఏఎల్‌పి పోస్టులను భర్తీ చేసేందుకు రైల్వే శాఖ ఈ ఏడాది జనవరిలో నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో అర్హులైన 18.4లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఏఎల్‌పిల భర్తీకి రైల్వే శాఖ ప్రత్యేక కార్యచరణ,ప్రణాళికను రూపొందించి దేశ వ్యాప్తంగా 29రాష్ట్రాలలోని 156నగరాల్లో 346పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి రోజుకు మూడు షిఫ్టులలో సిబిటి-1వ్రాత పరీక్షను ఆన్‌లైన్ ద్వారా పకడ్బందీగా . నవంబరు 25న నిర్వహించిన తొలిరోజు పరీక్షలో 2,22, 498మంది అభ్యర్థులు హాజరు కాగా,26న రెండోరోజు 2,26,920మంది,27న మూడవ రోజు 2,30,273మంది,28న నాల్గో రోజు 2,30,518మంది,29న ఐదోరోజు 2,30, 722మంది అభ్యర్థులు చొప్పున మొత్తం 18.4లక్షల మంది అభ్యర్థులకు గాను 11.4లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావడంతో హాజరు శాతం 62గా నమోదైంది. ఇదిలా ఉండగా రైల్వే శాఖఖ2004-14దశాబ్దంలో నాలుగు లక్షల మందికి ఉపాధి కల్పించగా,2014-24దశాబ్దంలో ఐదు లక్షల ఖాళీలను భర్తీ చేయడంపాతిక శాతం ఉద్యోగ నియామకాలు కల్పించినట్లు రైల్వే బోర్డు అధికారవర్గాలు తెలిపాయి.

# విద్యార్థులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి

## గంజాయి నియంత్రణకు 'ఈగల్' వ్యవస్థ ఏర్పాటు - హోంమంత్రి వంగలపూడి అనిత

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) నవంబరు 30 ప్రభాతవార్త :** విద్యార్థులు మత్తు పదార్ధాలకు , మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. జిల్లా పోలీస్ విభాగం, నెలిమర్ల మిమ్స్ యాజమాన్యం సంయుక్త నిర్వహణలో శనివారం స్థానిక మిమ్స్ వైద్య కళాశాలలో 'బి స్మార్ట్ -డోంట్ స్టార్ట్' నినాదంతో సంకల్పం పేరుతో మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి విద్యార్ధి దశే కీలకమని అన్నారు. కళాశాల దశలోనే దురలవాట్లకు లోనవుతారని అన్నారు. ఈ దశలో క్రమశిక్షణతో వ్యవహరించి చదువుపై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రధానంగా గంజాయి తరహా మత్తు పదార్ధాల వినియోగం రాష్ట్రంలో ఉందని, దేశంలో మన రాష్ట్రానికి చెడ్డ పేరు ఉందని అన్నారు. ప్రధానంగా ఎఎస్ఆర్ జిల్లా,విజయనగరం ఏజెన్సీ ప్రాంతాలతో పాటు ఒడిషా ఏజెన్సిప్రాంతాలో గంజాయి మూలాలు కనబడుతున్నాయని అన్నారు. గంజాయి తరహా మత్తు మందు వినియోగం, అక్రమ రవాణాలను నియంత్రించేందుకు రాష్ట్రంలో తమ కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదని స్పష్టం చేశారు. ఇందు కోసం ఈగల్ పేరుతో నూతన వ్యవస్థను ఏర్పాటుచేసి డిజి స్థాయి పోలీస్ అధికారిని ఇన్‌చార్జ్‌గా నియమించినట్లు వెల్లడించారు. కళాశాలలన్నీ డ్రగ్ రహిత కళాశాలలుగా మారాలని అన్నారు. కళాశాలల బయట తమ కళాశాల డ్రగ్ రహిత కళాశాల అని ధైర్యంగా చెప్పుకునే పరిస్థితి రావాలని అన్నారు. అప్పుడు కళాశాలకు మంచి పేరుతో పాటు అడ్మిషన్‌ల విషయంలో మంచి గిరాకీ కూడా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు . విజయనగరం జిల్లాలో గంజాయి నియంత్రణ కోసం ఎస్‌పి వకుల్ జింధల్‌తో పాటు అదికారులు, సిబ్బంది బాగా కష్టపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి జిందల్‌ను మంత్రి అనిత అభినందించారు. ఈ సభలో రాష్ట్ర ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్దులు ఈ వయసులోనే



అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. స్నేహితుల వల్లనో, పరిసరాల వల్లనో దురలవాట్లకు లోను కాకుండా వ్యక్తిగతంగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎంఎల్‌ఎ లోకం నాగమాధవి మాట్లాడుతూ జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని అన్నారు. పోలీసులకు సహకరించాలని అన్నారు. ఈ విషయంలో పోలీసులు బాగా కష్టపడుతున్నారని అన్నారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్టాడుతూ గంజాయి నియంత్రణ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని అన్నారు . నిందితులను రక్షించే విషయంలో రాజకీయ నాయకులు ఏ విధంగానూ జోక్యం చేసుకోబోమన్నారు.

# భోళాశంకరునికి అష్టోత్తర కలశాభిషేకం లక్షబిల్వార్చన, కుంకుమార్చనలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త** పది రోజుల పాటు భక్తి శ్రద్దలతో నిర్వహించిన 'లక్ష బిల్వార్చన, కుంకుమార్చనలు' శనివారం అమావాస్యతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయంలో భారీ ఎత్తున పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఆర్చకులు డాక్టర్ స్వామినాధన్ గురకుల్ సారధ్యంలో హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పౌరోహితులు



అర్ధగిరి స్వామి వేదపండితుల వేద మంత్రాలతో ఆలయం దద్దరిల్లింది.ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు ఈ పూజలు నిర్వహించబడుతుందన్నారు. . భోళాశంకరునికి బిల్వాలంటే ఎంతో ఇష్టమని కాబట్టి లక్ష బిల్వాలతో అభిషేకించేందుకు ఈ పూజలు రూపకల్పన చేసినట్లు ఆలయార్చకులు తెలిపారు.అలాగే అమ్మవారికి కుంకుమంటే ఎంతో ఇష్టమని కాబట్టి అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు నిర్వహించిన్నట్లు తెలిపారు. కాకినాడకు చెందిన కుంకుమ దాతలు జోగి పోలయ్య కుటుంబసభ్యులు కుంకుమార్చనకు వారు 400 కిలోల మేలైన నాణ్యమైన కుంకుమను బహూకరించారు.ఈ ఏడాది అలంకార మండపంలో ఉత్సవర్లతో పాటు స్వామి అమ్మవార్ల గర్భాలయాల్లో కూడా వేదమంత్రం పఠనంకు ప్రత్యేకంగా పాతిక మంది వేదపండితులను ఆహ్వానించారు శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే లక్ష బిల్వార్చన, కుంకుమార్చనల్లో భాగంగా శనివారం ముగింపు సందర్భంగా స్వామి గర్భగుడి ఎదురుగా స్వామి అమ్మవార్ల కలశాలను ఏర్పాటు చేశారు. అష్టోత్తర శత కలశాభిషేకంకు 108 కలశాలను ఏర్పాటు చేశారు. పూజలు నిర్వహించారు.పూర్ణాహుతి గావించారు. అనంతరం ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ప్రధాన కలశాలను ప్రదక్షిణ జరిపారు. ఆ జలాలతో అభిషేకించారు.

# భవానీ దీక్ష విరమణల ఏర్పాట్లు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 30, ప్రభాత'వార్త' :** డిసెంబర్ 24నుండి ప్రారంభమవుతున్న భవానీ మాలధారణ దీక్ష విరమణ లకు సంబంధించిన పనులను జరుగుతున్న ఏర్పాట్లను పోలీస్ అధికారులతో కలిసి ఇఓ కెఎస్ రామారావు క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించారు. హోమగుండాల ఏర్పాటు , క్యూలైన్లు, అన్నదానం ఏర్పాట్లు, ప్రసాదం విక్రయ కేంద్రాల ఏర్పాట్లు పరిశీలించారు. కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ ఏసిపి, ఒన్‌టౌన్ సిఐ, ఆలయ అధికారులు, వైదిక కమిటీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శనివారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. దుర్గమ్మ ఆలయంలోజరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116లను విజయవాడకుచెందిన యెందూరి బ్రహ్మలింగేశ్వరరావు తమ కుటుంబసభ్యులతో కలిసి విరాళంగా శనివారం అందించారు. పెదకాకానికి చెందిన కోసూరి శివరామకృష్ణ దంపతులు రు.1,01,116ల విరాళాన్ని చెక్కురూపంలో డిప్యూటి ఇఓ ఎం రత్నరాజుకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.



నిత్యాన్నదాన ప్రసాదంకు విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# 'హక్కుల మార్గాన్ని అనుసరించడం నా ఆరోగ్యం, నా హక్కు'

## - ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్బంగా నూతన నినాదం
## - నేడు రాష్ట్రం అంతటా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు,ర్యాలీ

**విజయవాడ,నవంబర్ 30,ప్రభాతవార్త ప్రతినిధి:** హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ప్రపంచవ్యాప్తంగా ఏటా డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక కొత్త నినాదంతో హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సంవత్సరం "హక్కుల మార్గాన్ని అనుసరించడం నా ఆరోగ్యం, నా హక్కు" నేపథ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో 202324 నాటికి 2,22,338 మంది హెచ్ఐవీ రోగులు నేషనల్ ఎయిడ్స్ అండ్ ఎస్‌టీడీ కంట్రోల్ ప్రోగ్రాంఖి కింద చికిత్స పొందుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. బాధితుల్లో మహిళల సంఖ్య సగం కంటే ఎక్కువగా ఉంది. మొత్తం 1,22,124 మంది మహిళలు హెచ్ఐవీ చికిత్స పొందుతున్నారు. పురుషుల సంఖ్య 99,455 కాగా, థర్డ్‌జెండర్లు 759 మంది. మన రాష్ట్రంలో, 201920లో నమోదైన హెచ్ఐవీ రోగుల సంఖ్య 1,92,693 కాగా, 202324 నాటికి ఆ సంఖ్య 2,22,338కు, అంటే 15.38 పెరిగింది. వీరిలో 90 మంది 1549 సంవత్సరాలు మధ్య వయస్సు వారే. దాదాపు 90 మందికి సురక్షితంకాని లైంగిక సంబంధాల కారణంగానే హెచ్ఐవీ సోకుతోంది. గుంటూరు. తూర్పు గోదావరి ,కృష్ణ, విశాఖ ఉమ్మడి జిల్లాల్లో వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ కోసం విస్తృత చర్యలు చేపట్టింది. సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు, సూదుల ద్వారా మాదకద్రవ్యాలు తీసుకునే వ్యక్తులు, వలస కార్మికులకు హెచ్ఐవీ సోకే అవకాశాలు ఎక్కువ ఉన్నందున, వారిలో అవగాహన పెంచేందుకు స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోంది. దాదాపు 2 లక్షల మంది ఈ సేవలు అందుకుంటున్నారు. మన రాష్ట్రంలో మొత్తం 2,181 హెచ్ఐవీ పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. దాదాపు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా హెచ్ఐవీ నిర్ధరణ పరీక్షలు చేస్తున్నారు. హెచ్ఐవీ సోకిందని తెలియగానే ఏఆర్‌టీ చికిత్స మొదలు పెడుతున్నారు. హెచ్ఐవీ రోగులకు అవసరమైన మందులను 60 ఏఆర్‌టీ కేంద్రాలు, 161 లింక్ ఏఆర్‌టీ కేంద్రాల ద్వారా ఉచితంగా అందిస్తున్నారు. బాధితుల ఆర్థిక సంక్షేమం కోసం ప్రభుత్వం పింఛను కూడా ఇస్తోంది. హెచ్ఐవీ రోగుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతారు కాబట్టి, అనుమానం ఉన్న వ్యక్తులు ఎవరైనా నిర్భయంగా పరీక్షలు చేయించుకోవచ్చు. హెచ్ఐవీ బాధితులకు ఆర్థిక సాయం కోసం ఏఆర్‌టీ పింఛను నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తున్నారు. హెచ్ఐవీ బాధితులకు ఉచితంగా మందులు, పరీక్షలు, సలహాలు అందిస్తున్నారు.

# వయనాడ్ ప్రజల సంక్షేమానికి నిరంతర కృషి

కోయ్‌కోడ్ బహిరంగసభలో ఎంపి ప్రియాంక గాంధీ



**కోజికోడ్, నవంబరు 30:** వాయనాడు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని, పార్లమెంటులో వాయనాడు నియోజకవర్గ గొంతుకనవుతానని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ఎంపి ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. అద్వితీయ మెజార్టీతో నియోజకవర్గ ఎంపిగా గెలిచిన ప్రియాంక ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు రెండు రోజుల పర్యటనకు వాయనాడు వచ్చారు. వాయనాడు ప్రజల భవిష్యత్తుకోసం పనిచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. శక్తివంచన లేకుండా తన నియోజకవర్గ ప్రజల మేలుకోసం పనిచేస్తానన్నారు. నియోజకవర్గపరిధిలోని నిలంబూర్, వాండూర్, ఎడవన్న ప్రాంతాల్లో ఆమెకు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. దేశంలోనే అత్యధిక మెజార్టీతో తనను గెలిపించారని అందుకు వాయనాడు ప్రజలకు సర్వదా రుణపడి ఉంటానన్నారు. ప్రజాస్వామ్య విధానాలకు తూట్లుపొడుస్తున్న బిజెపి ఎంత ప్రయత్నించినా ప్రజలు తనకు అండగా నిలవడంతో ఇక్కడ కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకోలేకపోయిందన్నారు. వయనాడు ఉప ఎన్నికల్లో తనకు ప్రజలు 11 లక్షల మెజార్టీ ఇచ్చారని అందుకు రుణపడి ఉంటానన్నారు. తాను వాయాడు ప్రజలనుంచి విడిపోలేదని, రాయ్‌బరేలి ఎంపిగా ఉన్నా కూడా వాయనాడు ప్రజల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతూనే ఉంటానని బరేలి ఎంపి రాహుల్‌గాంధీ వెల్లడించారు. ప్రజలకు ఎంతో మేలుచేయాలని ఆశగా ఉన్నప్పటికీ అధికారంలోకి రాలేకపోయామని, ఆస్థాయిలో తనకు సాధ్యం కాకపోవచ్చని ఇండియా కూటమి నేత రాహుల్‌గాంధీ అన్నారు. అయినాకూడా ప్రజల సంక్షేమానికినిరంతరం పోరాడుతూనే ఉంటాన్నారు. ఆదానిపై అమెరికా ప్రభుత్వం అభియోగాలు మోపినా ప్రధాని మోడీ మాత్రం ఆయన్ను ప్రత్యేకంగా చూస్తున్నారని విమర్శించారు. కేరళలోని వాయనాడు స్థానానికి తన సోదరి ప్రియాంక విజయాన్ని పురస్కరించుకుని కోయ్‌కోడ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో తన సోదరితో కలిసి రాహుల్ పాల్గొన్నారు. వయనాడు ప్రజలపై ప్రధానిమోడీ వివక్ష చూపిస్తున్నారని, మీడియా, సిబిఐ ఈడీ ఆదాయపు పన్నుశాఖలను మోడీ తన అధీనంలో ఉంచుకున్నారన్నారు. అవేవీ మావద్దలేవని అందుకే ప్రజల తరపున ప్రభుత్వంతో కొట్లాడాలని ఈ నియోజకవర్గ ఎంపి నా సోదరి ప్రియాంకకు, యుడిఎఫ్ కూటమి నేతలకు చెపుతున్నానన్నారు. వాయనాడు విపత్తులో ప్రాణాలుకోల్పోయిన కుటుంబాలకు న్యాయం జరిగేంత వరకూ తమ పోరాటం ఆగదని, ఆదాని సంస్థలకు వేలకోట్ల ప్రయోజనం కలిగించిన మోడీ వాయనాడు ప్రజలను మాత్రం చిన్నచూపు చూస్తున్నారని, అభివృద్ధికి అడ్డుపడుతున్నారన్నారు. వాయనాడు మృతులకు ఇద్దరు ఎంపిలు శ్రద్ధాంజలి ఘటించారు.



# 'మహా' సిఎం రేసులో కొత్తపేరు

## వెలోగులోకి కేంద్ర మంత్రి మురళీధర్ మోహోల్

**ముంబయి,నవంబరు 30:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై ఏర్పడిన ప్రతిష్టంభన తొలగకపోవడం పార్టీల్లో నిరాశ పెరగడం ఏక్‌నాథ్‌షిండే నిరసనల నేపథ్యంలో ఇపుడు కొత్తపేరు తెరపైకి వస్తోంది. పొమ్మనలేక పొగ బెదుతున్నారని షిండే వర్గీయులు ధ్వజమెత్తు తున్నారు. సీఎం లేదా తాను కోరిన పోస్టులు ఇవ్వనిపక్షంలో మహారాష్ట్రలోను, కేంద్రంలోను తాను బయటినుంచే మద్దతిస్తానని తెగేసి చెప్పిన షిండే తన స్వగ్రామానికి వెళ్లిపోయారు. ఇపుడు భవిష్యత్ కార్యాచరణ కూడా ప్రకటిస్తా మంటూ షిండేసేన నేతలు చెపుతున్నారు. ఈక్రమంలో బిజెపి కొత్తపేరును బైటికి తెచ్చారు. బిజెపి పూణె ఎంపి ప్రస్తుత పైరవిమానయా నశాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ పేరు తెరపైకి వచ్చింది. మహారాష్ట్ర సీఎంగా ఆయన బాధ్యతలు స్వీకరిస్తారన్న వార్తలు వచ్చాయి. అయితే తాను సీఎంరేసులో లేనని, తనపేరు ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా కల్పితమేనని ఆ మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పదవి అభ్యర్థిని బిజెపి పార్లమెం టరీ బోర్డు నిర్ణయిస్తుందని, సోషల్‌మీడియా కాదన్నారు. తమ నాయకుడు ఫడ్నవిస్ నాయ కత్వంలో మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి పోరాడి విజయం సాధించిందని మురళీధర్ అన్నారు. ఎన్నికల్లోప్రజలు చరిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారన్నారు. కాగా షిండేను సీఎంగా కొనసాగించేందుకు బిజెపి విముఖత వ్యక్తం చేయడంతో ఆయన అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం ఉధృతం అయింది. ఈనేపథ్యంలో మురళీధర్, వినోద్ తావ్డే రాధాకృష్ణ విఖేపాటిల్ వంటి ప్రత్యామ్నాయ పేర్లను అగ్రనాయకత్వం పరీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం పదవికి పోటీలో ఉన్న ఫడ్నవిస్‌కు బిజెపి జాతీయ అధ్యక్షపదవి కేటాయిస్తారన్న వార్తలు కూడా ఇపుడు వెలుగులోకి వచ్చాయి.



# వారణాసి కంటోన్మెంట్ స్టేషన్‌లో అగ్నిప్రమాదం

## 200పైగా టూవీలర్ల దగ్ధం

**వారణాసి, నవంబరు 30:** నగరంలోని కంటోన్మెంట్‌రైల్వేస్టేషన్ బయట పార్కింగ్‌స్టాండ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు 200కి పైగా టూవీలర్లు దగ్ధం అయ్యాయి. అయితే ప్రాణహాని లేదని అధికారులు వెల్లడించారు. ఒకటోనెంబరు ప్లాట్‌ఫామ్‌వద్ద ఉన్న పార్కింగ్ స్టాండ్‌లో ఈప్రమాదం జరిగింది. సంఘటన జరిగిన వెంటనే ఆర్పీఎఫ్,ప్రభుత్వ రైల్వే పోలీసులు, అగ్నిమాపక అధికారులు స్పాట్‌కు పరుగులుతీసారు. మంటలను అదుపుచేసినా సుమారు 200కిపైగా వాహనాలు కాలి బూడిద అయ్యాయి. రైల్వే అదనపు డివిజనల్‌మేనేజర్ లాల్జీ చౌదరి ఈసంఘటన పట్ల విచారం వ్యక్తంచేసారు. పార్కింగ్ స్టాండ్ కేవలం రైల్వే ఉద్యోగులకోసం ఏర్పాటుచేసామని ఈప్రమాదం వల్ల ఉద్యోగులబళ్లు కాలిపోయి అపారనష్టం కలిగిందన్నారు. అయితే ఎవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని, ప్రాణనష్టం లేదని చౌదరి అన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తుకోసం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసామని నివేదికరాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. బహుశా షార్ట్ సర్క్యూట్‌వల్ల ఈప్రమాదం జరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

# బంగ్లాదేశ్ రోగులకు చికిత్స చేయం

## కోల్‌కతా ఆస్పత్రి కీలక నిర్ణయం

**కోల్‌కతా, నవంబరు 30:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఓ ఆస్పత్రి కీలక నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్ రోగులకు చికిత్స చేయబోమని స్పష్టం చేసింది. పొరుగు దేశంలోని మైనారిటీ హిందువులపై దాడులు, భారత దేశ జెండాను అవమానించడాన్ని తీవ్రంగా పరిగణించినట్లు పేర్కొంది. మానిక్‌తలా ప్రాంతంలోని జెఎన్ రే ఆస్పత్రి అధికారి సుభ్రాంషు భక్త్ శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు. 'ఈ రోజు నుంచి నిరవధిక సమయం వరకు బంగ్లాదేశ్ రోగులకు చికిత్స కోసం చేర్చుకోబోమని మేం నోటిఫికేషన్ జారీ చేశాం. భారతదేశం పట్ల వారు చూపిన అవమానాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నాం' అని ఆయన అన్నారు. కాగా, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో భారత్ ముఖ్యమైన పాత్ర పోషించిందని సుభ్రాంషు భక్త్ గుర్తు చేశారు. అయినప్పటికీ భారత్ వ్యతిరేక భావాన్ని వారు ప్రదర్శిస్తున్నారని, త్రివర్ణ పతాకాన్ని అవమానించారని విమర్శించారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులపై అకృత్యాలకు నిరసనగా నగరంలోని ఇతర ఆస్పత్రులు కూడా ఇలాంటి నిర్ణయం తీసుకోవాలని సుభ్రాంషు భక్త్ పిలుపునిచ్చారు. బంగ్లాదేశీయులకు చికిత్స చేయకూడదన్న తమ నిర్ణయానికి ఇతర ఆస్పత్రుల మద్దతు ఉంటుందని తెలిపారు. అలాగే ఇతర ఆస్పత్రులు కూడా ఇలాంటి చర్యలు తీసుకుంటాయని తాము ఆశిస్తున్నామని అన్నారు.

# ఎటిఎంలో వర్షపు నీరు.. డబ్బులు డ్రా చేసుకోవాలని వెళ్లిన వ్యక్తి ఎలక్ట్రిక్ షాక్‌తో మృతి



**చెన్నై, నవంబరు 30:** ఫెయింజల్ తుపాను కారణంగా తమిళనాడు వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. దాంతో ప్రజాజీవనం అస్తవ్యస్తంగా ఉంది. ఈ క్రమంలో చెన్నైలోని ఓ ఎటిఎంకు వెళ్లిన వ్యక్తి కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. అతడి మృతదేహం వర్షపు నీటిలో తేలియాడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నైకి చెందిన ఓ వ్యక్తి డబ్బులు విత్ డ్రా చేయడానికి స్థానిక ఎటిఎంకు వెళ్లాడు. అందులో అప్పటికే వర్షపు నీరు చేరి ఉండటంతో విద్యుదాఘాతానికి గురయి అక్కడికక్కడే మృతి చెందాడు. వర్షపు నీటి తాకిడి ఎక్కువగా ఉండటంతో అతడి మృతదేహం నీటిలో తేలుతూ ఎటిఎం బయటకు కొట్టుకువచ్చినట్లు స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. విద్యుదాఘాతం వల్లే అతడు మృతి చెంది ఉంటాడని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. బంగాళాఖాతంలో వాతావరణ పరిస్థితులు అనూహ్యంగా మారడంతో తీవ్ర వాయుగుండం తుపానుగా మారింది. పుదుచ్చేరి, తమిళనాడు తీరాలవైపు బలంగా దూసుకొస్తున్న ఈ ఫెయింజల్ తుపాను మరి కొన్ని గంటల్లో తీరాన్ని తాకే అవకాశం ఉంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. బలమైన ఈదు రుగాలులు, భారీ వర్షాలు కురుస్తుండటంతో శనివారం రాత్రి 7గంటల వరకు తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. శనివారం సాయంత్రానికి ఈ తుపాను కారైకాల్, మహాబలిపురం మధ్య తీరం దాటొచ్చని చెన్నై వాతావరణ కేంద్రం అంచనా వేస్తోంది. తీరం దాటేటప్పుడూ ఉధృతంగా ఉండే అవకాశం ఉం దని హెచ్చరిస్తున్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ప్రభుత్వం సూచించింది.




# అనుమానాలుంటే ఆఫీసుకురండి

## ఎన్నికల ఆరోపణలపై కాంగ్రెస్‌తో సిఇసి

**న్యూఢిల్లీ, నవంబరు 30:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అనుమానాలు వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఇసి స్పందించింది. ఆ అనుమానాలు నివృత్తి చేసుకునేందుకు డిసెంబర్ 3న కాంగ్రెస్ ప్రతినిధులు రావాలని ఆహ్వానించింది. ఎన్నికలు ప్రతి దశలోనూ పారదర్శకంగా జరిగాయి. వారి చట్టపరమైన ఆందోళనలను మేం పరిశీలిస్తాం. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల బృందం అనుమానాలు విన్న తర్వాత రాతపూర్వక సమాధానం ఇస్తాం అంటూ హస్తం పార్టీ బృందాన్ని ఇసి ఆహ్వానించింది. మహారాష్ట్ర ఎన్నికల్లో తీవ్ర అవకతవకలు చోటుచేసుకుంటున్నాయంటూ కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. వ్యక్తిగతంగా హాజరూ తమ అనుమానాలు తెలియచేస్తామని కోరింది. ఈ క్రమంలోనే ఇసి నుంచి పిలుపు వచ్చింది. ఇటీవల వెల్లడైన మహా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి భారీ విజయాన్ని సాధించింది..

# మహారాష్ట్ర ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

## మహాయుతిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎన్సీపి అధినేత శరద్ పవార్



**ముంబయి, నవంబరు 30:** ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో అధికార మహాయుతి తీరుపై ఎన్సీపి అధినేత శరద్‌పవార్ విమర్శలు గుప్పించారు. దేశంలో ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా మహారాష్ట్ర ఎన్నికల్లో అధికార దుర్వినియోగం జరిగిందన్నారు. కొందరు నేతలు, మీడియా వర్గాలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా డబ్బులు ఖర్చుపెట్టిందని ఆరోపించారు. పార్లమెంటు, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఎప్పుడూ ఇలా జరగలేదని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఇవిఎంల వినియోగంలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ నిరసనకు దిగిన సామాజిక కార్యకర్త బాబా అధవ్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. బాబా అధవ్ సంఘ సంస్కర్త జ్యోతిబా పూలే నివాసరమైన పూలే వాడలో మూడు రోజులు నిరసన చేపట్టారని, కాని ఇది మాత్రమే చాలదని పవార్ అన్నారు. ప్రజల్లో తిరుగుబాటు రాకపోతే ప్రజాస్వామ్యం నాశనమవుతుందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఇవిఎంలలో అవకతవకలు జరిగినట్లు ప్రతిపక్ష మహావికాస్ అఘాడి నేతలు ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై పవార్ మాట్లాడుతూ దేశ పగ్గాలు తమ చేతుల్లో ఉన్నావారు ఎన్నికల్లో జరుగుతున్న అవకతవకలను పట్టించుకోవడం లేదన్నారు. వారికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుని చట్టాలు రూపొందించుకుంటున్నారని దుయ్యబట్టారు. ఈవిఎంలలో జరుగుతున్న అవకతవకల విషయంలో దేశవ్యాప్తంగా విస్తృతంగా చర్యలు జరుగుతున్నా విపక్షాలు పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తడానిఇ ప్రయత్నిస్తున్నా కేంద్రం తనకేమీ పట్టనట్లు వ్యవహరి స్తోందన్నారు.

# ఇరాక్ నుంచి ఇజ్రాయెల్‌పైకి దూసుకొచ్చిన డ్రోన్లు.. నేలకూల్చిన సైన్యం



**జెరూసలేం, నవంబరు 30:** ఇజ్రాయెల్-హెజ్‌బొల్లాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చినా నేటికీ ఉల్లంఘనలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా ఇరాక్ వైపు నుంచి ఇజ్రాయెల్‌లోకి రెండు డ్రోన్లు దూసుకొచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. మధ్యధరా సముద్రంలోని నేవీ మిస్సైల్ బోటు సాయంతో వాటిని తమ మిలిటరీ దళాలు నేలకూల్చాయని తెలిపారు. అవి 'తూర్పు' నుంచే వచ్చాయని, ఇరాక్ వాటిని ప్రయోగించిందని చెప్పడానికి అదొక కోడ్ అని వివరించారు. కాగా డ్రోన్లు దూసుకొస్తున్న సమయంలో ఎలాంటి సైరన్లు మోగలేదని వెల్లడించారు. ఇటీవల ఇరాన్ నుంచి ఇజ్రాయెల్ వైపు దూసుకొచ్చిన మరో అనుమానిత డ్రోన్‌ను ఇజ్రాయెల్ వైమానిక దళం కూల్చివేసినట్లు వెల్లడించారు.

కాగా ఇజ్రాయెల్-హెజ్‌బొల్లాల మధ్య యుద్ధం నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లిన లెబనాన్ సరిహద్దు ప్రాంత్రాల ప్రజలు కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత తిరిగి తమ ప్రాంతాలకు ప్రయాణమయ్యారు. దీనిపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ స్పందిస్తూ లెబనాన్ దక్షిణ భాగంలోని సరిహద్దు ప్రాంత ప్రజలకు హెచ్చరికలు చేసింది. సురక్షిత ప్రాంతాలకు వెళ్లిన వారు కాల్పుల విరమణకు సంబంధించిన తదుపరి నివేదిక వచ్చే వరకు తమ సొంత గ్రామాలకు తిరిగి రావద్దని పేర్కొంది. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం, ఐడిఎఫ్ ఈ గ్రామాల నుంచి వైదొలగడానికి 60 రోజుల సమయం ఉంది.

# విదేశాల్లో ఉన్న విద్యార్థులను వెనక్కి రమంటున్న వర్సిటీలు

## ట్రంప్ ఇమ్మిగ్రేషన్ పాలసీతో చిక్కులంటున్న మేధావులు

**మసాచుసెట్స్, నవంబరు 30:** అమెరికా కొత్త అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ బాధ్యతలుచేపట్టే లోపు విదేశీ విద్యా ర్థులకు వీసా సమస్యలు తలెత్తే ప్రమా దం ఉన్నందున వెం టనే వెనక్కి వచ్చేయా లని యూని వర్సి టీలు పేర్కొంటున్నాయి. జనవరి 20వ తేదీ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ అమలు చేసే ఇమ్మిగ్రేషన్ పాలసీ వల్లచిక్కులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసాయి. కొన్ని దేశాలకు ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతుండటంతో ప్రస్తుతం విదేశాల్లో ఉన్న తమ విద్యార్థులు, ఉద్యోగులు కూడా వెంటనే తిరిగి రావాలని కోరుతున్నాయి. ఈమేరకు అమెరికాలోని చాలా యూనివర్సిటీలు గైడ్‌లైన్స్ కూడా జారీచేసాయి. దేశంలో ప్రభుత్వం మారుతున్నపుడు పాలనకు సంబంధించి మార్పులుచోటుచేసుకోవడం సహజం అని మసా చుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసోసి యేట్ డీన్ డేవిడ్ ఎల్వెల్ అన్నారు. వలసవిదానంపై ట్రంప్ ధృఢంగా ఉన్నారని, ఎన్నికల ప్రచారంలో కూడా ఇదే విషయంపై హామీలు ఇవ్వడంతో వలసజీవుల్లో ఆందోళన పెరిగిందని అన్నారు. ఈ క్రమంలో కొత్తప్రభుత్వం తీసుకో బోయే నిర్ణయాలతో విదేశీ విద్యార్థుల వీసా స్టేటస్‌పై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అందుకే ప్రస్తుతం విదేశాల్లో ఉన్న తమ విద్యా ర్థులను జనవరి 20లోగా తిరిగి వచ్చేయాలని సూచించినట్లు డేవిడ్ తెలిపారు.

# బంగ్లా హిందు మైనార్టీలపై దాడులు: ఆర్ఎస్ఎస్ ధ్వజం

**న్యూఢిల్లీ, నవంబరు 30:** బంగ్లాదేశ్‌లో హిందువుల మైనార్టీలపై జరుగుతున్న దాడులపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కలవరం వ్యక్తంచేసింది. మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ప్రేక్షకపాత్రతో ఉందని ఆక్షేపించింది. నిస్సహాయత కారణంగా తమ స్వీయరక్షణకోసం బంగ్లాదేశ్ హిందువులు ప్రజాస్వామ్యయుతంగా తమ గళాన్ని వినిపిస్తున్నారని ఆర్ఎస్ఎస్ వెల్లడించింది. ఆస్వరాన్ని అణిచివేసేందుకు చట్ట వ్యతిరేక మార్గాలను అనుసరించడం కనిపి స్తోందని విమర్శించింది. ఇస్కాన్ ప్రచారకర్త చిన్మయ్‌కృష్ణదాస్ అరెస్టు అన్యాయమని వెంటనే ఆయన్ను విడుదలచేయాలని బంగ్లా ప్రభుత్వాన్ని ఆర్ఎస్ఎస్ డిమాండ్‌చేసింది. హిందువులపై జరుగుతున్న దాడులు వెంటనే కట్టడిచేయాలని కోరింది. మైనార్టీలు ఎదుర్కొంటున్న పరిస్థితులను నిరోధించే ప్రతి ప్రయత్నాన్ని కొన సాగించాలని, ఆదిశగా అంతర్జాతీయ మద్దతు కూడగట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వానికి పిలుపునిచ్చింది. క్లిష్టసమయంలో బంగ్లా బాధితులకు భారత్ అంతర్జాతీయ సమాజం సంఘీభావంగా నిలబడాలని కోరింది. బంగ్లాదేశ్‌జెండాను అగౌరవపరిచారన్న ఆరోపణ లపై కృష్ణదాస్‌ను ఢాకా పోలీసులు అరెస్టు చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ అరెస్టును వ్యతిరేకిస్తూ అక్కడి హిందువులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. ఈ నిరసనల్లో ఒక న్యాయవాది మరణించడంతో ఇస్కాన్‌ను నిషేధించాలని ఒక న్యాయవాది వేసిన పిటిషన్‌ను బంగ్లాలోని ఢాకా హైకోర్టు కొట్టివేసింది. అయితే దేశంలో ఇస్కాన్ ఇటీవలి కార్యకలాపాలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందో నివేదిక ఇవ్వాలని అటార్నిజనరల్‌కు ఆదేశాలిచ్చిందని అక్కడి మీడియాలో వార్తలు వచ్చాయి.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి:
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి:
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి:
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(12-12-24) అనంతపూర్ - సుభాష్ రోడ్; PGA7SGL9225763, 9239452, 9357706. నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL9183631, 9203395, 9282305, 9294668, 9319737, 9370895, 9370421, 9391124, 9414898, 9471179, 9488863. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL9349245. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL9331258, 9388028, 9467661. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL9256436, 9358449, 9423090, 9469245. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL9272010, 9299769, 9299547, 9372446, 9390762, 9404999, 9453100. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL9239640, 9508646. వైజాగ్ - కంచరపాలెం; PI54SGL9474963, 9474547, 9481598. వైజాగ్ - మద్రిపాలెం; PI94SGL9306354, 9431372, 9448141, 9453530, 9500850. (13-12-24) నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL9178382, 9199916, 9240130, 9317074, 9388424, 9387767, 9394023, 9406327, 9428196, 9453402, 9457986, 9488068. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL9178993, 9230737, 9248050, 9240685, 9277357, 9291270, 9358413, 9390562, 9403970, 9443345, 9455559, 9470947, 9508279. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL9444291, 9443982, 9453908, 9495622. శృంగవరపు - కోట; PBW6SGL9258987, 9299786, 9407746, 9509760, 9510684. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL8877758, 9178255, 9269903, 9293095, 9299528, 9348392, 9416758, 9486597. వైజాగ్-మధురవాడ; PI93SGL9202663, 9206507, 9279552, 9279360, 9279604, 9279431, 9279793, 9279032, 9481918, 9493725. వైజాగ్ - పెందుర్తి; PI92SGL9178508, 9179273, 9188999, 9191339, 9191205, 9188869, 9204011, 9228726, 9244854, 9244997, 9270378, 9267115, 9375394, 9389117, 9405259, 9430241, 9430482, 9455129, 9481684, 9495483, 9499282, 9501832, 9508084. (14-12-24) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL9293143, 9334350, 9333660, 9334460, 9442233. గుడివాడ; P563SGL6282590, 9258666. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL9229219, 9230268, 9268127, 9370942, 9394388, 9430457, 9441287, 9481993. సుళ్ళూర్‌పేట-పొండు రంగ స్ట్రీట్; PBW7SGL9206151, 9199682, 9225730, 9322909, 9316739, 9371278, 9483617, 9506656. తుని - సినిమా రోడ్; PBW9SGL9195014, 9202487, 9416507, 9435420, 9502410, 9495575, 9502579, 9501796, 9496792, 9500294. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL8926195, 9343574. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL9277574, 9294280, 9389928, 9458860, 9513748. వైజాగ్-కూర్మన్నపాలెం; PI57SGL9184506, 9248293, 9289934, 9356390, 9386202, 9469972, 9483152, 9495409, 9510031, 9511886. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL9180771, 9226488, 9318813, 9445601, 9498359. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL9214420, 9253266, 9390586, 9431442, 9473698, 9483077, 9497452. (16-12-24) చీరాల - సంత బజార్; PEJ9SGL9239564, 9266494, 9415176, 9470636, 9470799. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; P6Q8SGL8871644, 8903662, 9254515, 9258936, 9278861, 9323344, 9320001, 9467836, 9488051. మార్కాపూర్; PW03SGL7268576, 7966954, 8225849, 8225183, 9507524. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL9489493. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 9183504, 9201768, 9229626, 9346416, 9361953, 9372361. విజయవాడ - భవానీపురం; PMB1SGL9206332, 9226543, 9245538, 9278822, 9454619, 9468349, 9508107. వైజాగ్ - బీహెచ్ఈఎల్; P408SGL9213107, 9244548, 9270958, 9266114, 9322608, 9360563, 9360000, 9470710, 9484992, 9482464, 9494545, 9510254. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL9195432, 9442506. వైజాగ్ - పెద్దవాల్తేర్; PI56SGL9206455, 9207841, 9207744, 9242475, 9369435, 9388192, 9416312, 9473873, 9471467. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL9181260, 9191240, 9207568, 9224462, 9292845, 9362797, 9370492, 9500202. (17-12-24) అమలాపురం - మైన్ రోడ్; PGC2SGL9264703, 9480854, 9480907. భీమవరం - ప్రకాష్ చౌక్; PEG7SGL9328992, 9389869, 9389105. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL9178759, 9277232, 9277965, 9306249, 9302016, 9348227, 9421581, 9433082, 9440979, 9442935, 9455309, 9472068, 9471564. కాకినాడ-జగన్నాయిక్‌పూర్; PBW1SGL9213652, 9228502, 9244111, 9363515, 9395244, 9493942, 9499529, 9509543. కాశీబుగ్గ-కేటీ రోడ్; PEG5SGL9300813, 9345241, 9421529, 9472816. కర్నూల్-గాంధీ నగర్; PBW2SGL9316670, 9433012, 9495745. నెల్లూర్; P468SGL9247189, 9246860, 9387586, 9487331, 9481664. పీలేరు - కడప రోడ్; PEG3SGL9392782. రాజమండ్రి - దేవీ చౌక్; PBW3SGL9179942, 9290951, 9315919, 9332002, 9508580. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL9181490, 9214967, 9292841, 9344689, 9481857. తణుకు - వెలుపురు రోడ్; P6I4SGL9183550, 9244020, 9271103, 9301370, 9426839. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL8149793, 8846316, 9260689, 9375036. విజయనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; PBX1SGL8969523, 8973007, 9177927, 9193159, 9190353, 9203771, 9215900, 9216396, 9302628, 9318540, 9318661, 9338910, 9335108, 9388887, 9418073, 9430639, 9479540, 9483410, 9499991, 9513464. విజయనగరం-ఎంజీ రోడ్; PCZ4SGL9267153, 9392478, 9392572. (18-12-24) గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL8930548, 9330366. నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL9316360, 9448233. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL9187618, 9272693, 9336629, 9388068, 9455727, 9483964, 9483638, 9506981. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL9182278, 9182343, 9188522, 9201037, 9208330, 9208223, 9208369, 9299971, 9315967, 9363399, 9363100, 9402010, 9494465. (19-12-24) ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL9205326, 9336074, 9372625, 9374446, 9416490, 9444447. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL9188495, 9206750, 9258826, 9257819, 9300718, 9348036, 9349913, 9458173. నరసారావుపేట్ - అరుండేల్‌పేట్; PEO2SGL9202171, 9201916, 9202400, 9225211, 9246837, 9265570, 9302460, 9416347, 9487447, 9487238. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL8722970, 8965783. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL9252259, 9392655, 9392858, 9514011. విజయవాడ - గురునానక్ కాలోనీ; PGH4SGL9245624. విజయవాడ - రామవరపాడు; PMB5SGL9195038, 9206489. విజయవాడ- సత్యనారాయణపురం; PMB4SGL9394823, 9509237. (20-12-24): గూడూర్; P5N7SGL8708895. గుంతకల్ - వెజిటేబుల్ మార్కెట్; PBV9SGL9180980, 9393495, 9434975, 9481775. గుంటూర్ - కొత్తపేట; P73FSGL9443686. తెనాలి - గాంధి చౌక్; PEK2SGL9194943, 9454157. తిరుపతి; P442SGL9089508, 9287742, 9417309. విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL9180348, 9178827, 9206229, 9254126, 9258004, 9346566.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# 9వ ఎడిషన్ నేవీ మారథాన్‌కు పక్కా ఏర్పాట్లు చేయాలి

## ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త

ఏటా మాదిరిగానే డిసెంబర్ 15వ తేదీన జరిగే 9వ ఎడిషన్ నేవీ మారథాన్ కు పక్కా ఏర్పాట్లు చేయాలని, సమష్టి కృషితో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శనివారం నేవీ, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పోలీసు, ఇతర విభాగాల అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించిన ఆయన పలు మార్గదర్శకాలు జారీ చేశారు. సుమారు 13వేల మంది భాగస్వామ్యం కానున్నారని, దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందీ కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయం వహించి మారథాన్ ను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు, సమైక్యతా భావాన్ని చాటిచెప్పేందుకు నిర్వహించే ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. విశ్వప్రియ ఫంక్షన్ హాలు నుంచి మొదలయ్యే కార్యక్రమానికి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని, విజేతలకు బహుమతులు అందజేసేందుకు వీలుగా, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించేందుకు వీలుగా స్టేజీ నిర్మాణం, ఇతర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాన్ని విశ్వప్రియ ఫంక్షన్ హాలు వద్ద అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఏయూ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కన్వెన్షన్ హాలు, ఏపీఐఐసీ మైదానాలను వాహనాల పార్కింగు నిమిత్తం వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**విశ్వప్రియ నుంచి ఐఎన్ఎస్ కళింగ వరకు 42 కి.మీ. మారథాన్**

డిసెంబర్ 15వ తేదీ ఉదయం 4.00 గంటల నుంచి 11.30 గంటల వరకు మారథాన్ ను నిర్వహిస్తామని కెప్టెన్ టి.ఆర్.ఎస్. కుమార్ తెలిపారు. ఆర్.కె. బీచ్ వద్ద విశ్వప్రియ ఫంక్షన్ హాలు నుంచి మొదలై ఐఎన్ఎస్ కళింగ వరకు 42 కి.మీ. మేర ర్యాలీ సాగి మళ్లీ విశ్వప్రియ ఫంక్షన్ హాలు వద్ద ముగుస్తుందని చెప్పారు. కళింగ వరకు 21 కి.మీ. పరుగు సాగించిన తర్వాత అక్కడ యూ టర్న్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆఫ్ మారథాన్ కళింగ వరకు, ఫుల్ మారథాన్ విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, కెప్టెన్ వినోద్, కమాండర్ వై. కిశోర్, లెఫ్టినెంట్ కమాండర్ ఉజర్, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆమెజాన్ డాట్ ఇన్‌లో హోమ్ షాపింగ్ స్ప్రీ

విశాఖపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త

ఆదివారం నుంచి డిసెంబర్ ఐదో తేదీ వరకు అమెజాన్ డాట్ ఇన్‌లో హోం షాపింగ్ స్ప్రీ పేరుతో సీజన్ సేల్ ప్రారంబిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడిరచారు. శీతాకాలం సీజన్ కోసం హోమ్ కిచెన్, అవుట్ డోర్స్‌లో విస్తృత శ్రేణి ఉత్పత్తులను అతి తక్కువ ధరలకు అందిస్తోందన్నారు. కస్టర్లు ఫిలప్స్ హావెల్స్ బెర్జ్ నర్, లైఫ్ లాంగ్ హిట్ అగారో ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ నుంచి 1 నుంచి 5 వరకు డిసెంబర్ 2024 వరకు బెస్ట్ సెల్లర్స్ పైన ఉత్తేజభరితమైన డీల్స్ ను పొందవచ్చు అన్నారు. అమెజాన్ డాట్ ఇన్ హోం షాపింగ్ స్ప్రీలో హెచ్ డి ఎఫ& సి వన్ కార్డ్ ఏక్సిస్ బ్యాంక్ ఈఎంఐ కార్డ్స్ పైన 10శాతం వరకు తక్షణ డిస్కౌట్ పొందచ్చునన్నారు. విక్రేతల నుంచి గొప్ప డీల్స తో అమెజాన్ డాట్ ఇన్ పైన కొన్ని ప్రసిద్ధ చెందిన హోమ్ కిచెన్ అవుట్ డోర్ ఉత్పత్తులు ఇక్కడ ఇవ్వబడ్డాయన్నారు. ఇంటి కోసం ఫిలిప్స్ అవుట్ డోర్‌వెదర్ ప్రూఫ్ వైఫై సిసిటివి కెమేరా కోవే ప్రొఫెసనల్ ఎయిర్ ప్యూరిఫైర్ హిట్ ఫ్లైయింగ్ ఇన్‌సెక్ట్ కిల్లర్ మస్కిటో ఫ్లై కిల్లర్ స్ప్రే స్లీపిహెడ్ ఒరిజినల్ 3లేయర్డ్ బాడీ ఐక్యూ ఆర్థోపెడిక్ మెమెఆరి ఫోమ్ మ్యాట్స్, లైఫ్ లాంగ్ ఫిట్ ప్రో మేన్యువల్ ఇన్‌క్లైన్ మెటారైజ్డ్ ట్రెడ్ మిల్ తరహా అనేక ఉత్పత్తులపై రాయితీలు అందిస్తున్నట్లు చెప్పారు.

# ఎయిడ్స్ నివారణకు చైతన్యమే చికిత్స

గాజువాక, నవంబర్, 30, ప్రభాతవార్త



ఎయిడ్స్ ను నివారించడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ఒక్కటే సరియైన చికిత్స అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై శనివారం ఆమె క్విజ్ పోటీని ప్రారంభిస్తూ- ప్రతి ఒక్కరూ లైసెన్స్ పొందిన బ్లడ్ బ్యాంక్ నుండి మాత్రమే రక్తాన్ని స్వీకరించాలని, డిస్పోజబుల్ సిరంజీలను, సూదులను ఎల్లప్పుడూ వాడాలని, ప్రతి ప్రసవం హాస్పిటల్లోనే డాక్టర్ల పర్యవేక్షణలో జరిగేలా చూడాలని, సురక్షిత లైంగిక సంబంధాల కోసం వివాహానికి ముందు లైంగిక సంబంధాలు ఉండకూడదని, వివాహానంతరం భార్య, భర్త ఒకరికొకరు నమ్మకంతో, విశ్వాసంతో జీవించాలని, ఇతరేతర సంబంధాలు ఉండకూడదని అన్నారు. అనంతరం బి.బి.ఎ. బి.సి.ఎ. విద్యార్థినులకు, వాలంటీర్లకు క్విజ్ పోటీని నిర్వహించారు. ఈ క్విజ్ పోటీ నిర్వహణలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి, వి. అంజలీదేవి, నదియా, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



విశాఖపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త

బురుజుపేటలోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శనివారం దర్శించుకున్నారు. ఈ నెల 02వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మార్గశిర మాసోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పసుపు, కుంకుమలతో అభిషేకం నిర్వహించి, అమ్మవారికి హారతి ఇచ్చారు. దేవస్థానం అధికారులు మేళతాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.

# హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌కు ప్రశంసాపత్రం అందజేసిన విశాఖ సీపీ

మాధవధార, నవంబర్, 30, ప్రభాతవార్త



విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎంవిపి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా ఒక కేసు ఛేదించడంలో శ్రీనివాస్ ను కమిషనర్ అభినందించారు. భవిష్యత్తులో కూడా చిత్తశుద్ధితో ప్రజలకు రక్షణ కల్పించేలా విధులు నిర్వహించాలని కమిషనర్ సూచించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ను పలువురు సిబ్బంది అభినందించారు.

# వర్షం పడుతున్నా ఆగని పెన్షన్లు



గాజువాక, నవంబర్, 30, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం డిసెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వం ముందుగానే శనివారం ముందస్తు పెన్షన్లు ఇవ్వడానికి నిర్ణయించింది. విశాఖ జిల్లా మీద ఫెంగల్ తుఫాన్ ప్రభావం ఉన్నా గాజువాక నియోజకవర్గం 20వార్డ్ లోని పలు సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు ఉదయం 6 గంటల నుంచి పెన్షన్లు ఇవ్వడం ప్రారంభించారు. లబ్ధిదారులకు 95శాతం పింఛన్లు అందజేసినట్లు సచివాలయ అధికారులు తెలిపారు.

# జన్మదిన ధ్రువీకరణ పత్రాల్లో తప్పులు త్వరితగతిన సరిచేయండి

జగదాంబ, నవంబర్, 30, ప్రభాతవార్త



జన్మదిన ధ్రువీకరణ పత్రాల్లో తప్పులను త్వరిత గతిన సరిచేయాలని, బాలల హక్కుల ఉల్లంఘనగా పరిగణించాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. [illegible]

# డిసెంబర్ 8న ఉత్తరాంధ్ర మాలల గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించిన నేతలు

జగదాంబ, నవంబర్, 30, ప్రభాతవార్త



[illegible]

# అమ్మో టన్నుల కొద్దీ వ్యర్థాలు..

## గీతం అంతర్జాతీయ ముగింపు సదస్సులో నిపుణుల ఆందోళన

విశాఖపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త



వ్యర్థ ప్రదార్థం అంటే వీధిలోకి చేరే చెత్త చెదారం, ప్లాస్టిక్ లు మాత్రమే కాదు ఔషధ పరిశ్రమలునిర్మాణ రంగం వస్త్ర పరిశ్రమలు, వ్యవసాయ రంగం, ఆక్వా పరిశ్రమ వ్యర్థాలు ఇలా ప్రతిరంగం నుంచి టన్నుల కొద్ది వ్యర్థాలు దేశంలో ఎలా పోగు పడుతున్నాయెఆ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ , ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్‌వేస్ట్ మేనేజ్‌మంఎట్ ఎయిర్‌అండ్ వాటర్ సంస్థ సంయుక్తంగా వ్యర్థాల నిర్వహణ సర్కులర్ ఎకానమిపై నిర్వహిస్తున్న 14వ అంతర్జాతీయ శనివారం ముగింపు సదస్సుకు ముఖ్యఅతిదిగా గెయిల్ నుంచి ఆర్ ఎల్ ఎస్ రావు పాల్గొని ప్రసంగించారు. సదస్సు చైర్మన్ ప్రొఫెసర& సాదన్ కె ఘెఆస్ మాట్లాడుతూ దేశంలో 3లక్షల 91వేల మైక్రో ప్లాస్టిక్ వ్యర్థాలు పోగు పడుతున్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ పద్ధతిలో తిరిగి ఉపయెఆగించడంలో యూరప్ దేశాల విదానాన్ని అనసరించాల్సి ఉందన్నారు. ఔషధ పరిశ్రమ నిపుణులు పి రామారావు మాట్లాడుతూ దేశంలో 4.5శాతం గ్రీన్ హౌస్ ఉద్గారాలకు ఔషధ ప్యాకింగ్ , వినియెఆగించని మందుల రీసైక్లింగ్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఉద్గారాల శాతాన్ని తగ్గించవచ్చు అన్నారు. భువనేశ్వర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ పరిశోధకకుడు సచిప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని వస్త్ర పరిశ్రమల నుంచి ఏటా 7800కిలో టన్నులు వ్యర్థాలు పోగు పడుతున్నాయని వెల్లడిరచారు. పరిశ్రమలలో వ్యర్థాలను సరిగా శుద్ధి చేయక పోవడవం రీస్టైకింగ్ పద్ధతులనున అమలు చేయకపోయదవం సమస్యగా మారిందన్నారు. హైదరాబాద్‌కు చెందిన ఓక్సన్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ డిజైన్ పరిశోధకుడు ఎస్ రవికుమార్ మాట్లాడుతూ దేశంలోని నిర్మాణ రంగంలో ఏటా 1504 మిలియన్ టన్నుల భవన నిర్మాణ వ్యర్థాలు కుప్పలుగా చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యర్థాలను ముఖ్యంగా కాంక్రీట్ సహ ఇతర పదార్థాలను తిరిగి ఉపయెఆగించే పద్ధతులపై దృష్టి సారించాలన్నారు. వియత్నాం జాతీయ విశ్వవిద్యాలయం పరిశోదకులు నయన్ హంగ్‌క్వాన్ భారత్, వియాత్నాం దేశంలలో వ్యవసాయ రంగం నుంచి వెలువడుతున్న వ్యర్థాదలను పోగు పడుతున్నాయని తెలిపారు. ఈ వ్యర్థాలను బహరంగంగా రైతులు అగ్నికి ఆహుతి చేయడం వల& లవాయు కాలుష్యం పెరుగుతోందన్నారు. దీనికి ప్రత్నామ్నాయంగా వ్యవసాయ వ్యర్థాల నుంచి వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయడంపై రైతులకు మార్గదర్శకం చేయాల్సి ఉందన్నారు. ఈ సదస్సులో ఈజిప్ట్ నార్వే, జపాన్ అమెరికా దేశాలకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్తలు హాజరై కీలక ఉపాన్యాసాలు చేశారు ఈకార్యక్రమంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం స్కూల్ ఆప్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, సదస్సు కన్వీనర్ డాక్టర్ వై ఎల్ పి తోరణి సదస్సు కమిటీ సభ్యులు పరిశోధకులు విద్యార్థులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈసమావేశాలు ముగింపు సందర్భంగా వివిధ శాస్త్రవేత్తలకు బహుమతులు సర్టిఫికేట్‌స అందించారు.

# పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు 97వ వార్డు పర్యటన



పెందుర్తి, నవంబర్, 30, ప్రభాతవార్త

పెందుర్తి నియోజకవర్గం లో గల 97 వ వార్డు పర్యటన నిమిత్తం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు 97వ వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత టిడిపి సీనియర్ నాయకుడైన సేనాపతి శంకర్రావు వార్డులోని కార్మిక నగర్ గిరి ప్రసాద్ నగర్ క్రాంతి నగర్ ప్రశాంతి నగర్ ఆక్సిజన్ కాలనీ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ లో పర్యటించారు ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మరియు మౌలిక సదుపాయాల సంబంధిత అధికారులు కార్యకర్తలు పర్యటించి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వెంట వెంటనే సమస్యలను పరిశీలిస్తామని తెలియపరిచినారు ఈ సందర్భంగా అర్హులైన వారికి పెన్షన్లు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సుధాకర్ రాజు సోమశేఖర్ నాయుడు జగన్మోహన్ పాత్రుడు అర్జున్ మహేష్ మంగరాజు రమణ స్వామి తదితరులు పాల్గొన్నారు

# పదోవార్డ్‌లో రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణానికి శంకుస్థాపన

ఆరిలోవ, నవంబర్, 30, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలో గల స్థానిక పదో వార్డ్ సుందర్ నగర్ కొండవాల ప్రాంతంలో వార్డ్ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై వారి చేతుల మీదగా పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. కొండవల ప్రాంతంలో 36 లక్షల జీవీఎంసీ నిధులతో కాలువలు, డ్రైనేజీలు, యూజీడీలు నిర్మాణం చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, వార్డ్ అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, బొగత తాతారావు, ఖాదర్ భాషా పాల్గొన్నారు.

# సంక్రాంతికి కోసం ప్రత్యేక వస్త్రాలు



విశాఖపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త

మగవుల మనసులతో చే ప్రత్యేక వస్త్రాలు భారతదేశం నలుమూలల నుండి తెచ్చిన వస్త్రాలతో ప్రదర్శన తోపాటు అమ్మకాలు నిర్వహిస్తున్నాది. మీరు సంక్రాంతి పండుగ కోసం సరికొత్త దుస్తుల కోసం, మీ ఇంటి అలంకరణ వస్తువులు కోసం ఎవరికైనా చక్కని బహుమతి ఇవ్వటం కోసం వేడుకలను మరింత సంతోషంగా జరుపుకోవటం కోసం చూస్తుంటే తప్పకుండా సూత్రా ప్రదర్శన సందర్శించాలని నిర్వాహకులు చెపుతున్నారు. సూత్ర ఎగ్జిబిషన్ వైజాగ్‌లోని అత్యంత విలాసవంతమైన నోవాటెల్ హోటల్ నందు నవంబర్ 30 & డిసెంబర్ 1 తేదీలలో రెండు రోజులు పాటు ప్రదర్శనను నిర్వహిస్తునట్లు ప్రకటించారు.

# కేంద్ర కారాగారం సూపరింటెండెంట్‌గా మహేష్ బాబు నియామకం

ఆరిలోవ, నవంబర్, 30, ప్రభాతవార్త



విశాఖ కేంద్రకారాగారం సూపరింటెండెంట్ గా మహేష్ బాబు నియమితులయ్యారు. ప్రస్తుతం జైలు సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ కిషోర్ కుమార్ ను అనంతపురం జైలుకు బదిలీ చేస్తూ రాష్ట్ర జైలు శాఖ నుంచి శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన స్థానంలో నెల్లూరు కేంద్ర గారాగారంలో అదనపు సూపర్డెంట్ గా పనిచేస్తున్న ఎం మహేష్ బాబు విధుల్లోకి రానున్నారు. అదేవిధంగా విశాఖ జైలు అడిషనల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు నెల్లూరు జైలుకు అడిషనల్ సూపరింటెండెంట్ గా బదిలీ అయ్యారు. నెల్లూరు జైలు నుంచి డిప్యూటీ సూపరింటెండెంట్ లు శరత్ బాబు, సాయి ప్రవీణ్ కూడా విశాఖ కేంద్ర కారాగారానికి అదే ర్యాంక్ లో బదిలీ పై వచ్చారు.

# డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్

**పోర్ట్ రోడ్ డంపింగ్ యార్డ్ ను ఆధునికరించేందుకు జీవీఎంసీ చొరవ చూపాలి - టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**





గాజువాక, నవంబర్, 30, ప్రభాతవార్త

గంగవరం పోర్ట్ రోడ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ ను ఆధునికరించవలసిన అవసరం ఎంతో ఉందని, జీవీఎంసీ కమిషనర్ దృష్టి సారించి ఆధునికరణకు చొరవ చూపాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నగర కమిషనర్ సంపత్ కుమార్ ను కోరారు. డంపింగ్ యార్డ్ సమస్యతో స్థానికులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని జీవీఎంసీ కి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో శనివారం ఉదయం కమిషనర్ సంపత్ కుమార్ డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. డంపింగ్ యార్డ్ వలన చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు స్థానికులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతున్నారని కమిషనర్ కు స్థానికులు వివరించారు. గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ డంపింగ్ యార్డ్ సంస్థ ప్రజలు చాలా ఏళ్ళు నుండి ఇబ్బందులు పడుతున్నారని సమస్యను పరిశీలించి త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని, డంపింగ్యార్డ్ ఆధునికరించి స్థానికులకు న్యాయంచేయాలని కమిషనర్ ను కోరారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ ను క్లోజ్డ్ కంపోస్ట్ గా ఆధునికరం చేయాలని, డంపింగ్ యార్డ్ చుట్టూ గ్రీనరీ ని పెంచి కాలుష్యం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగర కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ సమస్య పునరుద్ధరణ కాకుండా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచనలు పరిశీలన తీసుకొని కంపోస్ట్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు,సిబ్బంది కార్పొరేటర్లు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయంతో అవస్థలు

గోపాలపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త

పరిసర ప్రాంతాల్లో గడచిన 24 గంటల్లో విద్యుత్ సరఫరా లో తరచూ అంతరాయం ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు హాలో. ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ఒక వాణిజ్య సముదాయపు భవనం ఆధునీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటుచేసిన పరంజ పాక్షికంగా పడిపోవడం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినట్లుగా తెలుస్తుంది. అయితే పునరుద్ధరణ పనుల్లో స్థానిక విద్యుత్ సిబ్బంది కొంతమేర అలసత్వం వహించడం వలన శుక్రవారం సాయంత్రం మొదలుకొని శనివారం సాయంత్రం వరకు అనేక సందర్భాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. దీనిపై విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు వినియోగదారులు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం అంతంత మాత్రమే అన్న విమర్శలు వినవచ్చాయి. కాగా విద్యుత్ తీగలపై పరంజ పడిపోయిన కారణంగా విద్యుత్ సరఫరా లో జరిగిన హెచ్చుతగ్గులకు స్థానికంగా నివాసం ఉంటున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ గణబాబు గృహంలో కూడా విద్యుత్ ఉపకరణాలు దెబ్బతిన్నట్టుగా తెలుస్తుంది.

# చోరీ అయిన సొత్తు రికవరీ

ఆరిలోవ, నవంబర్, 30, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వివేకానంద నగర్ లో ఈ నెల 22వ తేదీన ఫిర్యాదుదారులు కుప్ప అప్పయమ్మ తన ఇంటి ముందు ముగ్గు వేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి నడుచుకుంటూ వెళ్తూ మెడలో ఉన్న బంగారు శతమానాలతో కూడిన సుమారు రెండు తులాల బంగారు వస్తువులు తాడు లాక్కుని కొండపైకి పారిపోయాడు. ఆమె పెద్ద కేకలు వేసి ఫలితం లేకపోయింది. దీంతో క్రైమ్ పోలీసులను ఆ కుటుంబ సభ్యులు ఆశ్రయించగా క్రైమ్ డిసిపి లతా మాధురి ఆదేశాల మేరకు అదనపు డీసీపీ మోహనరావు, వెంకట్రావు ఆధ్వర్యంలో ద్వారకా సబ్ డివిజన్ సీ.ఐ డీ బంగారు పాప తోపాటు ఆరిలోవ ఎస్సై హరికృష్ణ తన క్రైమ్ సిబ్బంది తో కలిసి వారం రోజుల్లో దొంగతనానికి పాల్పడిన ఆ వ్యక్తి ఆచూకీ కనుక్కున్నారు. ఆరిలోవ కాలనీ దుర్గ బజార్ కి చెందిన వెంకట గౌతమ్ గా గుర్తించి అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు. అనంతరం ఆ నిందితుడు వద్ద నుండి రెండు తులాల బరువు గల పుస్తెలతాడును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు చేదించడంలో అద్భుతంగా పనిచేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగీచ్చ అభినందించారు.

# సత్య డిగ్రీ కళాశాలలో గురజాడ అప్పారావు వర్ధంతి



మాధవదార, నవంబర్, 30, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారం ప్రముఖ కవి,రచయిత,సామాజిక సంస్కర్త మరియు తెలుగు సాహిత్యానికి అజరామరమైన కీర్తి తెచ్చిన మహాకవి గురజాడ వెంకట అప్పారావు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాలర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశి భూషణ రావు,అతిథులు, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి నివాళి అర్పించారు.అనంతరం విధ్యార్థులు గురజాడ గేయాలను ఆలపించి గురజాడ వారి విశిష్టత గురించి మాట్లాడారు.శశి భూషణ రావు మాట్లడుతూ విద్యార్థులు మహనీయులను గూర్చి తెలుసుకొని వారి అడుగు జాడలలో నడవాలని, గురజాడ గారి రచనల లో కన్యాశుల్కం నాటకం అంత్యంత ప్రాచుర్యం పొందింది అని,వారి ఆలోచనలు నేటి సమాజానికి కూడా ఎంతో సముచితం అని అన్నారు. కళాశాల హిస్టరీ అధ్యాపకులు మాట్లాడుతూ గురజాడ మన విజయనగరం లో ఎలా ఉండేవారో మరియు వారు సమాజం లో వున్న దురాచారాలు మూడనమ్మకాలు వంటి వాటిపై గురజాడ వారు చేసిన కృషి నీ విద్యార్థులకు వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ గురజాడ అప్పారావు వంటి మహనీయులను స్మరిస్తూ స్ఫూర్తిని పొంది విలువలతో కూడిన జీవితాన్ని పొందాలని, గురజాడ గారు కేవలం సాహిత్య రంగంలోనే కాకుండా సమాజం లో స్త్రీ హక్కులు, విద్య, మరియు సమానత్వం కోసం చేసిన కృషి ఆచరణీయమైనదని అన్నారు.కళాశాల ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం. ఉదయ్ కిరణ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాన్యుల శ్రేయస్సే సహకార బ్యాంకుల లక్ష్యం కావాలి

జగదాంబ, నవంబర్, 30, ప్రభాతవార్త



ప్రభుత్వ రంగ బ్యాంకులు కార్పొరేట్ రంగానికి, పెద్ద వ్యాపారులకే రుణాలు ఇస్తున్న నేపథ్యంలో సహకార బ్యాంకులు సామాన్య ప్రజలకు రుణాలు అందించాలని ది విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్ పూర్వ చైర్మన్ మానం ఆంజనేయులు అన్నారు. విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో పోర్టు కళావాణి ఆడిటోరియంలో శనివారం ఆయనకు జరిగిన అభినందన సభలో మాట్లాడుతూ సహకార బ్యాంకులు ప్రజాస్వామ్యయుతంగా, జవాబుదారీతనంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. సహకార బ్యాంకుల్ని పాలకవర్గాలు, ఉద్యోగులు, సభ్యులే కాపాడుకోవాలని అన్నారు. ప్రభుత్వాలు సహకారం అందించని పరిస్థితుల్లో ప్రజలు తమకు తాను పరస్పరం సహకరించుకునేందుకు ఏర్పాటు చేసుకున్నవే సహకార సంస్థలని అన్నారు. మధ్యతరగతి ప్రజల ఆదాయాలు తగ్గి వారు ఆర్థికంగా మరింత క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఐక్యరాజ్యసమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిందన్నారు. ఆంజనేయులు ప్రసంగం అనంతరం ఆయనను సహకార రంగ ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, కార్మిక, కర్షక సంఘాల ప్రతినిధులు, వీసీబీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. అంతకుముందు సభకు అధ్యక్షత వహించిన ది విశాఖపట్నం కో%–%ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ సహకార రంగంలో మానం ఆంజనేయులు చేసిన కృషిని కొనియాడారు. వీసీబీ చైర్మన్‌గా అకుంఠిత దీక్షతో పనిచేసి బ్యాంకు అంచెలంచెలుగా ఎదగడంలో ఆయన చొరవ విశిష్టమైనదన్నారు. నేడు 54 బ్రాంచ్ లతో రూ.7675 కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు నిర్వహించే స్థాయికి వీసీబీ ఎదగడంలో మానం ఆంజనేయులు పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కోఆపరేటివ్ బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎంవిపిలోని తాపేశ్వరం వారి లక్ష్మిగణపతి స్వీట్స్ షాప్‌పై ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ అధికారుల దాడులు - కేసు నమోదు

ఎంవిపి కాలనీ (విశాఖ తూర్పు), నవంబర్, 30, ప్రభాతవార్త



నగరంలోని ఎంవిపి కాలని టిటిడి కళ్యాణ మండపం వద్దనున్న తాపేశ్వరం వారి లక్ష్మి గణపతి స్వీట్స్ షాప్, శ్రీ శివరామ స్వీట్స్, స్వీట్ ఇండియా తదితర షాపులపై ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా దాడి చేసి పలు ఆహార పదార్థాలను, వాటి తయారికి వినియోగించే వస్తువులను సీజ్ చేసారు. ఈ మేరకు ప్రాంతీయ నిఘా అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి కొల్లి శ్రీనివాసరావు ఆదివారం మీడియాకి తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పి ఎన్.మురళీకృష్ణ, ఫుడ్ సేఫ్టీ అధికారి జి.వి.అప్పారావుల నేతృత్వంలోని తనిఖీ బృందాలు ఆయా స్వీట్ షాపులపై దాడులు చేసి వాటిలోని ఆహార పదార్థాల తయారీకి వినియోగించే నాన్ బ్రాండెడ్ నెయ్యి శ్యాంపిల్స్ సేకరించి తనిఖీకి పంపించినట్లు తెలిపారు. వీరందరిపై ఫుడ్ సేఫ్టీ యాక్ట్ 2006 ప్రకారం కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశామన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా నాణ్యతా ప్రమాణాలు, లైసెన్సులు, ఆయా ఆహార పదార్థాల తయారి సమయంలో పాటిస్తున్న ప్రమాణాలు, లేబర్ డిపార్ట్మెంట్ వారి నిబంధనలు , జిఎస్టి తదితర అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఇదే విధంగా నగరంలోని ప్రముఖ ఫుడ్ తయారి కేంద్రాలలో, హోటల్స్ లో, క్లౌడ్ కిచెన్స్ లో, ఆకస్మిక తనిఖీలు జరుపుతామన్నారు. ప్రజలకు విక్రయించే సరుకుల విషయంలో అన్ని నాణ్యత, ఆరోగ్య ప్రమాణాలు పాటించాలని, అలా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రజారోగ్యాన్ని పాడుచేసే వారి వ్యాపారాలు సీజ్ చేసి, వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# చంద్రమౌళీశ్వరునికి రుద్రాభిషేకం


జగదాంబ, నవంబర్, 30, ప్రభాతవార్త



అస్సాం గార్డెన్స్ టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆలయ అర్చకులు జి భార్గవశర్మ శైవ ఆగమ సాంప్రదాయ రీతిలో ఘనంగా చంద్రమౌళీశ్వరునికి రుద్రాభిషేకం , ప్రత్యేక పూజలు , ఉమాదేవి అమ్మవారికి కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించి స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు . ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ పంచాక్షరీ మంత్రాన్ని పఠిస్తే మానవాళికి కలిగే ప్రయోజనాలను భగవన్నామస్మరణ యొక్క ప్రాముఖ్యతను తన ఆధ్యాత్మిక ప్రసంగం ద్వారా భక్తులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జివి రమాభాయి , ప్రముఖ ఆధ్యాత్మిక ఎం వీ రాజశేఖర్ , కే మన్మధరెడ్డి , గోపి , సుకుమార్ , లక్ష్మణరావు , ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# ఆరిలోవలో లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ

ఆరిలోవ, నవంబర్, 30, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 13 వ వార్డు ఆరిలోవ లో శనివారం తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు వార్డు అధ్యక్షులు పొత్రకొండ ధర్మారావు అధ్యర్యంలో సచివాలయం సిబ్బంది తో కలసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక ఫంక్షన్లో ప్రతి నెల ఒకటో తేదీన పంపిణీ చేస్తున్నారని, ఒకరోజు ముందుగానే ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందించడంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ధర్మారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్ , క్లస్టర్ ఇంచార్జి తురకపూడి బాలస్వామి , వడిశెల శ్రీను , ఓశెట్టి గురుమూర్తి, ఓశెట్టి పైడిరాజు పాల్గన్నారు

# తప్పిపోయిన యువకుడు కుటుంబ సభ్యులకు అప్పగింత

ఆనందపురం, నవంబర్, 30, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని సొంట్యాం గ్రామానికి చెందిన ఓయువకుడు మూడు రోజుల క్రితం అదృశ్యం కాగా అందిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు విస్తరణ జరిపి ఆచూకీ కనుగొన్నారు. ఈ మేరకు యువకుడుని కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. సొంట్యాం గ్రామానికి చెందిన లంక హరీష్ (24 ) రెండు రోజుల క్రితం ఎంవీపీ కాలనీకి వెళ్తానని చెప్పి ఇంటి దగ్గర బయలుదేరి వెళ్ళాడు. అలా వెళ్ళిన వాడు మరలా ఇంటికి తిరిగి రాకపోవడంతో హరీష్ మేనమామ బొద్దపు అప్పారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారం జరిపిన హెడ్ కానిస్టేబుల్ గాంధీ సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా చిన వాల్తేరు ప్రాంతంలో ఉన్నట్టు కొనుగొన్నారు. ఈ మేరకు హరీష్ ను పట్టుకొని శనివారం కుటుంబ సభ్యులకు అప్పగించారు.



## ఒక్క రోజు ముందే పింఛన్ల పంపిణీ...

60 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు..

పింఛన్ పొందే భర్త మరణిస్తే భార్యకు వెంటనే పింఛన్..

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

9 లో..



వివరాలు 9లో..

## పెన్షన్లు పంపిణీ చేసిన గంటా..



సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు

## ఘన సత్కారం

- మిగతా 9లో..



వివరాలు 9లో..

పోలిపల్లి వద్ద రోడ్డు ప్రమాదం నలుగురు మృతి










## పెదబోదుగల్లం హైస్కూలులో గురజాడ వర్ధంతి కార్యక్రమం




నక్కపల్లి, నవంబరు30, ప్రభాతవార్త

మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో శనివారం నవయుగ వైతాళికుడు గురజాడ వెంకట అప్పారావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చోడిశెట్టి సత్య నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా గురజాడ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురజాడ తన రచనలద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అన్నారు. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు అన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు మాట్లాడుతూ గురజాడ రచనలు ఈనాటికీ ప్రజలమన్ననలను పొందుతున్నాయని, ఆనాటి సమకాలీన అంశాలను దృష్టిలో ఉంచుకుని దార్శనిక దృక్పథంతో రచనలు చేశారన్నారు. పుత్తడి బొమ్మ పూర్ణమ్మ, కన్యాశుల్కం నాటకం, నేడు సమాజంలో గొప్ప మార్పునకు దోహదపడ్డాయన్నారు. ఆయన ఉన్నత మైన గొప్ప వ్యక్తి అని,మహిళల అభ్యున్నతి కోసం అనేక రూపాల్లో పాటలు,పద్యాల రూపాలతో, రచనలు చేశారని, ఆయన రాసిన దేశభక్తిగేయం ఉత్తేజాన్ని ప్రోదిచేయడమే కాకుండా దేశభక్తిని కొత్త కోణంలో ఆవిష్కరింపజేసిందని అన్నారు. విద్యార్థులు అటువంటి మహనీయులనుండి స్ఫూర్తిని పొందాలన్నారు. ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు,ఎస్.ఫాల్గుణ రావు, చిన్నారావు, శ్రీదేవి లు గురజాడ తెలుగు సాహిత్యానికి చేసిన సేవలను కొనియాడారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు

నక్కపల్లి, నవంబరు30, ప్రభాతవార్త



మండలంలోని గోడిచేర్ల ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులకు శనివారం అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోడిచర్ల క్రీడా ప్రాంగణం నందు చిత్రలేఖన పోటీలు నిర్వహిం చారు. దివ్యాంగ విద్యార్థులు ఉత్సాహంగా ఆటలు పోటీలో చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు అంతర్జాతీయ దివ్యాంగు దినోత్సవం నాడు బహుమతులు అందజేస్తారని పాఠశాల ప్రత్యేక విద్య బోధించే ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ తెలిపారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్స్ విడుదల



నక్కపల్లి, నవంబరు30, ప్రభాతవార్త

జిల్లాలో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50% ఫీజు రాయితీ కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రొసీడింగ్స్ విడుదల చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌ను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర ,జిల్లా నాయకత్వం పెంటకోట జోగినాయుడు, కోరాడ చంద్ర రావు, మద్దాల రాంబాబు, సిహెచ్ఎల్బి స్వామి, కిషోర్, భాస్కర్, చంద్ర శేఖర్, అవ్వతో పాటు పలువురు కలిసిన వినతి పత్రం అందజేసిన విషయం తెలిసినదే..! ఈ మేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడుకు ఫీజు రాయితీపై వివరాలను చేయమని ఆదేశించారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ స్పందించి పాత్రికేయ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో గత ఏడాదిలాగే ఏడాది కూడా ఫీజు రాయితో కల్పిస్తూ ప్రొసీడింగ్స్ విడుదల చేశారు. పాత్రికేయులకు ఇటువంటి గొప్ప అవకాశం కల్పించినందుకు జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు లకు ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకత్వం కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత : హోం మంత్రి అనిత

నక్కపల్లి, నవంబరు30, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హోం మంత్రి వంగల పూడి అనిత అన్నారు. నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బియస్ హాకీ క్లబ్ నందు తర్ఫీదు పొందుతున్న బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న జెట్టి గాయత్రి, జి. జ్యోతి. ఆర్. చైతన్య జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన సందర్భంగా క్రీడాకారులు డీఈవో అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో హోం మంత్రిని కలిసి ఆశీస్సులు పొందారు. హోం మంత్రి వారిని ఆత్మీయ పలకరింపుతో ఆడపిల్లలు ఎందులోనూ తక్కువ కాకూడదని ప్రతి ఒక్కరు చదువుతో పాటు అన్ని రంగాల్లో పట్టు సాదించాలని నక్కపల్లి హాకీ క్రీడాకారులు ఇప్పటికే బాగా రాణిస్తున్నారు. భవిష్యత్తులో ఇండియా తరపున ఆడాలని అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గతంలో అధికారం లో ఉండగా క్రీడలకు ఎంతో మేలు జరిగిందని, మరల క్రీడాకారులు కు మంచి జరిగే రోజులు వచ్చాయని, క్రీడల్లో 2శాతం వున్న కోటాను 3శాతానికి పెంచిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబు కే దక్కుతుందని అన్నారు. అనంతరం క్రీడాకారులు కు ప్రశంస పత్రాలు మంత్రి చేతులు మీదుగా అందజేశారు. నక్కపల్లి లో సిద్ధమైన ఆస్ట్రో మినీ హాకీ టర్ఫ్ కోర్ట్ ప్రారంభోత్సవం త్వరలోనే జరుగుతుందని, ఇప్పటికే అధికారులు దానికి సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్. కొప్పిశెట్టి బుజ్జి, ఎమ్.ఈ.వో నరేష్.ప్రధానోపాధ్యాయులు సుందరావు.పీడీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాన్ని లెక్కచేయకుండా పింఛన్ దారుల ఇళ్లకు అధికారులు

నక్కపల్లి, నవంబరు30, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయాలని ఆలోచన మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి మండల స్థాయి అధికారులు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా శనివారం తెల్లవారుజామునే పింఛన్ దారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు శనివారం ఉదయంతోపాటు పలు గ్రామాల్లో ఆయన పర్య వేక్షించారు. సకాలంలో సిబ్బంది పింఛన్ల పంపిణీ విషయంలో ముందురు వేసినందుకు వారిని అభినందించారు. ఆయనతోపాటు ఈవో పిఆర్డీ మజ్జి శ్రీనివాసరావు, నక్కపల్లి కార్యదర్శి మూర్తి ఉన్నారు.

## 104 ఉద్యోగులు సమస్యలపై హోంమంత్రికి వినతి

నక్కపల్లి, నవంబరు30, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో పనిచేస్తున్న 104 ఉద్యోగుల సమస్యలతోపాటు జిల్లాలో ఉన్న 104 ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యో గులు వారి సమస్యలను వివరించారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలము 50 లేదా రూ.60 వేలు ఖర్చుతో నిర్వహించి ప్రజలను వృధాకాకుండా చూడాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ డి.ఈ.ఓకు జి.ఓ.7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి.ఎఫ్ తిరిగి చెల్లించాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యో గులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని, ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని మంత్రికి మొర పెట్టుకున్నారు. 104 ఎంప్లాయిస్ నక్కపల్లి, ఎస్. రాయవరం, పాయకరావుపేట మండలాలకు సంబంధించి న సిబ్బంది మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

అనకాపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త



నాగులాపల్లి నెంబర్-2 పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేసి పదవీ విరమణ చేసిన విజయలక్ష్మిని బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ ప్రజలు ఘనంగా సన్మానించారు. జిల్లా దళిత నాయకుడు డొక్కా శివ కుమార్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చాలా మంది ఉపాధ్యాయులు స్కూలుకు వచ్చి పాఠాలు చెప్పి వెళ్లి పోతారని కానీ ఈ ఉపాధ్యాయురాలు మాత్రం పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. అలాగే ప్రతి విద్యార్థి చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, మంచి ఉపాధ్యాయురాలిని తమ కాలనీవాసులు మిస్ అవుతున్నామని, ఆమె విశ్రాంత జీవనం సాఫీగా సాగాలని కోరుకుంటున్నామని అన్నారు.

## షాడో మీటింగ్ ఏ ముద్దు కౌన్సిల్ సమావేశం వద్దు..



ఎలమంచిలి, నవంబర్ 30, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో అజెండాలో జరుగుతున్న కార్యక్రమాలు జరగబోయే కార్యక్రమాలు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా అక్రమంగా చెట్లు తొలగించినట్లు వారిపై చర్యలు తీసుకోవాలని వారితో 100 మొక్కలను నాటించే విధంగా చర్యలు చేపట్టాలని కమిషనర్‌కు సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా మాట్లాడుతూ గత ప్రభుత్వం కొమ్మాయగుండం అభివృద్ధి కోసం 85 లక్షల రూపాయలు వ్యయంతో పనులు చేపట్టగా ఆ పనులు మధ్యలోనే నిలిచిపోయాయని, ఆ ప్పుడున్న పరిస్థితిని బట్టి అక్కడ మార్నింగ్ ట్రాక్ ని కూడా ఏర్పాటు చేశారని చెరువు చుట్టూ ఇనుపు కంచిన కూడా ఏర్పాటు చేశారని కానీ దానిని ఎవరూ పట్టించుకోవడం వదిలేయడంతో చెత్తాచెదారాలు వ్యర్థాలతో నిండిపోయిందని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపాలిటీలోని అధికారులు కనీసం కొమ్మాయిగుండం చెరువుకి లక్షలాది రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టిన అధికారులు మాత్రం పట్టించుకోకుండా వదిలేయడంతో చాలా దారుణమైన పరిస్థితి నెలకొందని తెలిపారు. అసలు ఇప్పటివరకు ఎంత పనులు చేశారు ఏం చేశారు అన్నది కూడా లేకుండా అలా వదిలేయడం వల్ల ఉన్న మార్నింగ్ ట్రాక్ కూడా వ్యర్థాలతో నిండిపోయిందని వెంటనే వాటిని తొలగించి మార్నింగ్ ట్రాక్ ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని సమావేశంలో కోరారు. దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ వచ్చే కౌన్సిల్ సమావేశాన్ని కల్లా మార్నింగ్ ట్రాక్ పరిసరాలను శుభ్రం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, ఇంజనీరింగ్ శాఖ ఏఈ గణపతి సుబ్బారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు,మున్సిపల్ వైస్ చైర్మన్లు కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ అధికారులు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మునిసిపాలిటీలోని ఇంజనీరింగ్ అధికారుల తీరుపై మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త ఆగ్రహం

ఎలమంచిలి నవంబర్ 30 ప్రభాతవార్త



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా మాట్లాడుతూ మున్సిపాలిటీ లోని ఇంజనీరింగ్‌శాఖలోని అధికారులు తమకు నచ్చినట్లు వివరిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ శాఖ అధికారులు లక్షల రూపాయలు ఖర్చు చేసి మరమ్మత్తులు చేస్తున్నాము అని చెప్తున్నా కనీసం వాటిని కమిటీ ముందు పెట్టి ఆ తర్వాత చేయాల్సిన పరిస్థితి ఉందని కానీ ఇక్కడ అలా జరగడం లేదని ఇంజనీరింగ్ అధికారులు ఇస్తారాజ్యంగా ఉందంటూ కౌన్సిల్ సమావేశంలో నిలదీశారు. ఏదైనా మరమ్మతులు చేయాలంటే కొటేషన్లను రెండు మూడు తీసుకుని ఏది తక్కువ ధరలతో చేస్తారో వారికి ఇచ్చి వారి చేత చేయించుకోవాలని, కానీ ఇక్కడ మాత్రం అలా జరగడంలేదని వారికి నచ్చిన వారికి ఇచ్చి లక్షలాది రూపాయలు వృధా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలోని ఎంత జరుగుతున్న కౌన్సిల్ ముందు ఎందుకు పెట్టడం లేదంటూ నిలదీశారు. దీనిపై మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు ఇంజనీరింగ్ సెక్షన్‌లో ఏది జరిగిన కమిటీ ముందు ఉంచాలని వారికి తెలియజేసిన తర్వాతే మరమ్మత్తులు గాని ఏ పనైనా చేయాలని సూచించారు. పట్టణంలోని నాగేంద్ర కాలనీ 13వ వార్డు లో స్ట్రీట్ లైట్లు సక్రమంగా వెలగడం లేదంటూ ఎన్నిసార్లు చెప్పిన ఎవరూ పట్టించుకోవటం లేదంటూ స్వయంగా నేను దగ్గరుండి కమిషనర్ కి వీడియో కాల్ ద్వారా ఫిర్యాదు చేసిన ఇప్పటికీ దాని మీద చర్యలు తీసుకోలేదంటూ కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చిన మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా. ఈ కాలనీలో ని గత 50 రోజుల నుండి సాయంత్రం 7 నుండి 8 గంటల వరకు స్ట్రీట్ లైట్లు వెలుగుతున్నాయని తర్వాత దానికి అంతటి ఆగిపోతున్నాయని రాత్రంతా ఆ కాలనీ అంధకారంలో ఉండవలసిన పరిస్థితి నెలకొందని తెలిపారు. దీనిపై కమిషనర్ ప్రసాదరాజు బదిలిస్తూ మంగళవారానికల్లా ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తానంటూ తెలియజేశారు.

## కోతకు సిద్ధమైన వరి పంటపై తుఫాను ప్రభావం...

గొలుగొండ, నవంబర్ 30, ప్రభాతవార్త



తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రైతన్న ఆందోళనలో మునిగిపోయాడు. అకాలంగా ఏర్పడిన అల్పపీడనం వరిచేలుపై విరుచుకుపడుతుంది. కురుస్తున్న వర్షాలకు వరిచేలు నేలకు ఒరిగిపోతున్నాయి. ఈ ప్రభావం మరింత అధికమైతే రైతన్న తీవ్ర నష్టాన్ని ఎదురు చూడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని ఆందోళన చెందుతున్నాడు. ఇప్పటికే కోతకు సిద్ధమైన వరి చేను పై రెళ్ళ కొట్టే తెగులు ఆశించి వరి కోమలు నేల రాలుతున్నాయి. రైతులు నివారణ చర్యలు చేపట్టి మందులు పిచికారి చేస్తున్నారు. ఇంతలోనే తుఫాను ప్రభావం తోడవడంతో ఇక తమ పంటలు చేతికి అందుతాయా లేదా అన్నది ఉత్కంఠంగా నెలకొంది. తీరికపాటి వర్షాలకే వరి పంట నేలమట్టమవుతుంటే కళ్లదుటే ఏపీగా పెరిగిన చేను నేలను అంటుతుంటే కన్నీరు పెట్టిస్తుంది. ఈ ప్రభావం మరొక రోజు కొనసాగితే పంటలు మొత్తం తడిచిపోయే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు.

## మందుల షాపుల్లో విస్తృత తనిఖీలు..



గొలుగొండ నవంబర్ 30, ప్రభాతవార్త

మండలంలో మందులు షాపుల్లో డ్రగ్ ఇన్స్పెక్టర్ కళ్యాణి శనివారం నిర్వహించారు. తనిఖీల్లో చోద్యం కూడలిలో ఉన్న వర లక్ష్మి మందుల షాపులో భారీగా బయటపడిన శాంపిల్ మెడిసిన్ గుర్తింపు. డాక్టర్ చీటీ లేకుండా మందులు విక్రయాలపై ఆరా తీశారు. షాపులకు వచ్చే మందులు ఎక్కడి నుంచి వస్తున్నది ఆధారాలు చూపకపోవడంపై ఆగ్రహం. మందుల షాపులు తమ విక్రయాలకు తప్పనిసరిగా కొనుగోలు దారుడుకి బిల్లు అందజేయాలని ఆమె సూచించారు. ఇష్టానుసారంగా అమ్మకాలు సాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని మందుల షాపుల్లోనూ ఇదే తీరుగా కొనసాగుతుందని ఇక్కడ దొరికిన శాంపిల్ మెడిసిన్ బట్టి అనుమానం వ్యక్తం చేశారు. ఎప్పుడు జరిగే తనిఖీల్లో భాగంగానే ఈరోజు మండలానికి వచ్చామని కళ్యాణి తెలిపారు. షాపుల్లో తప్పనిసరిగా నిబంధనలు పాటించి విక్రయాలు చేయాలని యజమానులకు సూచనలు చేశారు. కొనుగోలు బిల్లు అమ్మకం రసీదు తప్పనిసరిగా జతపరచి ఉంచాలని అన్నారు. డాక్టర్ సూచించిన మందులు చీటీ ప్రకారమే అమ్మకాలు జరిగేలా చూడాలని అన్నారు. అలాగే షాపుల్లో దొరికిన శాంపిల్ మెడిసిన్ సీజ్ చేసి ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదాలపై సాగర్ సిమెంట్ కార్మికులకు అవగాహన

కసింకోట, నవంబర్ 30, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు రోడ్డు ప్రమాదాలు దృష్ట్యా, కశింకోట మండలంలో ఉన్న సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు రోడ్డు ప్రమాదాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎక్కువుగా ద్విచక్ర వాహన దారులు హెల్మెంట్ పెట్టుకోక పోవడం వలన చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రమాదాల వలన శరీర అంగవైకల్యాలుకు గురి అవుతున్నారు. ఒక వ్యక్తి తన కుటుంబ సభ్యులు కోసం తన జీవితాన్ని ఫణంగా పెట్టి నిత్య జీవితం లో తను పనులు పై, బైకు పై బయటకు వెళ్ళేటపుడు తిరిగి క్షేమంగా ఇంటికి వచ్చేవరకు తన కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారని. ప్రతిరోజు వచ్చే సమయానికి క రాకపోయినట్లు అయితే ఏమైనదో అని ఎంతో ఆతృతగా కంగారూ పడుతూ ఉంటారన్నారు. మనం క్షేమంగా ఇంటికి వెళ్లాలంటే మనము బైకు నడిపేటపుడు తప్పనసరిగా హెల్మెంట్ ధరించాలన్నారు.

## అకాల వర్షానికి అతలాకుతలమైన వరి పంట



మాకవరపాలెం నవంబర్ 30 ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావంతో ఆకాలంగా పడిన వర్షాలకు చేతికి అంది వచ్చిన వరి పంట నేలకొరవడంతో రైతులు లబోదిబో అంటున్నారు. ఈ మేరకు మాకవరపాలెం మండలంలో శుక్ర,శనివారాల్లో కురిసిన వర్షాలకు పక్వానికి వచ్చిన వరి పంటగా తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది. రైతులు ఆరుకాలం పండించిన వరి పంట పక్వానికి వచ్చి కోత కోయాలనుకున్న సమయంలో తుఫాను ప్రభావంతో వంట కాస్త పూర్తి సాయిలో నేలకొరిగింది. పంట పొలాల్లో అప్పటికే నీరు చేరుకోవడంతో వరి కంకులు తడిసి ముద్దవుతున్నాయి. ఇప్పటికైనా వర్షం ఎడతెరిపి లేకుంటే పంట సగాని సగం నష్టపోయే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. వరి పంట పక్కవానికి వచ్చే ముందు విపరీతంగా రెక్కల రావడంతో రైతులు చివరి దశలో కూడా క్రిమిసంహారక మందులు పిచికారి చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. పెట్టకాలకు తెగుళ్ల నుండి బయటపడి పంట పక్కవానికి వస్తుందన్న సమయంలో అకాల వర్షంతో పంటను అతకుతలం చేసింది. ఈ మేరకు శనివారం తెల్లవారి నుంచే రైతులందరూ పంట పొలంలో చేరి పంటను రక్షించుకునే క్రమంలో వరి కొంకులను చుట్టాలుగా చుడుతూనిలబట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఏది ఏమైనా రైతులతో తమ కుటుంబం అంతా ఆరుకాలం కష్టించి వరి పంటను పండించి పక్వానికి వచ్చి కోతకు వచ్చిన సమయంలో అకాల వర్షంతో పంట నీట మునగడంతో రైతులు లబోదిబో అంటున్నారు. రైతులకు జరిగిన తీవ్ర నష్టాన్ని గుర్తించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.




## హాకీ క్రీడలకు డిగ్రీ విద్యార్థుల ఎంపిక!



నక్కపల్లి, నవంబరు30, ప్రభాతవార్త

ఆంధ్ర యూనివర్సిటీ బాలుర హాకీ సెలక్షన్ ట్రైల్స్‌లో నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రగడ రోహిత్, కర్రీ భాస్కర్ ఎంపికయ్యారు. విద్యార్థులు ఎంపిక కావడం పట్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివయ్య, ఫిజికల్ డైరెక్టర్ కోటారు దుర్గారావు, అధ్యాపకులు అభినందించారు. వీరు ఆంధ్ర యూనివర్సిటీ హాకీ జట్టు తరపున మద్రాస్ యూనివర్సిటీ చెన్నైలో నిర్వహించే అంతర యూనివర్సిటీ పోటీల్లో పాల్గొంటారు.

## ఉత్తమ ఫలితాల సాధన విషయంలో ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలి

నక్కపల్లి, నవంబరు30, ప్రభాతవార్త



పాఠశాలలో ఏడాది పదో తరగతి పరీక్షలు విషయంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఉప విద్యాశాఖ అధికారి పి.అప్పారావు సూచించారు. మండలంలోని గొడిచెర్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన శనివారం ఆకస్మికగా తనిఖీ నిర్వహించారు. ముందుగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన పాఠశాలలోని విద్యాబోధన, ఆర్వో ప్లాంట్, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఉపాధ్యాయులను సమావేశపరిచి పాఠశాల అభివృద్ధికి తగు సూచనలు ఇవ్వడంతోపాటు భవిష్యత్తులో జరిగే పరీక్షలు విషయంలో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మంచి ఫలితాలు వచ్చే విషయంలో ఉపాధ్యాయులు సమయాన్ని చూసుకోవద్దని ఇది మన పాఠశాల మన విద్యార్థులను భావించి వారి ఫలితాలు విషయం కోసం కృషి చేయాలని అన్నారు. కొద్దిరోజుల్లో జరిగే తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం విషయానికి సంబంధించి అందరూ సన్నద్ధం కావాలని ఏ ఒక్కరు నిర్లక్ష్య వహించవద్దని ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయం భావం పాటించాలని సకాలంలో పాఠశాలకు చేరుకోవాలని చాలా చోట్ల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని అటువంటి అవకాశాలు లేకుండా సకాలంలో పాఠశాలకు వెళ్ళేటట్లు చూసుకోవాలని అన్నారు. ప్రతిరోజు తనిఖీలు ఉంటాయని ఏ ఒక్కరు నిర్లక్ష్యం ఉన్న క్షమించేది లేదని విద్యా బోధన విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు. నరేష్, వేమగిరి నూకరాజులు ఉన్నారు.

## విద్యార్థుల పరిపక్వతకు పౌర సేవలు ప్రత్యక్ష దర్శనం

మాకవరపాలెం, నవంబర్ 30, ప్రభాతవార్త




ప్రజలకు అందుతున్న వివిధ రంగాల సేవలను ప్రత్యక్షం దర్శనం చేయడం వలన విద్యార్థులకు పూర్తి అవగాహన ఉంటుందని గిడుతూరు హైస్కూల్ హెచ్ఎం రామారావు అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని గిడుతూరు జిల్లా పరిషత్ హైస్కూల్ చెందిన విద్యార్థులను మాకవర పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రత్యక్ష దర్శనం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నది, దీనివలన ప్రజలకు ఏమేరా ప్రయోజనం చేకూరుతుంది. వంటి విషయాలు ఆరోగ్య కేంద్రం సిబ్బంది విద్యార్థులకు తెలియజేశారు. వాంతులు విరోచనాలు డయేరియా వంటి వ్యాధులు ప్రబలినప్పుడు ఆరోగ్య కేంద్ర పరిధిలో అందించే సేవలు విద్యార్థులకు తెలియజేశారు. అదే విధంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగే విధానము ఆసుపత్రి సిబ్బంది విద్యార్థులకు తెలియజేశారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా బ్యాంకింగ్ సేవలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలకు ప్రజల డబ్బుకు బ్యాంకుల పూర్తి స్థాయిలో భద్రత కల్పించడమే కాకుండా వారికి అవసరమైన రుణాలు మంజూరు చేయడంలోనూ బ్యాంకింగ్ వ్యవస్థ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. డిపాజిట్ చెల్లింపు ప్రక్రియలో భాగంగా ప్రతి విషయము చాలా జాగ్రత్తగా జమ, చెల్లింపు జరుగుతుందని మేనేజర్ విద్యార్థులకు తెలియజేశారు. జమ, చెల్లింపులకే పరిమితం కాకుండా ప్రభుత్వ పథకాలైన పలు సంక్షేమ కార్యక్రమాలలో బ్యాంకులు ప్రజలకు పూర్తి స్థాయిలో సహకారం అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఇబ్బంది పాల్గొన్నారు.

## జగన్..ప్రజా సమస్యలు ఇపుడు గుర్తుకు వచ్చాయా...

అనకాపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త



ఐదు సంవత్సరాల పాటు ప్రజలను, ప్రజా సమస్యలు పట్టించుకోని జగన్ కు ప్రజా సమస్యలు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని శాసన మండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ అన్నారు. తన చుట్టూ కరుడుగట్టిన నేరస్తులు, దోపిడీదారులు, అవినీతిపరులు, హంతకులు, కుట్రదారులు, బ్రోకర్లు వంటి వారిని పెట్టుకుని ఐదు సంవత్సరాలు జగన్ తన పాలనలో రాష్ట్రాన్ని తమ సొంత జాగిరీలా వాడుకుని ప్రభుత్వ ధనాన్ని, ప్రభుత్వ భూములను, ప్రజల భూములను దోచుకున్నారని అన్నారు. 26 జిల్లాల్లో తమ అనుచరులుగా విజయసాయిరెడ్డి, అవినాష్ రెడ్డి, సజ్జల రామ కృష్ణారెడ్డి, అనిల్ యాదవ్, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అనంతబాబు, లేళ్ల అప్పిరెడ్డి, నందిగాం సురేష్, దువ్వాడ శ్రీనివాస్ వంటి కరుడుగట్టిన ఉగ్రవాదం మనస్తత్వం కలిగిన వాళ్ళందరినీ వెంట వేసుకొని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్‌పై దాడులు చేయించి భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. తన సోషల్ మీడియా ద్వారా వైసీపీ కార్యకర్తలను తాడేపల్లి ప్యాలెస్‌లో మూడో అంతస్తులో అసభ్యకరమైన పోస్టులను సోషల్ మీడియాలో జడ్జిల పైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, విజయమ్మ, షర్మిల, సునీతా, లపై సజ్జన భార్గవరెడ్డి ఆదేశాలతో ఫోటోలు మార్ఫింగ్ చేసి నీచమైన భాషతో సభ్య సమాజం తలదించుకునే విధంగా వర్రా రాఘవరెడ్డి, బోరుగడ్డ అనిల్ కుమార్, అవినాష్ రెడ్డి పిఎ, పోసాని కృష్ణమురళి, రామ్ గోపాల్ వర్మ, వీరందరూ చేత సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటే జగన్ రెడ్డి వారికి వత్తాసు పలుకుతున్నారని అన్నారు. కులాల కుంపటిలో కొడాలి నాని, పేర్ని నాని, రోజా, ముద్రగడ పద్మనాభరెడ్డి వారి సామాజిక వర్గాలపై నీచంగా మాట్లాడించారని, జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఎవరికి అందుబాటులో ఉండే వారు కాదని, ఇప్పుడు ప్రజలు, వైసీపీ కార్యకర్తలు, ప్రజాసమస్యలు గుర్తుకు వస్తున్నాయని, తాడేపల్లి ప్యాలెస్ వదిలి బయటకు రావడానికి కుంటు సాకులు చెప్పిన పెద్దమనిషి జనవరి నుంచి రాష్ట్ర పర్యటన చేస్తానని ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. అమరావతిలో ఇప్పటివరకు నిలిచిపోయిన పనులు డిసెంబర్ 15 నుండి ప్రారంభం కానున్నాయని, వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయం చేశారని, ఇప్పుడు వాటికి నిధులు మంజూరు చేసి ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశ నిర్దేశం చేసారని అన్నారు.

## పెన్షన్లు పంపిణీలో పాల్గొన్న బుద్ధ




అనకాపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాలు ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ ద్వారానే జీవనం సాగిస్తున్నారని మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతినెల రూ.4 వేలు చొప్పున ఇంటి వద్దనే తెల్లవారు ఆరు గంటలకే సచివాలయం సిబ్బంది, పార్టీ నాయకులతో కలిసి పెన్షన్ లబ్ధిదారులకు దగ్గర ఉండి పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారని నాగజగదీష్ అన్నారు. ఒకటవ తేదీ ఆదివారం వస్తే ఒకరోజు ముందుగానే గత నెలలో కూడా ఇవ్వడం జరిగిందని అలాగే డిసెంబర్ నెలలో కూడా ఒకటవ తేదీ ఆదివారం రావడంతో శనివారం ఉదయం 6 గంటల నుండి వర్షం పడుతున్న ఆగకుండా గొడుగులు పట్టుకుని లబ్ధిదారులు చేతికి 4000 అందజేశారని అన్నారు. కుప్పిలి జగన్, అయిత అప్పల నారాయణరావు, వానపల్లి త్రినాధ, కాండ్రేగుల జగదీశ్వరరావు, రోకళ్ళ తాతారావు, పండూరు సత్య నారాయణ, అంద్ర బాబురావు, అలంక వెంకటరావు, ఏనుగుల శ్రీను, అలంక వెంకటరావు పాల్గొన్నారు.

## హక్కులకు భంగం కలిగించవద్దు: ఎస్ఐ విభీషణరావు

నక్కపల్లి, నవంబరు30, ప్రభాతవార్త



భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఏ ఒక్కరు భంగం కలిగించవద్దని అలా కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్సై విభీషణరావు చెప్పారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రతి నెల చివరి రోజు నిర్వహించే ఈ కార్యక్రమం ఎస్.రాయవరం మండలం పెద్ద గుమ్ములూరు దళిత కాలనీ వద్ద ఏర్పాటు చేశారు. హక్కుల విషయమై ఏ విధంగా ప్రతి ఒక్కరు వ్యవహరించాలి అనేది పూర్తిస్థాయిలో వివరించారు. తహశీల్దార్‌తో పాటు సోషల్ వెల్ఫేర్ అధికారులు, మండల స్థాయి అధికారులు,ఉపాధ్యాయులు సింహాచలం తదితరులు ఉన్నారు.

## ఒక్క రోజు ముందే పింఛన్ల పంపిణీ...



గొలుగొండ నవంబర్, 30, ప్రభాతవార్త

ఒక్కరోజు ముందే పింఛన్ దారులకు రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ పంపిణీ చేపట్టామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఒకటవ తారీఖు ఆదివారం రావడంతో నవంబర్ 30 నే పింఛన్ సొమ్ము పంపిణీ జరుగుతుంది అన్నారు. ప్రభుత్వ చెత్త శుద్ధికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని అన్నారు. మండలంలో ఏటిగైరంపేటలో వర్షంలోనే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో రెండు, మూడు రోజులు పట్టే పింఛన్ల పంపిణీని చంద్రబాబు నాయుడు హయాంలో ఒకే రోజు పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే పింఛన్లను రూ. 4,000కు పెంచి సజావుగా పింఛన్ లబ్ధిదారుడి చేతికి ఇంటి వద్ద పంపిణీ చేసే విధానానికి శ్రీకారం చుట్టారని వివరించారు. పింఛన్ పొందేవారు వలసప్రాంతాలకు పంలనులకు వీళ్ళే వారికి మూడు నెలలకోసారి పింఛన్ తీసుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వ్యక్తి భర్త మరణించిన వెంటనే, మరుసటి నెల నుంచే అతని భార్యకు పింఛన్ అందేలా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఇలాంటి నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అనేది పార్టీ శ్రేణుల కర్తవ్యంగా భావించాలని సూచించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన 150 రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 60 కోట్లు మంజూరు చేయించామని అయ్యన్నపాత్రుడు తెలిపారు. గ్రామాల్లో సిమెంటు రోడ్లుగా మార్పు, చెరువుల అభివృద్ధి, కాలువల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని గ్రామ నాయకులకు తెలియజేశారు. ఈ ఏడాది మొత్తం సిసి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతని, మరుసటి ఏడాది చెరువుల అభివృద్ధి, పథకాలలో నిర్మాణం ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇందుకు తగిన గ్రామాల నుండి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అయ్యన్న కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వివి రమణ, తహశీల్దార్ శ్రీనివాసరావు, సర్పంచ్ బిడిజాన రామకృష్ణ, ఎంపీటీసీ చింతల సూర్యకాంతం, మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, జనసేన ఇన్చార్జ్ రాజాన సూర్యచంద్ర, సర్పంచులు కొల్లు సత్యనారాయణ, కొల్లు రాంబాబు, మాజీ ఎంపిటిసి సత్యవతి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ నల్లబెల్లి స్వామి,అధికారులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు
## ఘన సత్కారం

విశాఖపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త

మత్స్యకారుల సమస్యలపై ఇటీవల అసెంబ్లీ లో గళం విప్పి, మత్స్యకారులకు అండగా ఉంటూ , ప్రజా సేవ చేస్తున్న సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారిని ఆంధ్రప్రదేశ్ మేకనైజ్డ్ ఫిషింగ్ ఆపరేటర్ల అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఫిషింగ్ హార్బర్ లో వున్న వివిధ సంఘాల పెద్దలు, పాలక వర్గ సభ్యులు గజమాలలు, బొకే లు అందజేశారు. గత పాలకులు ఎన్నడూ మత్స్యకారుల సమస్యల గురించి అసెంబ్లీలో మాట్లాడలేదని, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మత్స్యకారుల పాలిట దైవంగా అనేకమంది వక్తలు అభివర్ణించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఫిషింగ్ ఆర్బర్ మరింత అభివృద్ధి చేసి, మత్స్యకారులకు ఎలాంటి సమస్యలు లేకుండా, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఎవరికైనా ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, మరిన్ని హామీలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఫ్లోర్ లేడర్ శ్రీమతి వసంత లక్ష్మి జీకే, అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణరావు గారు పాలకవర్గ పాలకవర్గం గౌరవ అధ్యక్షులు అప్పారావు గారు, మరియు కమిటీ సభ్యులు నర్సింగ్ రావు గారు, కూటమి శ్రేణులు రవి, చిన్న, తాతాజీ, సిఎం రమణ, రమేష్, జేడీ లక్షణ రావు, పాల్గొన్నారు....

## పెన్షన్లు పంపిణీ చేసిన గంటా

మధురవాడ, నవంబర్, 30, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం పేదల పక్షాన నిలబడే ప్రభుత్వమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 6 వ వార్డులోని రిక్షా కాలనీలో, ఎల్.వి.పాలెంలలో శనివారం ఆయన పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే పెన్షన్లు ఇవ్వలేరని వైసీపీ దుష్ప్రచారం చేసిందన్నారు. వాళ్ల నోర్లు మూయించేలా ప్రతి నెల 1:వ తేదీనే పెన్షన్లు అందిస్తున్నామని, ఈసారి ఆదివారం రావడంతో ఒక రోజు ముందుగానే ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఫణి రామ్, కూటమి నాయకులు దాసరి శ్రీనివాస్, పి.నాగేశ్వరరావు, మొల్లి లక్ష్మణరావు, అప్పలరాజు, ఆనంద్ బాబు, నాగోతి సత్యనారాయణ, బోయి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పోలిపల్లి వద్ద రోడ్డు ప్రమాదం
# నలుగురు మృతి

**కారు టైరు పేలి బోల్తా కొట్టడంతో ఢీ కొట్టిన లారీ**

**విశాఖలో బ్యాంకు ఎగ్జామ్ రాసేందుకు వెళ్తుండగా ప్రమాదం**

**మృతుల్లో ఇద్దరు భార్యాభర్తలు**

**మృతులంతా శ్రీకాకుళం టౌన్‌కు చెందినవారే..**

విశాఖపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త



భోగాపురం జాతీయ రహదారిపై పోలిపల్లి వద్ద కారు బోల్తా పడిన సంఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా శ్రీకాకుళం టౌన్ కి చెందిన వారిగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీకాకుళం నుంచి విశాఖ వెళ్తుండగా పోలిపల్లి సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద కారు అదుపు తప్పింది. అదుపుతప్పిన కారు విశాఖ నుంచి శ్రీకాకుళం వెళ్లే రహదారి పైకి రావడంతో ఎదురుగా వస్తున్న లారీ బలంగా ఢీ కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఒక మహిళతో పాటు నలుగురు అక్కడకక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి వెంటనే పోలీసులు చేరుకొని కారులో చిక్కుకున్న మృతదేహాలను వెలికి తీశారు. పోలీసుల అందించిన వివరాలు ప్రకారం శ్రీకాకుళం టౌన్ కి చెందిన గవిడి కౌశిక్, వడ్డే అభినవ్, వడ్డే మణిమాల, డ్రైవర్ జేయస్ మృతి చెందారు. ఇందులో వడ్డే అభినవ్ , మణిమాల భార్యాభర్తలు కాగా కౌశిక్, అభినవ్ స్నేహితులు. విశాఖపట్నం లో జరిగే ఐబీపీఎస్ బ్యాంక్ మెయిన్ ఎగ్జామ్ కోసం స్నేహితుడు కౌశిక్ కారులో బయలుదేరారు. ఇంతలో పోలిపల్లి వద్దకు వచ్చేసరికి టైరు పేలడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. కౌశిక్ బంగారం షాపు నిర్వహిస్తుండగా, అభినవ్ ల్యాబ్ ను శ్రీకాకుళం పట్టణంలో నిర్వహిస్తున్నారు. మృతి చెందిన భార్యాభర్తలకు కుమారుడు ఉండగా కౌశిక్ కు వివాహం జరిగింది. సిఐ ప్రభాకర్, ఎస్సైలు పాపారావు, సూర్య కుమారి సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కూటమి ప్రభుత్వం

### ఇంటి తలుపు తట్టి పింఛన్లు పంపిణీ : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆనందపురం, నవంబర్, 30, ప్రభాతవార్త



ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్పకుండా ప్రతి నెల పింఛన్ మొత్తాలను అందిస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆయన శనివారం ఆనందపురం మండలంలోని లొడగలవానిపాలెంలో పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రూ. 3వేలు పింఛన్ ను రూ. 4 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్యానిదేనని చెప్పారు. హామీ ఇచ్చిన మేరకు పెంచిన వెయ్యి రూపాయలతో కలిపి రూ. 4 వేలను ప్రతి నెల సచివాలయ అధికారులతో ఇంటింటికి అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు జరపడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లను అందజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తొందరలోనే దరఖాస్తులు కూడా స్వీకరిస్తారని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు ఈ మేరకు పార్టీని గ్రామాలలో బలోపేతం చేసి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పై విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా ప్రధానమంత్రి మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి. జానకి, జడ్పిటిసి మాజీ సభ్యురాలు బమ్మిడి ఉమ, మాజీ సర్పంచ్ బమ్మిది సూర్యనారాయణ, సర్పంచ్ లొడగల రమణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు లొడగల వెంకట రావు, నాయకులు బిఆర్ బి నాయుడు, తాత్రాజు అప్పారావు, కొట్యాడ రెడ్డి బాబు, మీసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డు కళానగర్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



మధురవాడ, నవంబర్, 30, ప్రభాతవార్త

భీమిలి నియెఆజకవర్గం జోన్ 2 మధురవాడ 7వ వార్డు కళానగర్ గ్రామం లో కూటమి ప్రభుత్వం భీమిలి నియెఆజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు , 7వ వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ , వార్డ అధ్యక్షులు పిల్ల నర్సింగ్ రావు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న సచివాలయం సిబ్బంది తో టిఎన్టియుసి రాష్ట్రా ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ కళానగర్‌గ్రామంలో ఇంటింటికి వెల్లి పెన్షన్‌దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ అందించడం జరిగింది.

## విశాఖ వేలీ స్కూల్‌లో క్యాచ్‌దెమ్‌యంగ్ ప్రాజెక్టు ప్రారంభం

విశాఖపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త



విద్యార్థులలో వ్యర్థ పదార్థాల నుంచి సంపద సృష్టించడాన్నికి కృషి చస్తున్న అంతర్జాతీయ సంస్థ ఐకాన్ ఫౌండేషన్ గీతం స్కూల్‌ఆఫ్ బిజినెస్ తో కలిసి స్థానిక విశాఖ వేలీ పాఠశాలలో క్యాచ్‌దెమ్‌యంగ్ జీరోవేస్ట అండ్ సర్కులర్ ఎకానమిఇన్ క్యాంపస్ ప్రాజెక్టు ను శనివారం ప్రారంభించారు. ఐకాన్ ఫౌండేసన్ వ్యవస్థాపకడు ప్రొఫెసర్ సాదనకుమార్ ఫెుఅస్ మాట్లాడుతూ దేశంలో 152పాఠశాలలో రెండు లక్షల మంది విద్యార్థులు ఈ ప్రాజెక్ట్ లో ఇప్పటి వరకు భాగస్వాములు అయ్యారని తెలిపారు. విశాఖ వేలీ స్కూల్‌లో ప్రాజెక్టు లో ఇప్పటి వరకు భాగస్వాములు అయ్యారని తెలిపారు. విశాఖ వేలీ స్కూల్ లో ప్రాజెక్టు ద్వారా నగంరలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పాఠశాల ఆవరణలో మూగు రకాల డస్టబిన్ ల ఏర్పాటు ద్వారా వ్యర్థాలను సేకరించి వాటిని తిరిగి ఉపయుక్తమైన వస్తువుల తయారీకి ఏ విధంగా ఉపయెఆగించడచ్చో అవగాహన కల్పిస్తామన్నారు. ఈశాన్య రాష్ట్రాలలో ఈ ప్రాజెక్టు విజయవంతం అయిందని ఆయన పేర్కొన్నారు. కాగా శనివారం పాఠశాల ఆవరణలో ప్రారంభం అయిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డా. ఈశ్వరీ ప్రభాకర్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. వ్యర్థాల నివారణ విద్యార్థులలో అవగాహన కు కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



విశాఖపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శనివారం దక్షిణ నియెఆజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా పింఛన్లు అందజేశారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఏపీడీ పద్మ, స్థానిక నియెఆజకవర్గం కూటమి నేతలు పాల్గొన్నారు.

## కేబుల్ స్టార్ సీజన్ 3 విజేతలను ప్రకటించిన ఆర్ఆర్ కేబుల్

విశాఖపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త



ప్రముఖ కన్స్యూమర్, ఎలక్ట్రికల్, వైర్, కేబుల్ తయారీదారు ఆర్ఆర్ కేబెల్, విశాఖలో తన కేబెల్‌స్టార్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ విజేతలకు వెల్లడిరచింది. నగరంలోని వీఐపీ రోడ్డు దరి మంత్రి హెూటల్ లో శనివారం జరగిన కార్యక్రమంలో ఆర్ఆర్ గ్లోబల్ డ్కెరెక్టర్ కీర్తి కాబ్రా విజేతలను ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ ఈస్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ఈసంవత్సరం 10వ తరగతి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసిన ఎలక్ట్రీషియన్ పిల్లల కోసం రూపొందించబడిరదన్నారు. ఈకార్యక్రమం ద్వారా ప్రతి సంవత్సరం రూ. 1కోటి కంటే ఎక్కువ నిధులను ప్రతిభావంతుల్కెన విద్యార్థుల ఉన్నత విద్యను ప్రనోత్సహించడానిక మద్దతుగా కేటాయించినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు ఒక్కొక్కరికి రూ. 10వేలు చొప్పున వ్యక్తిగత స్కాలర్‌సిఫ్ లను అందుకోవడానికి 3వేల మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. కంపెనీ ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ రెండు సీజన్ లను విజయవంతంగా అమలు చేసిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు వేయి మంది స్కాలర్‌షిప్ విజేతలలో 54మంది ఏపీ రాష్ట్రానికి చెందిన వారని చెప్పారు ఈకార్యక్రమంలో స్కాలర్‌షిప్ విజేతలు వారి తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ పెన్షన్ పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం
## జాప్యం లేకుండా తగు చర్యలు తీసుకోవాలి

అగనంపూడి, నవంబర్, 30, ప్రభాతవార్త

అగనంపూడి డిసిడబ్ల్యూసిలో అగనంపూడి పదవి విరమణ చేసిన స్టీల్ ఎంప్లాయిస్ సమావేశం జరిగింది. బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని ఈపీఎస్ 95కమిటీ ఎన్నో ఏళ్ళ నుంచి పోరాటం చేస్తున్నప్పటికి కేంద్ర స్పందించడం లేదని డిసెంబర్‌లో జరిగే సమావేశంలో అయినా రూ. 7500 పెన్షన్ ఇవ్వడానికి అంగీకరించాలని కోరారు. హైయ్యర్‌పెన్షన్ కి చాలమంది అమౌంట్ కట్టినప్పటికీ ఈపీఎస్ బోర్డు ఒక నిర్ధిష్టమైన నిర్ణయం తీసుకొని చెప్పటం లేదని దానివల్ల పెన్షనర్స్ చాలా ఆందోళన చెపుతున్నారని అన్నారు. మెడికల్ ఇన్సూరెన్స విడాల్కి 2025 సంవత్సరం మార్చి 31తేదీ లోపు భార్యాభర్తలకు 2వేలు 600వందల రూపాయలు డబ్బులు కట్టాలని చెప్పారు. అగనంపూడి రిట్కెర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ గుదే సుశీల గజేంద్రర్ సభ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాయన సన్నాసిరావు, డొక్కా రమేష్ బీవీ సుబ్బారావు ఎం మస్తానరెడ్డి, పెన్షనర్స్ పాల్గొన్నారు.

## సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో మహాకవి గురుజాడ అప్పారావు వర్ధంతి

మధురవాడ, నవంబర్, 30, ప్రభాతవార్త



ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల నందు సాహితీ స్రవంఇ ఆధ్వర్యంలో తెలుగు భాష మహాకవి గురుజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్ర , గేయ రచనలపై వక్తృత్వ పోటీలు నిర్వహించడం అయినది. ఈ పోటీలలో విజేతలుగా ఆర్ రాము, పి దుర్గాప్రసాద్, సిహెచ్ తన్వీర్ జి అమృత, ఎన్ సాగర్ కుమారులు నిలిచారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీరమణ, సాహితీ స్రవంతి అధ్యక్షులు పెంటకోట రామారావు, సభ్యులు సిహెచ్ సుమిత్ర పి భానుమూర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 16 నుంచి అల్లిపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సావాలు



విశాఖపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త

అల్లిపురం, వెంకటశ్వరమెట్ట పై వేంచేసియున్న శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో డిసెంబర్ 16నుంచి జనవరి 13వ తేదీ వరకు ధనుర్మాసోత్సవాలు ఘనంగా జరుగుతాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి వి రమాబాయి తెలిపారు. దనుర్మాసం సందర్భంగా స్వామి వారికి ప్రతిరోజు సుప్రభాత సేవ ఆరాదన, ధనుర్మాస అర్చనలు తిరుప్పావై వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. డిసెంబర్ 16వ తేదీ ఉదయం 4గంటలకు సప్రభాత సేవతో కార్యక్రమాలు మెుదలవుతాయని ఈసందర్భంగా నెలగంట పెడతారని చెప్పారు. ఆరోజు ఉదయం ధనుర్మాస పూజ జరుగుతుందని అన్నారు. ఉదయం 11.30గంటలకు కవాట బందనం దర్శనాలు నిలిపివేస్తారని సాయంత్రం ఐదు గంటల నుంచి ఆరాదన మంగళశాసన తీర్థ ప్రసాద వితరణ రాత్రి 8గంటలకు ఏకాంత సేవ ఉంటుందన్నారు. జనవరి 10, 11తేదీల్లో వైకుంఠ ఏకాదశి ఉత్తరద్వారా దర్శనం 12న నీరాటోత్సవం 13న మకరసంక్రామణ పుణ్యకాలం సంక్రాంతి పండుగ 15న కనుమపండుగ 16న ముక్కనుమ పండుగ పరస మహెూత్సవం ఘనంగా జరుగుతుందని పేర్కొన్నారు. 19న అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని జివి రామబాయి కోరారు.

## గంజాయిపై ఉక్కు పాదం మోపుతాం : ఏసిపి ఈస్ట్ లక్ష్మణ మూర్తి

విశాఖపట్నం, నవంబర్, 30, ప్రభాతవార్త



రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 20 కేజీలు గంజాయిని పట్టుకున్నాం అని ఏసిపి ఈస్ట్ లక్ష్మణ మూర్తి తెలిపారు. శనివారం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఅల్లూరి జిల్లా నుంచి తమిళనాడు గంజాయి తరలింపు కోసం ప్రయత్నిస్తున్న ఐదుగురు సభ్యులు ముఠాను పట్టుకున్నాం అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 20 కేజీల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. వీరు అల్లూరి జిల్లా జిమాడుగుల నుండి చెన్నై తరలింపు కోసం విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర సమీపంలో ట్రాన్స్ పోర్టు కు గంజా ను అప్పగిస్తుండగా అక్క సమాచారంతో కాపుకాశి అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్దనుండి 2 సంచుల్లో 8 ప్యాకెట్లు గంజాతో పాటు రెండు మొబైల్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఐదుగురు నిందితులను కోర్ట్ లో ప్రవేశపెడతామని . తెలియజేశారుగంజా నివారణకు నిఘా పెంచాం అని ఎవరు కూడా గంజాయి రవాణా చేసేందుకు ప్రయత్నాలు చేయవద్దని పట్టుపడితే వారికి తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. యువత కూడా గంజాయి పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు.

## వైద్యఆరోగ్యశాఖ నేషనల్ హెల్త్ మిషన్
## కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ నూతన కార్యవర్గం ఎన్నిక



మధురవాడ, నవంబర్, 30, ప్రభాతవార్త

విశాఖ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. పోరాడి ఉద్యోగాల హక్కులు సాదన కోసమే నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ , అవుట్సోర్సింగ్ విశాఖ జిల్లా ఎన్‌హెచ్‌ఎం జేఏసీ, జి శశిభూషణ్‌రావు, అధ్యక్షులు, ఆర్ సురేష్ ఆఫీసర్ రీజనల్ ఐ హాస్పిటల్ , వి వీరబ్రహ్మం జనరల్ సెక్రటరీ మధురవాడ టీడీ యూనిట్ , కేసిహెచ్ నాగరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ , ఎంవివి గోపినాథ్ ల్యాబ్ టెక్నీషియన్ (ట్రాజరర్) ఎన్ మెఆహన్‌రావు వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోబడిరది.






## సంఘం శరణం గచ్ఛామి.. నాటికకు విశేష స్పందన..



చింతపల్లి నవంబర్ 30, ప్రభాతవార్త:

చింతపల్లి డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో హైదరా బాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే శుక్రవారం ప్రదర్శించిన సంఘం శరణం గచ్ఛామి నాటిక విశేష స్పందనగా ఆకట్టుకుంది. ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, అందరివాడైన బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయం, లక్ష్యాలగురించి కళాశాల విద్యార్థులకు,ప్రజలలో స్ఫూర్తి, చైతన్యం కల్పించేలా ఈ నాటికను ప్రదర్శించారు. నాటిక ప్రారంభానికి ముందు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి,డాక్టరు జగత్ రాయ్, శ్రీనివాస్,ముర్ల వెంకటరమణ (అఖిల భారత గిరిజన ఉద్యోగ సంఘం), అంబేద్కర్ వాదులు సోమేశ్ కుమార్,దుక్కెర ప్రభాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి నాటికను ప్రారంభించారు. అనంతరం ఈ నాటిక ప్రాజెక్టు డైరెక్టర్ టీం మెంబరు మాట్లాడుతూ2016 ఏప్రిల్ 14న డా.బి.ఆర్అంబేద్కర్ 125వ జయంతి ఉత్సవాల పురస్కరించుకొని నేటి తరానికి పరిచయం చేసే సంకల్పంతోఅభ్యుదయఆర్ట్స్ అకాడమీ సంఘంశరణం గచ్ఛామి'అనేనాటికను 50లక్షలవ్యయంతో రూపొందించడం జరిగిందని చెప్పారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో, ఇతర రాష్ట్రాలలోతెలుగు,హిందీ భాషలో ఇప్పటివరకు 703ప్రదర్శనలు నిర్వహించ మన్నారు. అన్ని ప్రాంతాలలో దీనికి ప్రజల విశేషంగా ఆదరి స్తున్నారని వెల్లడించారు. అంబేద్కర్ను అంతటి వాడిని చేసింది విద్య. కనుక ఎన్ని ఆటంకాలు పరిచిన విద్యార్థులు చదువులో రాణించాలని విద్యార్థులకు సూచించారు. నాటిక అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆనాడు అంబేద్కర్ జీవిత సన్నివేశాలను అద్భుతంగా కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించిన కళాకారులను అభినందిస్తూ ఆ బృందానికి సన్మానం చేశారు. సాంస్కృతిక చైతన్య కార్యక్రమంలో భాగంగా మా కళాశాల ప్రాంగణం వేదికగా మరియు చింతపల్లి గడ్డలో నిర్వహించడమే చరిత్రలో నిలిచిపోయే ఘటన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థి విద్యార్థులు, అంబేద్కర్ వాదులు చింతపల్లి పరిసర ప్రాంతాలు ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## తుఫాన్‌తో రైతులు గుబులు

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 30ప్రభాతవార్త



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం, పెంగల్ తుపాను ప్రభావంతో మండలంలోని కొన్నిచోట్ల చిరు జల్లులు పడగా మరికొన్ని ప్రాంతాల్లో ఆకాశమంత మేఘ మేఘమృతమై కారు మబ్బులే ఉండడంతో గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు. మారుమూల కొని గ్రామాల్లో వరి పంటలను కాపాడుకునేందుకు టార్పాలిన్ కప్పారు. కోత కోసిన వరి పంటలను కాపాడుకునేందుకు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుపానుతో వర్షాలు గిరిజన రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మండల వ్యాప్తంగా ఇప్పటికే 40 శాతం ఖరీఫ్ వరి పంట కోతలు పూర్తయ్యాయి. మరికొన్ని వ్యవసాయ భూముల్లోనే పంటలు కోతలకు సిద్ధంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో భారీ వర్షాలు కురిస్తే పంట నష్టం తీవ్రంగా ఉంటుందని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలను ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో గిరిజన రైతులు పంటలను కాపాడుకునేందుకు నాన్న కష్టాలు పడుతున్నారు.

## పర్యాటక ప్రాంతంలో సందడి చేసిన పర్యాటకులు

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రాలైన చాపరాయి, అంజోడ సిల్క్ ఫారం ప్రాంతాల్లో శనివారం తుఫాన్‌కు కూడా లెక్కచేయకుండా మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలు పర్యటకులు తరలివచ్చారు. ఈ ప్రాంతాల్లో ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ కుటుంబ సమేతంగా ఎంతో సందడి చేశారు. అరకు పాడేరు ప్రధాన జాతీయ రహదారి ఇరు వైపుల్లో ఉన్న పూల తోటల్లో ఫోటోలు తీసుకుంటూ సందడి చేశారు. సపరే జలపాతం వద్ద కుటుంబ సమేతంగా స్నానాలు చేస్తూ ఉల్లాసంగా గడపారు. ఇక్కడ విక్రయాలు చేస్తున్న బ్యాంబు చికెన్, కవపుల్లలు కొనుగోలు చేసుకుని ఎంతో సరదాగా వాటిని తిన్నారు. ఏదేమైనా ఇక్కడ వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులకు మంచి ఆదాయం వస్తుందని పలువురు చిరు వ్యాపారలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆయుర్వేద వైద్యులు జమల్‌ఖాన్ ఆపద్భాందవుడు



వి.ఆర్.పురం, నవంబర్ 30, ప్రభాతవార్త

కులము, మతము అనే తారతమ్యభేదం లేకుండా, ఆపదలో ఉన్న ప్రతీ పేద కుటుంభాలకు తానున్నానంటు ఆపన్నహస్తం అందిస్తున్న జమాల్ ఖాన్, నిరుపేద కుటుంభాలకు ఆపద్భాంధవుడని, పెద్దమట్టపల్లి క్రిష్టియన్ చర్చి నిర్వాహకులు బ్రదర్ ముల్లగాల వెంకటరమణ అన్నారు. వి.ఆర్.పురం పాత నాగార్జున గ్రామీణ బ్యాంక్ ప్రాంతానికి చెందిన పాటిల.అంజనాదేవి అనారోగ్యంతో వృద్ధాప్యంతో మరణించారు. బాధిత కుటుంబం గురించి తెలుసుకున్న చింతూరు ఆఫీన్ ఆయుర్వేద వైద్యశాల వైద్యులు జమాల్ ఖాన్, ట్రస్ట్ సభ్యుల చేత మృతురాలి కుమారు వెంకటరమణకు సహాయంగా రూ.5.వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడారు. జె.కె.సి.టి ట్రస్ట్ సేవలను కొనియాడారు. జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, ముత్యాల రామారావు, సయ్యద్ సర్వరాజ్, ముత్యాల జలబాబు, ముత్యాల సిద్దు (సిద్దార్థ), ముత్యాల.శేఖర్, శంకర్ పాల్గొన్నారు.

## మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ డే

కొయ్యూరు, నవంబర్ 30, ప్రభాతవార్త



డిసెంబర్ 1ఎయిడ్స్ డే సందర్భంగా రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల మర్రిపాలెంలో కళాశాల కమిషనరేట్ ఆఫ్ కాలేజియేటు ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుధ అధ్యక్షతన క్లబ్ కోఆర్డినేటర్ పి.మంగమ్మ పర్యవేక్షణలో డిబేట్ కాంపిటీషన్, పోస్టర్ మేకింగ్, ఫ్యాక్ట్స్ ఉమెన్ చైన్ ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు. అధ్యాపక బృందం డాక్టర్ వికేటి మహలక్ష్మి, డాక్టర్ కృష్ణ, కుమారి, డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ రాజుబాబు, డాక్టర్ శ్రీనివాస్ రావు, డాక్టర్ పుష్ప, శేఖర్,వెంకటరమణ, భువనేశ్వరి, రమణమ్మ, సీతామహాలక్ష్మి, సౌమిత్రి వసంత,అనిత తదితరులు కార్యక్రమంలో ఎయిడ్స్ మహమ్మారి ప్రబలే అవకాశాలు, నిరోధించే మార్గాలపై క్షుణ్ణంగా వివరించారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



పాడేరు,నవంబర్30,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.వి.చిట్టిబాబు మాట్లాడుతూ1980వ కాలంలో వచ్చిన 'హెచ్ఐవి/ ఎయిడ్స్ ఇప్పటికీ మందు లేదు. కాకపోతే కొన్ని రకాల మందులతో ఈ వ్యాధిని కంట్రోల్ చెయ్యగలుగుతున్నారని, పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కావట్లేదన్నారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హేమలత మాట్లాడుతూ ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పార్వతమ్మ విద్యార్థులకు ఎయిడ్స్ మీద అవగాహన కల్పించారు. డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డా. టి.ఎస్ .రసూల్ మాట్లాడుతూ హెచ్ ఐ వి రోగుల పట్ల వివక్షత చూపకూడదని విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు. అర్.ఆర్.సి కోఆర్డినేటర్ డా.మోడర్ మాట్లాడుతూ హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ హెచ్ వి రక్షణ లేకుండా సెక్స్‌లో పాల్గొనడం, హెచ్ఐవి ఉన్నవారికి వాడిన సూదులు, సిరంజిలను ఇతరులకు వాడడం, హెచ్ఐవి సోకినవారి రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా హెచ్ఐవి సోకుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వక్తృత్వం, వ్యాసరచన, రంగోలి, ఫేస్ పెయింటింగ్, పోస్టర్ ప్రెజెంటేషన్, రీల్ మేకింగ్, స్లోగన్ రైటింగ్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. అనంతరం మెడికల్ కాలేజీ విద్యార్థుల ద్వారా ఎయిడ్స్ మీద అవగాహన కల్పించారు.వివరిగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, మెడికల్ కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు కలిసి మానవహారం మరియు ర్యాలీ ద్వారా పాడేరులో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, మెడికల్ కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరు రోడ్డు విస్తరణకు వర్తకులు సంసిద్ధంగా ఉన్నాం : పాడేరు వర్తక సంఘం స్పష్టీకరణ

పాడేరు,నవంబర్30, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ప్రధాన రహదారి విస్తరణ భాగంలో పాడేరు ప్రధాన రహదారికి ఇరు వైపులా ఉన్న వ్యాపార సముదాయాలు, గృహములను రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వం నిర్ణయించిన రోడ్డు విస్తరణ నిర్ణయం మేరకు తొలగించి విస్తరించడంలో భాగంగా రహదారిని అభివృద్ధి చేయుటకు వర్తక సంఘం అడ్డు కుంటుందనే అపోహలు వస్తున్న నేపథ్యంలో మా వర్తక సంఘం అందరూ పట్టణ అభివృద్ధిలో భాగంగా రహదారి విస్తరణకు వర్తకులు ఏ విధమైనటువంటి అడ్డంకులు కల్పించటం లేదని పాడేరు వర్తక సంఘం అధ్యక్షులు ఇమ్మిడిశెట్టి అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. రోడ్డు విస్తరణకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మా భవనాలను, షాపులను తొలగించుకోవడానికి వర్తకులు సంసిద్ధంగా ఉన్నామని వర్తక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమణలు జరిగితే చర్యలు తప్పవు..



పాడేరు,నవంబరు30,ప్రభాతవార్త

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం జరిగితే ఉపేక్షించేదిలేదని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ హెచ్చరించారు. ప్రధాన రహదారుల కిరువైపుల ఆక్రమణలు జరిగితే వి.ఆర్.ఓలపై చర్యలు తీసుకుంటామన్నారు. రహదారులు భవనాల శాఖకు చెందిన భూములు, బంజరు భూములు, గ్రామ కంఠం భూములు దురాక్రమణ జరగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే నని అన్నారు. శనివారం ఆయన కార్యాలయం నుండి ఐటిడి ఏ పి. ఓలు, సబ్కలెక్టర్లు, తాహశీల్దారులు, ఎంపిడి ఓలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరంబోకు స్థలాలు ఆక్రమణలు జరిగితే రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల వారీగా ప్రభుత్వ భూములను ఆడిట్ చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఆక్రమణలపై సమగ్రమైన సర్వే చేసి సర్వే నెంబర్లు గుర్తించాలని అన్నారు. డిసెంబరు నెలాఖరు నాటికి ల్యాండ్ ఆడిట్ పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పాడేరు మండల కేంద్రంలో ఆక్రమణలు తొలగించాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహం పరిసరాల్లో ఉన్న ఆక్రమణలు తొలగించి చిరువ్యాపారులను రైతు బజారుకు తరలించాలని ఆదేశించారు. ఆక్రమణలు జరిగితే వి. ఆర్. ఓను సస్పెండ్ చేస్తామన్నారు. వారపు సంతల్లో ప్రభుత్వ భూములను గుర్తించి షెడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. షెడ్ల నిర్మాణానికి గ్రామ సభ తీర్మానం చేయాలని, గ్రామ సభలో గిరిజన వ్యాపారులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.వారపు సంతలో వ్యాపారాలు చేస్తున్న గిరిజనులు, గిరిజనేతరులను గుర్తించాలని అన్నారు. చింతూరు, రంప చోడవరం డివిజన్లలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేయడానికి అనువైన భూములను గుర్తించి ప్రతిపాదించాలని పేర్కొన్నారు. రంపచోడవరం రెసిడెన్సియల్ స్కూలు సమీపంలో ఉన్న భూమిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. డిసెంబరు 3,4 తేదీలలో వి.ఆర్.ఓలు, ఆర్. ఐలకు రెవెన్యూ చట్టాలపై శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, పాడేరు, రంపచోడవరం సబ్ కలెక్టర్లు సౌర్యమన్ పటేల్, కల్పశ్రీ, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, 22 మండలాల రెవెన్యూ అధికారులు, ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లతో భరోసా

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న పింఛన్లతో భరోసా నిలుస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని డుంబ్రిగుడ, సంతవలస గ్రామాల్లో అధికారులతో కలిసి ఇంటింటికెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. నెలకు ముందుగానే ఇంటింటికెళ్లి పింఛన్లను అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన మాటను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారని, కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా చేరి అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చుకోవాలని ఆయన కోరారు. గుంటసీమ పంచాయతీ కేంద్రంలో జరిగిన పింఛన్ల పంపిణీలో సంబంధిత అధికారులు ఒకేచోట పింఛన్దారులను కూర్చోబెట్టి పంపిణీ చేయడంపై తెదేపా నాయకులు అసహనం వ్యక్తం చేశారు. అరకు పార్లమెంట్ టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం వాగుపై వంతెన నిర్మాణ పనులకు పరిశోధన ప్రారంభం



వి.ఆర్.పురం, నవంబర్ 30, ప్రభాతవార్త

వి.ఆర్.పురం, చింతూరు రెండు మండలాల నడుమ అన్నవరం గ్రామం వద్ద ఆల్లివాగుపై వంతెన నిర్మాణ పనులకు సంభందించి, పరిశోధన పనులు ప్రారంభమయ్యాయి. శనివారం వాగు వద్ద ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనియర్ మురళీ, అసిస్టెంట్ ఇంజనియర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో, గుత్తేదారు వాగు వద్ద డ్రిల్ వేసి, సాయిల్ టెస్ట్ నిర్వహించారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు రూ.4.కోట్ల రూపాయల అంచనా వేయంతో త్వరలో వంతెన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. సంభందిత వాగు పై 40.ఏళ్ళ క్రితం నిర్మించిన లోలెవల్ చప్ట, గత 5.ఏళ్ళ క్రితం గోదావరి నది వరదలకు కూలిపోయిన విషయం తెలిసిందే. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్మాణం జరగాల్సిన ఈ వంతెన, పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. ఫలితంగా గడిచిన 5.ఏళ్ళుగా చింతూరు, వి.ఆర్.పురం రెండు మండలాల నడుమ గల 35. కీ.మి ఆర్.అండ్.బి రహదారి ఆర్.టి.సి బస్సుల రాకపోకలకు నోచుకోలేదు. ఫలితంగా సుమారు 50.గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నవరం వంతెన నిర్మాణంపై దృష్టి సారించించారు. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యాదర్శి బురక కన్నారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యాదర్శి సవలం రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, మాజీ మండల అధ్యక్షులు గొంది చంద్రయ్య, బేరి వెంకన్న వాగు వద్ద పనులను పరిశీలించారు.

## మండలంలో యుద్ధ ప్రాతిపదికన పెన్షన్ సొమ్ము పంపిణీ

కొయ్యూరు, నవంబర్ 30, ప్రభాతవార్త



శనివారం మండలంలో మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జోరుగా భలే హుషారుగా సాగింది. తెల్లారు జాము నుండి మండలంలోని 23 గ్రామ సచివాలయాల పరిధిలో స్థానిక సచివాలయాల సిబ్బంది ఎంపీడీవో ఎస్.కె.వి ప్రసాద్ నేతృత్వంలో పింఛన్ల పంపిణీని యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. కొన్ని పంచాయితీలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. కాగా 7594 మంది వితంతు, వృద్ధాప్య, వికలాంగు పెన్షన్ దారులకు రూ.3,14,55,500ల పెన్షన్ సొమ్ము పంపిణీ చేస్తున్నట్టు కొయ్యూరు ఎంపీడీవో ఎస్.కె.వి ప్రసాద్ తెలిపారు. డిసెంబర్ నెలకు సంబంధించిన ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను, డిసెంబరు 1వ తేదీ ఆదివారం కావడంతోనే ముందుగా శనివారం పంపిణీ చేసినట్టు ఎంపీడీవో ఎస్.కె.వి ప్రసాద్ వివరించారు.

## ముందస్తు పింఛన్లు పంపిణీ ఘనత సీఎం చంద్రబాబుకే దక్కింది..



పాడేరు,నవంబర్ 30,ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 1 తేదీ ఆదివారం కావడంతో శనివారం 30వ తేదీకి ముందస్తుగా ఇవ్వమని చెప్పినటువంటి ఘనత నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు పేర్కొన్నారు. సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ఈవోపీఆర్డి రమేష్ చేతుల మీదుగా పాడేరులో పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు.

## పలాసి క్రిష్ణారావు ఘనంగా వీడ్కోలు సన్మానం

పాడేరు, నవంబర్30, ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ ఉపాద్యాయ సంఘం రాష్ట్ర నాయకులు, ఉపాధ్యాయులు పలాసి క్రిష్ణారావు పదవీ విరమణ సందర్భంగా వీడ్కోలు సన్మాన సభను ఏర్పాటు చేసారు. ఈ వేడుకల్లో పాడేరు ఎమ్మెల్యే. మత్స్యరాస విశ్వేశ్వర రాజు, ఎమ్మెల్సీ డా.కుంభ రవిబాబు, అరకు ఎమ్మెల్యే రేగం మత్య లింగం,మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మాజీ మంత్రులు పసుపులేటి బాలరాజు, మత్స్యరాస మణి కుమారి,మాజీ ఎమ్మెల్సీ గాడే శ్రీవాస నాయుడు, ఉపాద్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని పదవీ విరమణ చేసిన పలాసి కృష్ణారావుకు పూల దండలు, వేసి పూల బొకెలను అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ పలాసి కృష్ణారావు ఉపాధ్యాయుడు వృత్తిలో 39 ఏళ్లుగా కొనసాగి ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యా బోధన అందించి ఆయన దగ్గర విద్యాబోధన అందుకుని చాలా మంది వివిధ కేటగిరిలో ఉద్యోగాలు పొంది వారి ద్వారా ప్రశంసలు అందుకున్నారు. అదే విధంగా ఒక వైపు ఉపాధ్యాయునిగా కొనసాగుతూ గిరిజనుల సమస్యలు పట్ల గిరిజన హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి సంఘాలకు వెన్నుముక్కల ఉండి పోరాటాలు చేసిందుకు గిరిజన ప్రాంత ప్రజలు తరుపున శుభ అభినందనలు తెలియజేసారు.

## ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ డే ర్యాలీ

అరకులోయ, నవంబర్ 30, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలలో జాతీయ సేవా పథకం, నెహ్రూ యువకేంద్ర విశాఖపట్నం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా భారీ ర్యాలీని నిర్వహించినట్లు కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్, పి.చలపతిరావు తెలిపారు. దీనిలో భాగంగా ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి పర్యవేక్షణలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగిస్తూ ర్యాలీని నడిపించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా.కే.పుష్పరాజు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా.పి.కొండబాబు అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి సుందరిరాణి, ఎస్ రాజు, బి లచ్చన్న, ఎస్.అప్పారావు, వి.కామేశ్వరరావు, కే సునీల్ కుమార్, ఎస్ సోంబాబు, కె అంబిక, కె భవాని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




## సోషల్ మీడియా, సైబర్ బుల్లింగ్‌పై అవగాహన




అరకులోయ, నవంబర్ 30, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కళాశాల కు చెందిన జాతీయ సేవా పథకం, వాణిజ్య శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు సోషల్ మీడియా వినియోగం, సైబర్ బుల్లింగ్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక న్యాయవాది ఎం.బుజ్జిబాబు హాజరై మాట్లాడారు. సోషల్ మీడియాను విజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు వినియోగించుకోవాలని, నేడు సమాజంలో సైబర్ క్రైమ్ ఏ విధంగా జరుగుతుందో తెలియజేస్తూ వాటికి సంబంధించిన చట్టాలను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. కామర్స్ అధ్యాపకులు ఎస్ రాజు మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలకు సంబంధించి ఎటువంటి లింక్స్ సోషల్ మీడియాలో వచ్చిన వాటి జోలికి వెళ్లకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కంప్యూటర్ అధ్యాపకులు ఎస్ దొన్ను, కె భవాని మాట్లాడుతూ ఏ విధంగా మన మొబైల్స్ హ్యాకింగ్ కు గురి అవుతున్నాయో విద్యార్థులకు వివరించారు. ఎన్ ఎస్ ఎస్ పిఓలు వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులు గిరి గ్రామాల్లో సైతం సైబర్ క్రైమ్‌కు సంబంధించిన అవగాహన కల్పించాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.పుష్పరాజు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా.పి కొండబాబు, అధ్యాపకులు పి సుందరీ రాణి, ఎల్ఎంఎస్ గణేష్, బి.లచ్చన్న, వి కామేశ్వరరావు, కె సునీల్ కుమార్, ఎస్ సోంబాబు, ఎస్.అప్పారావు, కె అంబిక విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనులతో రాకపోకలకు అంతరాయం..

రాజవొమ్మంగి, నవంబరు 30, ప్రభాతవార్త



జాతీయ రహదారి పనులతో జడ్డంగి గ్రామ శివారున శనివారం రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రోడ్డు నిర్మాణంలో మట్టిని వేసి చదును చేసారు. వర్షం పడటంతో వాహనాలు రోడ్డుపై వెళితే ప్రమాదాలు జరిగే పరిస్థితి ఏర్పడింది. ద్విచక్ర వాహనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. వాహనం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ప్రయాణికులు వర్షంలో తడుస్తూ ఇరుప్రక్కల ప్రధాన ప్రాంతాలకు చేరుకొన్నారు. ఏలేశ్వరం నుండి నర్సీ పట్నం వెళ్లే బస్సులు రోడ్డు సమస్య తీరే వరకూ నర్సీపట్నం నుండి ఏలేశ్వరం వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సులు జడ్డంగి నుండి కొమరాపురం మీదుగా ఏలేశ్వరం వెళ్ళడానికి 30 కి.మీ.అదనపు ప్రయాణం చేయాల్సి వచ్చింది. జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అధ్వర్యంలో ప్రమాదాలు జరుగకుండా హెడ్ కానిస్టేబుల్ గోవిందరాజులు, పోలీస్ సిబ్బంది, పోలీసులు నివారణ చర్యలు చేపట్టారు.

## పంచాయితీల నేతలతో తెదేపా పాడేరు ఇన్చార్జి సమావేశం

గూడెంకొత్తవీధి నవంబర్ 30 ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరవేసే విధంగా స్థానిక నేతలు పనిచేయాలని పాడేరు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి అన్నారు. శనివారం జీకేవీధి కేంద్రంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన 16 పంచాయితీల కూటమి నేతల సమావేశానికి ఆమె, గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ బొర్రా నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సభ్యత్వాల నమోదు కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని, కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరవేసే బాధ్యతను స్థానిక నాయకులు తీసుకోవాలన్నారు. కూటమి నేతలందరూ సమన్వయంతో పనిచేయాలని భేదాభిప్రాయాలు లేకుండా కూటమి మరింత బలపడేందుకు సహకరించాలన్నారు. మండలంలో కూటమి నాయకులను కలుపుకుపోయే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. మండలంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు కూటమి నాయకులు హాజరై విజయవంతంగా ముందుకు సాగేల కృషి చేయాలన్నారు. కష్టపడే ప్రతీ కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం కల్పించబడుతుందని మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. రాబోయే సర్పంచులు ఎన్నికలకు అందరూ సంసిద్ధం కావాలని గ్రామ గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకం కావాలన్నారు. మాజీ జెడ్పిటిసి గంట నలిని, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనందరావు, మండల ప్రధాన కార్యదర్శి పుత్తూరు కొండలరావు, మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు, తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు,క్లస్టర్ ఇన్చార్జి వాడేలా పాండ్రాజు,ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, మహిళా నాయకులు,క్లస్టర్ ఇన్చార్జీలు,బూత్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు.. ప్రయాణీకులు సురక్షితం

గూడెంకొత్తవీధి, నవంబర్ 30, ప్రభాతవార్త



మండలంలో మంగళపాలెం సిమెంట్ రోడ్డు బ్రిడ్జి వద్ద దేవరపల్లి నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు అదుపుతప్పి ప్రక్కకు ఒరిగింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పి ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. తుఫాను ప్రభావంతో రహదారులు జారుగా ఉండడంతో ప్రమాదం సంభవించిందని డ్రైవర్ తెలిపారు.

## ఆదివాసీ కాఫీ రైతులకు గరిష్ట ధరలు : డీఎం పి.దేవరాజు


చింతపల్లి, నవంబరు 30, ప్రభాతవార్త



ఆదివాసీ కాఫీ రైతులకు గిరిజన సహకార సంస్థ ద్వారా గరిష్ట ధరలు అందించనున్నట్టు స్థానిక డివిజనల్ మేనేజర్ పి.దేవరాజు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగా ఈఏడాది గిరిజనులు పండించిన కాఫీ గింజలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తుందన్నారు. కాఫీ ధరలను ఇప్పటికే ప్రకటించడం జరిగిందన్నారు. కిలో పార్చిమెంట్ రూ.285, చెర్రీ కిలో రూ.150, రొబస్తా రూ.80 ధరలు గా నిర్ణయించామన్నారు. గిరిజన రైతులు పండించిన ప్రతి కాఫీ గింజలను జీసీసీ కొనుగోలు చేస్తుందన్నారు. ఈ ఏడాది కాఫీ దిగబడులు ఆలస్యంగా వచ్చాయన్నారు. ఈనెల రెండో వారం నుంచి కాఫీ గింజల కొనుగోళ్లు ప్రా రంభిస్తామన్నారు. రైతులు దళారీను ఆశ్రయించి అధిక ధరను నష్టపోరాదన్నారు. గిరిజన రైతులు బాగా ఎర్ర గా పండిన పండ్లను మాత్రమే సేకరించి పార్చిమెంట్ తయారు చేసుకోవాలన్నారు. పండ్లు, కాయలు కలిపి సేకరించరాదన్నారు. సేకరించిన పండ్లను వెంటనే పల్పింగ్ చేసుకోవాలన్నారు. కాఫీ గింజలను సిమ్మెంట్ కల్లాల్లో అరబెట్టుకోవాలన్నారు. నాణ్యమైన గోనె సంచుల్లో గింజలను భద్రపర్చాలన్నారు. గిరిజనులు విక్రయించేందుకు సిద్ధంచేసిన కాఫీ గింజలను సేకరణ నిబ్బంది గృహాల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తారన్నారు. రైతులు జీసీసీకి గింజలను విక్రయించిన వెంటనే నగదు వ్యక్తిగత ఖాతాలకు జమ చేయడు జరుగుతుందన్నారు గిరిజన వైతులు జీసీసీ మార్కెటింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## డీఆర్వో సత్యనారాయణ సేవలు అభినందనీయం ..

చింతపల్లి, నవంబరు 30, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించిన లోతుగెడ్డ రేంజ్ డిప్యూటీ రేంజ్ అధికారి వి.సత్యనారాయణ సేవలు అభినందనీయమని రేంజ్ అధికారి ఎల్బీకే పాత్రుడు అన్నారు. శనివారం పదవి విరమణ పొందిన డిప్యూటీ రేంజ్ అధికారి సత్యనారాయణ, వీవీఆర్ కుమారి దంపతులను అటవీ శాఖ ఉద్యోగులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రేంజ్ అధికారి మాట్లాడుతూ ఏబీవోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ 30 ఏళ్ల పాటు సేవలందించారన్నారు. పిన్నవయస్సులో గిరిజన ప్రాంతానికి ఉద్యోగ రీత్య వచ్చిన ఆయన సర్వీసు మొత్తం పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోనే విధులు నిర్వహించారన్నారు. సుదీర్ఘకాలం గిరిజ న ప్రాంతంలో పనిచేయడం చాలా గొప్ప విషయమన్నారు. వృత్తిపట్ల అంకిత భావంతో నిజాయతీగా సేవలం దించిన అధికారిగా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. గిరిజనులతోనూ మంచి సంబంధాలు ఏర్పర్చుకున్నార న్నారు. ఆయన శేష జీవితం సుఖశాంతులతో సాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో డీఎఫ్ వో రా ర్యాలయం సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఆటవీశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్. లక్ష్మణ, మాతె సింహాచలం, ఆటవీశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వీస్తున్న గాలులు.. వాలి పోతున్న వరి పంటలు..




నక్కపల్లి, నవంబరు30, ప్రభాతవార్త

చేతికి అందివచ్చే పంట ఎక్కడ ఎటువంటి విపత్తుకరమైన పరిస్థితి వల్ల చెయ్యి దాటిపోద్దేమో అనే ఆందోళనలో వరి పంట రైతులు ఉన్నారు. గత నాలుగు రోజులుగా ఊహించిన విధంగా తుఫాను గాలులు అధికంగా ఉండడంతో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నేలకొరుగుతుంది. ఇప్పటికే వ్యవసాయ అధికారులు ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని సుమారు 4000 పైబడి ఎకరాలు వరి పంట సాగు చేశారు. పాత కోసేందుకు సిద్ధపడిన రైతులకు తుఫాను ప్రభావం కారణంగా ఎవరు కోతలు కోయ్యవద్దని అప్రమత్తంగా ఉండమని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసినదే..! అందుకు సంబంధించి ఆయా గ్రామాల్లో రైతులను అప్రమత్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ గాలులు అధికంగా కావడంతో పంట ఒకసారిగా నేలకొరుగుతుంది.! దీంతోపాటు శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు చిన్న చిన్న జల్లులు పడడంతో మరింత ఆందోళన గురవుతున్నారు. ఇది ఏమాత్రం పెద్ద వర్షం గాని కురిస్తే చేతికి వచ్చే పంట ఒకసారిగా దెబ్బతింటాదని ఆందోళనలో రైతులు ఉన్నారు. మరి ఏడాది రైతులు ఊహించిన విధంగా పంట పండినప్పటికీ ఎక్కడ ఎటువంటి పరిస్థితి వల్ల ఏం జరుగుతుందనే భయాందోళనలో ఉన్నారు. మరి వానదేవుడు కరుణిస్తాడో లేక ఏమవుతుందో అనే ఎదురుచూపుతో రైతులన్నారు.

### మెగా తల్లిదండ్రుల సమావేశానికి సమాయత్తమవుతున్న

## ఉపాధ్యాయులు జయప్రదం చేయాలి: హెచ్‌ఎం 'సుందర రావు'

నక్కపల్లి, నవంబరు30, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎందుకోసమే ప్రతిష్టా త్మంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు పాఠశాల అభివృద్ధి విషయం విద్యార్థులు చదువు విషయంలో భాగస్వామ్యం చేసేం దుకు డిసెంబర్ 7న ఏర్పాటు చేసే మెగా తల్లిదండ్రుల విస్తృతస్థాయి సమావేశానికి మండలంలోని డీఈవో అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో ఉపవిద్య శాఖ అధికారి పి.అప్పారావు పర్యవేక్షణలో ఎంఈఓలు నరేష్, వేమగిరి నూకరాజులు పర్యవేక్షణలో సమయతమవుతున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పాఠశాలల్లో ఆయా పాఠశాల కమిటీ చైర్మన్‌ల సారధ్యంలో ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలలో ఈ మెగా తల్లిదండ్రుల సమావేశానికి సంబంధించి విస్తృతస్థాయిలో మండల స్థాయి అధికారులు పర్యటించి సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఈ మేరకు నక్కపల్లి బాలికొండతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సుందర్రావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశం జయప్రదం చేసేందుకు ఇప్పటికే తల్లిదండ్రుల కమిటీతోపాటు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు నేరుగా ఉపాధ్యాయులు కలిసి సమాచారం ఆ సమావేశం ప్రాధాన్యతను తెలియజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ మెగా తల్లిదండ్రుల సమావేశాన్ని జయప్రదం చేయాలని సుందర్రావు పిలుపునిచ్చారు.

## అవినీతి అనకొండ జగన్‌కు సన్మానమా!!: పట్టణ పార్టీ అధ్యక్షుడు నారాయణరావు



అనకాపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త

అబద్దాలకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న జగన్ రెడ్డి, నా పరువు ప్రతిష్ట లకు దెబ్బతీసే విధంగా కూటమి ప్రభుత్వం అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని జగన్ రెడ్డి చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కేవి ఏ నారాయణరావు అన్నారు. విద్యుత్ కొనుగోలు సంపద సృష్టించానని దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుందని, సంపద పెంచడం వల్ల రాజకీయ పార్టీలు నాకు సాలువాతో సన్మానం చేయాలని కోరుకోవడం చూస్తుంటే జగన్ మానసిక పరిస్థితి పై అనుమానాలు వస్తున్నాయని చెప్పారు. జగన్ రెడ్డి అవినీతి అక్రమాల వల్ల విద్యుత్ వినియోగదారులపై ఒక లక్ష పదివేల కోట్లు భారం వేసినందుకు ఈ అవినీతి అనకొండ కు సన్మానం చేయాలా ? 1750 కోట్లు లంచం తీసుకున్నందుకు సన్మానం చేయాలో జగన్ రెడ్డి చెప్తే అతని నిజాయితీ తేటతెల్లమవు తుందని నారాయణరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సోలార్ పవర్ యూనిట్ ? 12.16 ఉందని 2016 నాటికి ? 5.30 వచ్చిందని, వైసిపి ప్రభుత్వ హయాంలో 2020లో ? 1.99 వచ్చిందని కానీ ఈ సైకో జగన్ రెడ్డి 2021 డిసెంబర్లో సెకితో అర్ధరాత్రి ఫైల్ రెడీ చేసి సంబంధిత విద్యుత్ శాఖ మంత్రికి తెలియకుండా అతని సంతకం లేకుండా క్యాబినెట్లో ఆమోదించుకొని ? 2.49 కొన్నారని, అదే సమయంలో గుజరాత్ ప్రభుత్వం అదే సెకితో 1.99 ఒప్పందం చేసుకున్నారని ముడుపులు కి కక్కుర్తి పడి ప్రజలపై భారం వేసారని అన్నారు. జగన్ రెడ్డి లాజిక్ మాట్లాడుతూ 2015 లో చంద్రబాబు నాయుడు నాకంటే ఎక్కువ రేటుకి ? 4.63 ఉన్నారని ప్రజలకు అబద్ధాలు చెప్పడంలో దిట్ట అయిన జగన్ రెడ్డి ప్రజలను ఇంకా నమ్మించడానికి తన రోత పత్రిక సాక్షిలో కథనాలు రాసి ఈనాడు జ్యోతి పేపర్ లో నాపై దుష్ప్రచారం చేస్తున్నారని పరువు నష్టం కేసు పెడతానని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. మరో ప్రక్క కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చుకోలేక, అయోమయంలో పడి వారు నమ్ముకున్న బైబిల్ పై ప్రమాణం చేసి నీ సచ్చిలత రుజువులు చేసుకునే సవాలు విసిరిన ముందుకు రాలేని పరిస్థితుల్లో ఉన్నాడని, ఎప్పటికైనా జగన్ రెడ్డికి దమ్ముంటే అమెరికా వెళ్లి వస్తే ఆయన నిజాయితీ రుజువుతుందని నారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు, అనకాపల్లి పార్లమెంట్ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షులను కలిసిన గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ

చోడవరం, నవంబర్ 30, ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్ల శ్రీనివాసరావును గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్ గాజువాక పార్టీ ఆఫీసులో మర్యాదపూర్వకముగా కలుసుకున్నారు ఈ సందర్భంగా చోడవరం నియోజకవర్గ అభివృద్ధికి, గవర కార్పొరేషన్‌కు తమవంతు సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు అనంతరం పల్లా శ్రీనివాసరావును సాలువుతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంబీసీ చైర్మన్ పూతి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

చోడవరం, నవంబర్ 30, ప్రభాతవార్త



చోడవరం మండలంలో శనివారం ఉదయం తుఫాను కారణంగా వర్షం కురుస్తుండడం వలన వరి పంటను పరిశీలించుటకు గాను అనకాపల్లి ప్రాం తీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డా.డి ఉమామహేశ్వరరావు, డా.ఆదిలక్ష్మి, డా.చంద్రశేఖర్ లు చోడవరం మండలంలోని పలు గ్రామాలను సందర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తుఫాను ప్రభావం తగ్గే వరకు కోతలు కోయ వద్దు అనీ ఇప్పటికే కోసి, కుప్పలు పెట్టిన పరిస్థితుల్లో కుప్పలను టార్పాలిన్ తో కప్పి, నీరు దిగకుండా చూసుకోవాలని మరియు ఇప్పటికే కోసి ఇంకా పొలంలోనే ఉండి తడిచిన పనులు ఉంటే వాటిపై 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయడం ద్వారా గింజలు మొలకలు రాకుండా మరియు రంగు మారకుండా కాపాడుకోవచ్చు అని తెలిపారు. ఈ విధానంలో 15 లీటర్ల ట్యాంకు 750 గ్రాములు చొప్పున ఉప్పు ను కలిపి పనలు బాగా తడిచేటట్లు పిచికారి చేయడం ద్వారా నష్టాన్ని నివారించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలతో పాటు చోడవరం డివిజన్ సహాయ సంచాలకులు వి. రవీంద్రనాథ్, చోడవరం మండల వ్యవసాయ అధికారి ఇ. పావని మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు కిరణ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఒకరోజు ముందే పెన్షన్లు పంపిణీ..

ఎలమంచిలి,నవంబర్ 30, ప్రభాతవార్త



నియోజకవర్గ మునగపాక మండలం ఉమ్మలాడ గ్రామంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు. ఒకటో తారీకు ముందే రోజే ఇంటి వద్దకు పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని ఇది ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ అందరూ పేదల పక్షాన ఉంటామని చెప్పడానికి ఇదే నిదర్శనమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు అధిగమిస్తూ ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు సంక్షేమ అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేటి నారాయణరావు, మొల్లేటి ఆనంద్, మొల్లేటి గణేష్, పల్లి నరసింగరావు, సూరిశెట్టి శివాజీ, అప్పలరాజు, తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీ కార్యకర్తలు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 254 మద్యం బాటలను సాధనం చేసుకున్న స్పెషల్ బ్రాంచ్ పోలీసులు..

ఎలమంచిలి నవంబర్ 30 ప్రభాతవార్త

పట్టణంలోని అక్రమంగా మద్యం తరలిస్తున్నారు అన్న సమాచారంతో శుక్రవారం రాత్రి 254 మద్యం బాటిల్ తో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ ఎస్ఐ సావిత్రి తెలియజేశారు. స్వాధీనం చేసుకున్న 254 మద్యం బాటిల్లో ఇద్దరు వ్యక్తులను కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ కు తరలించినట్లు తెలియజేశారు

## థర్డ్ ఫ్రంట్‌గా భారత్ ఆదివాసీ పార్టీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు



చింతపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త

రాజస్థాన్‌లో భారత్ ఆదివాసీ పార్టీ థర్డ్ ఫ్రంట్‌గా (మూడో పెద్ద పార్టీగా) అవతరించిందని భారత్ ఆదివాసీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు సంతోషం వ్యక్తం చేసారు.రాజస్థాన్‌లో దుంగర్ పూర్ కేంద్రంగా 2023 సెప్టెంబరు 10న భారత్ ఆదివాసీ పార్టీ ఏర్పడింది. రాజస్థాన్‌లో గిరిజనులకు 17 స్థానాలు రిజర్వ్ కాబడ్డాయి. 2023 నవంబర్ నెలలో జరిగిన ఆ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికల్లో 27 స్థానాలలో భారత్ ఆదివాసీ పార్టీ పోటిచేయగా 3 స్థానాలలో గెలుపొందిందని, మార్చిలో జరిగిన ఉప ఎన్నికల్లో మరొక సీటు గెలవడం జరిగిందని,ఎమ్మెల్యేగా ఉన్న రాజ్ కుమార్ రోత్ ఎంపీ గా గెలిపొందటంతో ఆ స్థానానికి ఉప ఎన్నికలు జరగగా ఆ ఎన్నికల్లో తిరిగి భారత్ ఆదివాసీ పార్టీ ఎన్నికైంది. దాంతో భారత్ ఆదివాసీ పార్టీకి రాజస్థాన్‌లో నలుగురు ఎమ్మెల్యే (తన్వర్ చాంద్ దామోర్, ఉమేష దామోర్, జయక్రిష్ణ పటేల్ విధాయక్, అనిల్ కుమార్ కటారా)ఉన్నారు.రాజస్థాన్ లో మొత్తం ఎమ్మెల్యేల స్థానాలు 200 కాగా, బిజెపికి 119,కాంగ్రెస్‌కి 66,భారత్ ఆదివాసి పార్టీ కి 4,శివసేనకు 2,రాష్ట్రీయ లోక్ దళ్‌కు 1,ఇండిపెండెంట్లు 8 మంది సభ్యులు ఉన్నారు.దీంతో భారత్ ఆదివాసీ పార్టీ 4 స్థానాలతో థర్డ్ ఫ్రంట్‌గా ఉండటం గమనార్హం.దక్షిణ రాజస్థాన్ లో భారత్ ఆదివాసీ పార్టీ చాలా వేగంగా పుంజుకొంటుంది.నలుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ గెలిపొందటం,రాజస్థాన్, మధ్యప్రదేశ్ సరిహద్దులలో గల రత్లం(మధ్య ప్రదేశ్)జిల్లా సైలాన నుండి భారత్ ఆదివాసీ పార్టీ నుండి ఒక ఎమ్మెల్యే(కమలేశ్వర్ డొడియార్) గెలిపొందారు.దేశం మొత్తంలో 5గురు ఎమ్మెల్యేలు,ఒక ఎంపీ ఉన్నారు.గత మే నెలలో జరిగిన సాధారణ ఎన్నికలలో అంధ్ర ప్రదేశ్,ఒడిషాలలో భారత్ ఆదివాసీ పార్టీ పోటిచేసిందని, మహా రాష్ట్ర, ఝార్ఖాండ్‌లలో జరిగిన సాధారణ ఎన్నికలలో భారత్ ఆదివాసీ పార్టీ పోటీ చేసింది.ఇప్పుడిప్పుడే దేశం మొత్తం భారత్ ఆదివాసీ పార్టీ విస్తరించడం మొదలు పెట్టిందని, జాతీయ స్థాయిలో ఆదివాసీలను ఏకం చేయడానికి భారత్ ఆదివాసీ పార్టీ కంకణం కట్టుకుందని ఆయన అన్నారు.

## సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన

చోడవరం,నవంబర్ 30, ప్రభాతవార్త



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్‌పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి ఒక్క జీవితం బ్యాంకుతో ముడిపడి ఉన్నదని, సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని, విద్యార్థులు ఇలాంటి పెద్దవారి సూచనలు అవగాహన చేసుకుని మెలగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్బిఐ మేనేజర్ ఎన్ ఎన్ రావు అకౌంట్స్ మేనేజర్ ప్రియాంక సారథ్యంలో సైబర్ నేరాలపై అవగాహన కలిగించారు. ఎన్ ఎన్ రావు మాట్లాడుతూ ఈరోజుల్లో ప్రతి విద్యార్థికి టచ్ ఫోన్లు ఉంటున్నాయని, ఉన్నాయి కదాని ప్రతి మెసేజ్ మీద క్లిక్ చేస్తే వారి ఖాతాలోని డబ్బు మాయమైపోతున్నాయ న్నారు.కాబట్టి విద్యార్థులు వీటి పైన అవగాహన కలిగి ఉండాలని,అవసరమైన యాప్లు డౌన్లోడ్ చేసుకోకుండా డిలీట్ చేయవలసిందిగా విద్యార్థులకు సూచించారు. ప్రియాంక మాట్లాడుతూ ఏ విద్యార్థి కూడా పిన్ నంబరు, ఓటిపి నంబర్లు తెలియజేయవద్దని ఏ బ్యాంకు కూడా మీకు ఫోన్ చేసి అడగదని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమిలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డి మాల్యాద్రి, బిచ్చుమ్మ,వి అప్పలనాయుడు ఎస్ఎం రఫుద్దీన్, హెచ్ సుధీర్, ఇంగ్లీష్ హెచ్వోడి డాక్టర్ మల్లి బాబు,డాక్టర్ రాధాకృష్ణ డాక్టర్ కృష్ణారావు,డాక్టర్ నారాయణమూర్తి, సరస్వతి, రామలక్ష్మి, జి వెంకటేష్, పిడి మూర్తి, కామర్స్ తాతారావు, కెమిస్ట్రీ సంతోష్, తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలి..



చింతూరు, నవంబర్ 30, ప్రభాతవార్త

సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, సిఆర్‌పిలు, ఏంఆర్‌పిలు తదితర ఉద్యోగులు అందరికి మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, ఎచ్ఆర్ పాలసీ వర్తింప చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన మినిట్స్ ఒప్పంధాలను అమలు చేయాలని, సర్వశిక్ష అభియాన్ జేఏసీ డిమాండ్ చేయడం జరిగింది. శనివారం చింతూరు డివిజన్‌లోని నాలుగు మండలాల్లో వున్న కేజీబీవీ, సిబ్బంది, సిఆర్‌పిలతో లను కలసి కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ జేఏసీ రాష్ట్ర చెర్మన్ ఎవి నాగేశ్వరావు, సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర జేఏసీ చెర్మన్ కాంతారావు,సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకట్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి సమ్మె సందర్భంగా గత ప్రభుత్వంలో వున్న అధికారులు 16 రకాల డిమాండ్స్ పెట్టి ఒత్తిడి తీసుకొచ్చినప్పుడు పరిష్కారం చేస్తామని మినిట్స్ రూపంలోలో ఒప్పందాలు చేసుకోవడం జరిగింది అని అన్నారు. అందులో సమ్మె వేతనాలు మాత్రం వేయడం జరిగింది అని, మిగతా ఒప్పందాలు కూడ అమలు చేయాలని అన్నారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా, సమ్మె సందర్భంగా అధికారం లోకి వస్తే న్యాయం చేస్తామని, సమస్యలు పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కాని ఇప్పుడు రాష్టం లో అధికారంలో కి వచ్చిన తర్వాత రాష్ట్రం అప్పుల్లో ఉందని, సోది చెప్పున్నారని విమర్శించారు. ఉన్నత న్యాయస్థానాలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మినిమం టైమ్ స్కేల్ వర్తింప చేయడానికి, ఎచ్ ఆర్ పాలసీ అమలు కోసం కమిటీ వేయాలని, సమగ్ర శిక్ష సిబ్బంది సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు. సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో జేఏసీగా ఇచ్చే పిలుపులలో ఐక్యంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## లక్ష బిల్వార్చనకు పోటెత్తిన భక్తజనులు



రాజవొమ్మంగి, నవంబర్ 30, ప్రభాతవార్త

జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఆలయంలో శనివారం జరిగిన లక్ష బిల్వార్చన పూజకు భక్తులు పోటెత్తారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలు పూజలను చేసారు. పండితులు ఎమ్మెల్సీ, మాజీ. ఎమ్మెల్యే లను ఆశీర్వదించారు. పురోహితులు నూకల వీరభద్రరావు ఆధ్వర్యంలో పురోహితుల బృందం శివ స్వాములు, భక్తులతో లక్షబిల్వార్చన పూజలను చేయించారు. విఘ్నేశ్వరుని పూజ, రిత్విక్ వరుణ, ఏకాదశి వార రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన, సూర్యనమస్కారాలు, నీరాజన మంత్ర పుష్పములు, అన్న ప్రసాద వితరణతో పూజా కార్యక్రమాలు ముగిశాయి. భారీ స్థాయిలో భక్తులు పాల్గొని అన్న, తీర్థప్రసాదాలను స్వీకరించారు. 30 మంది శివమాలధారణస్వాములు, గ్రామస్తులు, 75 మంది భక్తులు ఆర్థిక సహకారంతో ఈబిల్వార్చన కార్యక్రమం జరిగిందని అలయకమిటీ తెలిపారు. ఆలయ పురోహితులు జలసూత్రం సాంబశివరావు భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఆలయ ధర్మకర్త కొంగర బాబ్జిదొర, మండల వైసీపీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, టిడిపి నేత గణజాల తాతారావు, గురుభవాని తోట సూరిబాబు, సింగిరెడ్డి మల్లిఖార్జునరావు, వైస్సార్సీపీ జిల్లా నేత దాట్ల వెంకటేష్ రాజు, ఎంపిటిసి కనిగిరి గంగదుర్గ, సర్పంచులు కె.మురళీకృష్ణ, డి.నాగేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, కాళ్ళకూరి రాంబాబు, సింగిరెడ్డి రవి, ఊర పాపారావు, నాగులపల్లి కుశరాజు, కనిగిరి దుర్గాప్రసాద్, టిడిపి నేతలు వాసంశెట్టి గంగాధర్, కాళ్లకూరి సుందరం,గిరిధర్ ,శివస్వాములు, భవానీలు, భక్తులు పాల్గొన్నారు.

## ఫించన్ సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,నవంబర్30, ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో వృద్ధాప్య, వితంతు, ఒంటరి, విభిన్న ప్రతిభావంతులు, సికిల్సెల్ ఎనీమియా భాదితులు తదితర వివిధ రకాల సామాజిక పింఛన్లను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకటవ తారీఖున లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పంపిణీ చేయాల్సి ఉండగా, డిసెంబర్ ఒకటవ తేదీన ఆదివారం సెలవు దినం పురస్కరించుకొని నవంబర్ నెల పింఛను 30వ తేదీనే పంపిణీ చేయడం జరుగుతో0దని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పాడేరు మండలం కొత్త పాడేరు గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీని ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,23,875 మంది వివిధ రకాల ఫించన్ లబ్దిదారులు ఉన్నారని, వారికి రూ.51,65,04,000లు విడుదలైందని లబ్దిదారులందరికీ వారి ఇంటి వద్దకే ఈ నెల 30 తేదీనే ఫించన్ చెల్లించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసామని, లబ్దిదారులు ఫించన్లను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. శుక్రవారం సాయంత్రం ఏడు గంటల సమయానికి 1,16,340 మంది లబ్దిదారులకు రూ.48,47,13,500లు పంపిణీ చేయడం జరిగిందని అంటే 93.92 శాతం మంది లబ్దిదారులకు నేరుగా వారి వారి ఇంటి వద్దనే ఫించన్లు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కేజీహెచ్‌కు తరలింపు

పాడేరు, నవంబర్30,ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం బాబుసాల పంచాయితీ గాజుల బంద గ్రామానికి చెందిన గొల్లూరి వంశీ (14) మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమం పాఠశాల-2 లో 9వ తరగతి చదువుతున్నాడు. బలహీనంగా ఉన్నాడని రక్తహీనతతో బాధ పడుతున్నాడేమో అని భావించి అధికారులు శనివారం పాడేరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకొని వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం విద్యార్థి గుండె సమస్యతో బాధపడుతున్నాడని వైద్యులు గుర్తించారు. విద్యార్థిని విశాఖపట్నం కెజి హెచ్ తరలించాలని సూచించగా తల్లిదండ్రులు నిరాకరించారు. వెంటనే సమాచారాన్ని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ దృష్టికి తీసుకుని వెళ్లారు. ప్రాజెక్ట్ అధికారి జిల్లా ఆస్పత్రిని సందర్శించి విద్యార్థి తల్లిదండ్రులను ఒప్పించి ప్రత్యేకంగా అంబులెన్స్ ను ఏర్పాటు చేసి విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించారు. ఆయన ట్రైబల్స్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వంశీకి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వార్డెన్ రాంబాబును విద్యార్థి వెంట వెళ్లాలని పిఓ ఆదేశించారు. విద్యార్థితోపాటు వార్డెన్, విద్యార్థి తండ్రి కేజీహెచ్ బయలుదేరి వెళ్లారు. ఆసుపత్రి సూపరిండెంట్ డా.విశ్వామిత్ర, ఏటిడబ్ల్యూ వెంకటరమణ, వార్డెన్ రాంబాబు పాల్గొన్నారు.

## పెన్షన్ మొదలు పెట్టిందే టీడీపీ

### రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,నవంబర్30, ప్రభాతవార్త:



హుకుంపేట మండలం హుకుం పేట మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిధిగా పాల్గొని పింఛను దారులకు పింఛన్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు నెల మొదటి రోజే పింఛను అందుతుందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని నెలలో ఒకటవ తారీకున సెలవు కావున 30వ తారీకు పింఛను పంపిణీ చేసిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదేనని పింఛను దారుల బాధలను గుర్తించిన కూటమి ప్రభుత్వం పింఛను పెంచిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు మాజీ మంత్రి వెంట మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు, ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ్ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు, ఎంపీటీసీ కొమ్మ రమ, మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం, కామేష్,టీడీపీ నాయకులు కర్జ అచ్చిబాబు మురళి తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.


IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL SENIOR CIVIL JUDGE [SENIOR DIVISION] AT VISAKHAPATNAM.
O.S.No. 19/2023

Between;-
Sri. Doddi Kasi Naidu ... Plaintiff
And;
Smt. Digumarty Ramanamma & others ... Defendants

NOTICE

To
D-5: Smt.Kapu Tulasi, Wife of Ravi Kumar, Daughter of Digumarity Gangaraju, Hindu, Aged about 28 years, Residing at Kancharapalem Mettu, Gavara Kancharapalem, Visakhapatnam.

Please take notice that the above suit is filed by the plaintiff for specific performance, directing all of you to execute the Register Sale Deed for the R.C.C.Roofing house with G+1 Floor with bearing Door No.36-98-14/1, T.S.No.5-5/81451, in an extent of 51.13 Square yards with approved Government orders RC No.82189/2018/VZG/1001-37- 81451A, dt.20-06-2018 in the name of 1 defendant with House Tax Assessment No.1086228037, Water Tax Assessment No.0/1615, with Electricity Service Connection No.1111173806,-154286, 1111173807-311737 of Kapparada-II, Kancharapalem, Visakhapatnam according to the terms of the Sale Agreement, dt. 15-02-2022 in favor of the plaintiff and the same is posted to 06-01-2025 for your appearance. If you got any objection attend before the above Honourable court in-person or through your advocate on 06-01-2025 at 10-30 A.M., without fail, otherwise you will be set-exparty and the matter will be decided in your absence.

J.A.NAIDU
Advocate & Ex. Public Prosecutor
Visakhapatnam-02
Mobile: 94404 28782,77022 57730
Visakhapatnam, Date:26-11-2024.



VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites the following tenders on "e" Procurement Platform for 5 No of works with a total ECV of Rs. 72,83,542/- with last dates varying from 23-11-2024, 02-12-2024 & 09-12-2024.
For further details login to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA



పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ....విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 96409 33383, E-Mail: cs8333@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

బిడ్లను దాఖలు చేయడానికి ఆఖరి తేదీ : 25-12-2024, సాయంత్రం 5 గంటల లోపు
ఇ-వేలం తేదీ మరియు సమయం : 26-12-2024 ఉ. 10.00 గంటల నుండి సా. 5.00 గంటల వరకు

| ఆస్తి | రిజర్వు ధర | ఇఎండి |
|---|---|---|
| ఆస్తి-1 | రూ. 456.85 లక్షలు | రూ. 45.68 లక్షలు |
| ఆస్తి-2 | రూ. 49.25 లక్షలు | రూ. 4.90 లక్షలు |
| ఆస్తి-3 | రూ. 54.00 లక్షలు | రూ. 5.40 లక్షలు |
| ఆస్తి-4 | రూ. 52.56 లక్షలు | రూ. 5.30 లక్షలు |
| ఆస్తి-5 | రూ. 68.75 లక్షలు | రూ. 6.80 లక్షలు |

బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/-

https://ebkray.in/eauction-psb/bidder-registration, www.psbaliance.com & www.pnbindia.in

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
తేది : 25-11-2024
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

## గురజాడ అభ్యుదయ దార్శనికుడు : గురాన అయ్యలు

**విజయనగరం, నవంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి :**



మహాకవి గురజాడ అప్పారావు గొప్ప సంఘ సంస్కర్త, ఆధునిక అభ్యుదయ వాది అని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొన్నారు. గురజాడ అప్పారావు వర్థంతిని పురస్కరించుకుని గురాన అయ్యలు కార్యాలయంలో గురజాడ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ సమాజానికి గురజాడ చేసిన సేవలను కొనియాడారు. తన రచనల ద్వారా సామాజిక చైతన్యాన్ని తీసుకొచ్చారని ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తన రచనల ద్వారా సామాజిక చైతన్యాన్ని తీసుకొచ్చారని, ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. తోటి వారికి సహాయాన్ని అందించాలని గురజాడ చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఆయన ఆశయాలను బావి తరాలకు అందించడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు డోలా రాజేంద్రప్రసాద్, రాజేష్, మేడపల్లి పవన్‌కుమార్, పృధ్వీ, గొల్లపల్లి మహేష్, బార్గవ్ పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారికి దర్శించుకున్న విశ్రాంత సీజేఐ ఎన్.వి.రమణ



**విజయనగరం, నవంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి**

సుప్రీంకోర్టు విశ్రాంత చీఫ్ జస్టిస్ ఎన్.వి రమణ శనివారం విజయనగరంలోని శ్రీ పైడితల్లి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయం వద్ద మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎం.పి కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా జడ్జి బి.సాయి కల్యాణ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆర్డీఓ కీర్తి తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి జస్టిస్ ఎన్.వి.రమణ దంపతుల చేత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు.

## యువత చెడు నడతను విడనాడాలి

**చీపురుపల్లి, నవంబరు 30 ప్రభాతవార్త :**



మాదక ద్రవ్యాలను అరికట్టడానికి యువత ప్రతి ఒక్కరూ చెడు నడతను విడనాడాని చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పిలుపు నిచ్చారు. శనివారం నాడు చీపురుపల్లి పట్టణ ప్రధాన కేంద్రంలో రెడ్ క్రాస్, మానవీతా స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ పట్ల పోలీసు అధికారుల సహకారంతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక రాదా మాదవి పంక్షన్ హాల్లో జరిగిన అవగాహన సదస్సులో డిఎస్పీ రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. బాగా చదివి ఉన్నతస్థాయికి వెళ్ళాల్సిన పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి పక్కదారిని పడి జీవితాలను నాశనం చేసుకోవడం విచారకరమన్నారు. గంజాయి మాదక ద్రవ్యాలు కొనుగోలు, విక్రయాలు, నిల్వలు చేయటం సరఫరాలు చేయటం కూడా చట్ట పరిధిలో నేరంగానే పరిగణిస్తారన్నారు. మాదకద్రవ్యాలను సేవించడమే కాకుండా అటువంటి కేసుల్లో పట్టుబడిన వారిక గరిష్టంగా 20 ఏళ్ల వరకు శిక్షతోపాటు రెండు క్షల రూపాయలు వరకు జరిమాన పడుతుందన్నారు. ప్రత్యేకించి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు కూడా ఇళ్ల వద్ద తమ పిల్లల నడవడిక పైన ఒక దృష్టి సారించి ఉంచాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పి.కుమార్, చీపురుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శంకరరావు, మానవీతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బి.వి గోవిందరాజులు, ఎస్.ఐ ఎల్.దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ

**రామభద్రపురం, నవంబరు 30 ప్రభాతవార్త**



మండలంలోని ఉదయం 10 గంటలకే దాదాపుగా 92 శాతం పెన్షను పంపిణీ చేయడం జరిగిందిని ఎంపిడిఒ ఓ రత్నం తెలిపారు. అలాగే శనివారం సాయంత్రానికి 97 శాతం పెన్షన్ పంపినీ జరుగుతుందనే ఆశాభావంతో ఉన్నామన్నారు. అదేవిధంగా నాయుడువలస గ్రామంలో పెన్షన్ కార్యక్రమంలో ఎంపిడిఒ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తేనే లోపలకి : పారిశుద్య కార్మికులు



**సాలూరు, నవంబరు 30 ప్రభాతవార్త**

సాలూరు పట్టణ పురపాలక సంఘం పారిశుద్ధ్య కార్మికులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు శనివారం ఉదయం కమిషనర్‌ను సిబ్బందిని కార్యాలయం లోపలకు వెళ్లకుండా గేటు దగ్గర బైఠాయించి అడ్డుకుని నిరసన తెలిపారు. తమకు జీతాలు మూడు నెలలుగా ఇవ్వడం లేదని ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే తమ సమస్యలు తెలియజేస్తూ ప్రతి నెల ఐదులోపు జీతాలు చెల్లించాలని, చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని పలు సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ మేరకు కమిషనర్ సత్యనారాయణపై అధికారులతో మాట్లాడమని సమస్యలు పరిష్కరిస్తామని అలాగే బకాయి పడిన జీతాలు వారం రోజుల్లో షటిల్ చేస్తామని చెప్పడంతో కార్మికులు తమ నిరసనను తాత్కాలికంగా ఆపేశారు. సిపిఎం నాయకులు ఎన్.వై.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్‌దారుల 17వ వార్షికోత్సవ కార్యక్రమం

**కొత్తవలస, నవంబరు 30 ప్రభాతవార్త**



మండలంలోని శనివారం పింఛన్‌దారుల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో పెన్షనర్ల సంఘం బిల్డింగ్‌లో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ పింఛన్‌దారుల సంఘం 17వ వార్షికోత్సవ కార ్యక్రమంలో పాల్గొన్న ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొని ప్రసంగించారు. అభివృద్ధి సంక్షేమంతో ఉద్యోగులు, ఉద్యోగులు పెన్షనర్లకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, ఉపాధ్యక్షుడు ఎల్లపు సూరిబాబు, క్లస్టర్ ఇన్‌చార్జి పొట్నూరు వెంకట రత్నాజీ, విశాఖపట్నం పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు లెంక శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ ఎయిడ్స్ డే ర్యాలీ

**పార్వతీపురం, నవంబరు 30 ప్రభాతవార్త :**



డిసెంబర్ 1వ తేదీన అంతర్జాతీయ ఎయిడ్స్‌డే సందర్భంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ టీబి నియంత్రణాధికారి డాక్టర్ ఎం. వినోద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం ఉదయం 8 గంటలకు స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి రా ్యలీ ప్రారంభమవుతుందన్నారు. ఈ ర్యాలీలో ప్రజలకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ర్యాలీని ప్రారంభించి పాల్గొనున్నట్లు తెలిపారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్.ఎస్.ఎస్ ఆర్.ఆర్.సి వాలంటీర్లు, కళాశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొంటారని అన్నారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ ఎన్జీఓ హోం వరకు మానవహారం చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ ర్యాలీలో అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ ఎ.ఎం.సి చైర్మన్‌ను పరామర్శించిన పుష్పశ్రీవాణి

**కురుపాం, నవంబరు 30 ప్రభాతవార్త**



మాజీ ఎఎంసి చైర్మన్ వెంకటరావు తండ్రి చనిపోయిన విషయాన్ని తెలుసుకుని వారి కుటుంబాన్ని మాజీ ఉపముఖ్య మంత్రి పాముల పుష్పశ్రీవాణి పరామర్శించారు. శనివారం కురుపాం మండలం దర్మలక్ష్మిపురం గ్రామం ఆమె వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆమెతో పాటు ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, మండలంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొవడం అదృష్టం



**బొబ్బిలి, నవంబర్30ప్రభాతవార్త**

బొబ్బిలి మండలం కమ ్మవలస కుగ్రామం చెందిన ఈమెరికాలో షాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా ఆమెరికాలో స్థిరపడి 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో పాల్గొనడం నాపూర్వ అదృష్టమని చప్ప గాంధీ అన్నారు. ఈనెల దోహ, కతార్ దేశంలో వంగూరి పౌండేషన్ ఆఫ్ ఆమెరిగా ఆంధ్రకళా వేదిక కతార్ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో చప్పగాంధి భాషానువాదం ,బాషలోసాంకేతిక పరిజ్ఞాన వినమయం, కృతిమమేధప్రభావం, భవిష్యత్‌ఆవకాశాలు ఆనుఅంశం పై ప్రసంగించానిని తెలియజేసారు.నేను ప్రస్తుంజాన్స్ హాప్కిన్స్ విశ్వ విద్యాలయం,హాస్పటిల్, మేరీల్యాండ్,ఆమెరికిలో సీనియర్ సిస్టమ్స్ ఇంజనీరుగా పనిచేస్తున్నాని తెలియజేసారు.తెలుగు బాషపై మక్కవతో భవిష్యత్ తరాలకు తెలుగును అందించాలనే ఉద్దేశంతో తెలుగు పాఠశాల మనబడి పాఠశాలలో ప్రత్యేక సేవలు అందజేస్తున్నారు.తెలుగు సాహితీసదస్స్ దక్ష వేదికపై ప్రసంగించడం మధుర స్మృతిగా మిగులుతుందని అన్నారు.ఈసదస్సులకు భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు యార్లగడ్డలక్ష్మిప్రసాద్, భహుబాషా పండితులు డాక్టర్‌అద్దంకి శ్రీనివాస్, గేయ రచియితలు డాక్టర్ జోన్నవిత్తల రామలింగేశ్వరరావు,మనశ్రీమల్లిక్ ఎందరో మహాను భావులు పాల్గొన్నా వేదికను ప్రస్తుతం నేన్న ఎంపికి చేయడం మాయొక్క అదృష్టంగా భావిస్తున్నని అన్నారు. ఇక ముందుకూడా ఈలాంటి ఆవకాశంకు నేను ఎదరు చూస్తున్ననని అన్నారు.

## 7న మెగా పేరెంట్స్ డే



**చీపురుపల్లి, నవంబరు 30 ప్రభాతవార్త**

చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డిసెంబర్ 7న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు పాఠశాల ప్రదానోపాధ్యా యుడు చంద్రశేఖర్ కుమార్ శనివారం నాడు విలేకర్లకు తెలిపారు. ప్రత్యేకించి ఈ సమావేశంలో విద్యార్థినీ విద్యార్థుల ప్రొగ్రస్ పైన విద్యార్థులు తల్లిదండ్రులతో చరి ్చంచడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా సహపంక్తి భోజనాలు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 850 మంది విద్యార్థులు ఉండగా ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులకు సమావేశం కోసం సమాచారం అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## నీటి సంఘం ఎన్నికల్లో విక్టరి మనదే కావాలి : మంత్రి సంధ్యారాణి



**సాలూరు, నవంబరు 30 ప్రభాతవార్త :**

గత ప్రభుత్వంలో రైతులకు మేలు చేసే నీటి సంఘం ఎన్నికలు నిర్వహించలేదని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విమర్శించారు. శనివారం ఉదయం క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత 2014 సంవత్సరంలో టీడీపీ ప్రభుత్వం నీటి సంఘ ఎన్నికలు నిర్వహించి రైతులకు మేలు చేసిందన్నారు. అలాగే డిసెంబర్ 8న జరగబోవు నీటి సంఘం ఎనికలలో తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాధించి టీడీపీ జెండా రెపరెపలాడేఆ విధంగా టీడీపీ శ్రేణులు కృషి చేయాలని స్పష్టం చేశారు. టీడీమీ మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్ నిమ్మాది చిట్టి, ఆముదాల పరమేష్, గులా వేణు, కిడారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌కి గురై వ్యక్తి మృతి



**రామభద్రపురం, నవంబరు 30 ప్రభాతవార్త**

మండలంలోని గజరాయిని వలస గ్రామంలో నల్ల అప్పలనాయుడు (58) విద్యుత్ షాక్‌కి గురై మృతి చెందాడు. మృతుడు, మృతుని భార్య సరోజనితో కలిసి పాలవలస గ్రామం వద్ద తనకున్న తోట గుడ్డు పొలంలో యూరియా జల్లి చేతులు శుభ్రపరుచుకుందామని మోటారు వద్దకు వెళ్లగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య రోదనలతో అక్కడికి వచ్చిన వారికి కన్నీరు పర్యాంతమయ్యారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఒక కుమార్తెకి వివాహం అయింది. ఈ మేరకు రామభద్రపురం ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కురుపాంలో పెన్షన్లు కార్యక్రమం



**కురుపాం, నవంబరు 30 ప్రభాతవార్త**

మండలంలో ఉదయం ఐదు గంట నుంచే పెన్షన్లు పంపిణీ కార ్యక్రమాన్ని సచివాలయ ఉద్యోగులు చేపట్టారు. శనివారం కురుపాం మండలం కురుపాం గ్రామ శివ్వాం వీధిలో పింఛను పంపిణీ తెలుగుదేశం పార్టీ మండల అద్యక్షుడు కలిశెట్టి కొండయ్య, జనసేన నాయకులు నేరేడుబిల్లి వంశీ ఆధ్వర్యంలో జరిగింది. ఉమ్మిడి ప్రభుత్వం పింఛన్ మూడు నెలలు వెసులుబాటు కల్పించినందుకు పెన్షన్ దారులు హార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సువ్వాన వెంకటరావు, పల్లి సురేష్, కొట్టు వెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ప్రజా వినతుల పరిష్కారానికి ప్రత్యేక దర్బార్

**విజయనగరం, నవంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి :**

రెవెన్యూ భూములకు సంబందించిన ప్రజా వినతుల పరిష్కారానికి ప్రత్యేక దర్బార్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర హోంమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా సమీక్షా మండలి సమావేశంలో ఆమె పాల్గొన్నారు.ముందుగా వ్యసాయం, ధాన్యం సేకరణ, చెరుకు కొనుగోలు, రోడ్ల మరమ్మతులు, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, రెవెన్యూ భూ సంబంద సమస్యలపై సమావేశంలో చర్చించారు. ఫ్రీ ఓల్డ్ భూములు చేయడంలో తప్పులు చేసిన రెవెన్యూ సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే బొబ్బిలిలోని గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమల ఏర్పాటు కోసం కేటాయించిన భూములు, ఏ పరిశ్రమ ఏర్పాటు కోసం ఏ మేరకు వినియోగించారు, కేటాయించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయని వారిపై నివేదిక అందజేయాలని ఏపీఐఐసీ అధికారులను ఆమె ఆదేశించారు. విద్యుత్ సంబందిత సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో సర్వే చేయాని, వేలాడుతున్న వైర్లు, దెబ్బతిన్న విద్యుత్ స్తంబాలు గ్రామం మద్యలో నుంచి ట్రాన్స్ ఫార్మర్ల వేరొక చోటికి మార్పు ఏఏ ప్రదేశాల్లో నివేదిక రూపొందించాలని విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులను ఆమె ఆదేశించారు. విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలాగే వచ్చే వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య కనిపించకూడదని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారుఏ. అదేవిధంగా జిల్లాలో ఎక్కడ బెల్ట్ షాపులు కనిపించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు,ఎంపీ అప్పల నాయుడు, ఎమ్మెల్యేలు అదితి విజయలక్ష్మి గజపతి రాజు, బేబీ నాయన, లోకం మాధవి,కోళ్ళ లలిత కుమారి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, కలెక్టర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆటంకం కలిగించిన వారిపై చర్యలు

**మక్కువ, నవంబరు 30 ప్రభాతవార్త**



మండలంలోని శంబర గ్రామంలోని నడిమి వీధి అభివృద్ధి పనులకు కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం గ్రామానికి చెందిన కొంతమంది జిల్లా కలెక్టర్‌కు రహదారుల అభివృద్ధికి ఆటంకాలు కలుగుతున్నాయని వినతిని అందించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ గ్రామాన్ని సందర్శించాలని తహశీల్దార్ షేక్ ఇబ్రహీంకు ఆదేశించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ గ్రామాన్ని సందర్శించాలని తహశీల్దార్ ఇబ్రహీంకు ఆదేశించారు. శనివారం తహశీల్దార్ షేక్ ఇబ్రహీం నడిమి వీధి ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారి పనులకు ప్రధాన ఆటంకంగా ఉన్న ఓ మహిళ గృహాన్ని ఆయన పరిశీలించారు. రహదారి పనులకు ఆటంకం కలగకూడదని తహశీల్దార్ ఆమెకు తెలిపారు. ఆమెను కొంతమంది వినుకొండ నడిపిస్తున్నారని గ్రామస్తులు తహశీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ సోమవారం ఈ వ్యవహారాన్ని పరిష్కరిస్తామని అక్కడ ప్రజలకు తెలిపారు. సిరిమాను తిరిగే ప్రదాన రహదారి కావడంతో రహదారి వెడల్పు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## హోం మంత్రి అనితకు ఘన స్వాగతం పలికిన పార్టీ నేతలు

**నెల్లిమర్ల, నవంబరు 30 ప్రభాతవార్త**



నెల్లిమర్ల పర్యటనకు శనివారం వచ్చిన రాష్ట్ర హోంమంత్రి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అయిన వంగలపూడి అనితకు స్థానిక టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. నెల్లిమర్ల బయిరెడ్డి వీధిలో పింఛన్లు సొమ్ము పంపిణీ చేసేందుకు వచ్చిన అనితకు టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ గజమాల వేసి ఆమెకు ఘన స్వాగతం పలికి సత్కరించారుఈ కార్యక్రమంలో ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, పార్టీ నాయకులు గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, లెంక హైమావతి, రెడ్డి వేణు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## 22650 మెట్రిక్‌టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష్యం

**బొబ్బిలి, నవంబర్30ప్రభాతవార్త:**



మండలంలో 22650 మెట్రిక్‌టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష ్యంగా చేసుకొన్నామని ఎడి అగ్రికల్చర్ మజ్జిశ్యామ్‌సుందర్ వెల్లడించారు.శనివారం ఆఫీసులో మాట్లాడుతూ ఈసీజనుకు 22650 మెట్రిక టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష్యంగా చేసుకొన్నా అధనంగా పంటుంటే జిల్లా కలెక్టర్‌అద్వర్యం కొనుగోలు అదనపు అనుమతులు తీసుకొంటామని అన్నారు. బొబ్బిలి మండలంలో 17 కొనుగోలు కేంద్రాలు ప్రారంబించామని అన్నారు.మద్దత్ ధర 100కేజీలకు రూ.2300గా ప్రభుత్వ ప్రకటించిందని అన్నారు.ఒక్కో గన్నీబేగకు 3.39 పైసలు ప్రభుత్వం రైతు అకౌంటులో వేస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాలు పక్కి, చింతాడ,కలవరాయి, కోమటిపల్లి,అలజంగి ,కారాడ, రంగరాయిపురం, పెంట, మెట్టవలస, పారాది, బొడ్డవలస, గోపాలరాయుడు పేట,దిబ్బగుడ్డివలస, గొల్లపల్లి, మల్లమ్మపేట, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసామని అన్నారు.

## పార్టీ కేంద్ర కార్యాలయంలో సుజయ్‌కృష్ణ రంగారావు

**బొబ్బిలి,నవంబర్30ప్రభాతవార్త**



మాజీ మంత్రి సుజయకృష్ణరంగరావు తెలుగుదేశం పార్టీ కేంద్రకార్యాలయంలో గ్రీవెన్సీ నిర్వహించారు. పార్టీఅధిస్టానం ఆదేశాల మేరకు మంగళగిరి కేంద్రకార్యలయంలో మంత్రి ఆనం నారాయణ రెడ్డి, ఏపిస్టేట్‌ఆటవీ అబివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ చైర్మన్ సుయకృష్ణరంగారావు వినతులు స్వీకరించి అక్కడికక్కడే పరిస్కరించారని తెలియజేసారు.

## క్రమశిక్షణకు అంకిత భావానికి నిదర్శనం ఎం.బి.వి.భట్లు

**చీపురుపల్లి, నవంబరు 30 ప్రభాతవార్త**



క్రమశిక్షణ అంకిత భవానికి నిదర్శనం ఎం.బి.వి భట్లు అని జూనియర్ సివిల్ జడ్జి ప్రేమలత అన్నారు. చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.బి.వి భట్లు పదవీ విరమణ కార్యరకమానికి జూనియర్ సివల్ జడిజ ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రమశిక్షణ అంకిత భావానికి నిదర్శనం ఎం.బి.వి భట్లు అన్నారు. పదవీ విరమణ ప్రతీ ఉద్యోగ జీవితంలో వస్తుందని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులకు సమయాన్ని కేటాయించడం ద్వారా వ్యక్తి గత జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలన్నారు. పదవీ విరమణ పొందిన ఫీల్ట్ అసిస్టెంట్ ఎం.బి.వి భట్లు వారి సతీమణికి శాలువ కప్పి పుష్పగుచ్చాన్ని అందజేసి ఘనంగా పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.బి.ఎ భట్లు మాట్లాడుతూ న్యాయ శాఖలో పని చేస్తూ పదవీ విరమణ పొందడం ఎన్నో మధుర జ్ఞాపకాలను మిగిల్చిందన్నారు. న్యాయశ్యాఖలో పని చేడం తన అదృష్టమని భట్లు అన్నారు. కార్యక్రమంలో సహచర సిబ్బంది భట్లు సేవలను కొనియడారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సెషన్ జడ్జి పార్వతీపురం ఎస్.దామోదరరావు, అలాగే చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో రిటైర్మెంట్ ఫంక్షన్ ఎం.బి.వి భట్లుది దిగ్విజయంగా జరిపారు.

## ఆసుపత్రికి వెళ్ళి పింఛన్ అందజేసిన పంచాయతీ కార్యదర్శి

**దత్తిరాజేరు, నవంబరు 30 ప్రభాతవార్త**



మండలంలోని పెదకాద గ్రామానికి చెందిన రీసు తవుడు అనే వ్యక్తి చెట్టు మీద నుంచి జారి పడి చేయి విరగడంతో విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించి వైద్యం పొందుతున్న అతనికి పంచాయతీ కార్యదర్శి జగన్నాథం వృద్దాప్య పింఛన్ శనివారం అందజేశారు. కార్యదర్శి సేవలు మరువలేమని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## సామాజిక పింఛను పంపిణీకి మంత్రి అనిత శ్రీకారం

**నెల్లిమర్ల, నవంబరు 30, ప్రభాతవార్త**



నెల్లిమర్ల ఆరో వార్డులో రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత శనివారం సామాజిక పింఛను సొమ్ము పంపిణీ చేశారు. డిసెంబరు 1వ తేదీని ఈ సొమ్మును పంపిణీచేయాల్సి ఉండగా, ఆ రోజు ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు నెల్లిమర్ల ఆరోవార్డులో ఆమె రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి పలువురు లబ్దిదారులకు పింఛను సొమ్ము పంపిణీ చేశారు. మంత్రులతో పాటు ఎంఎల్ఎ లోకం నాగమాధవి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎపి మార్ ్కఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున,జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి,మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్,లెంక అప్పలనాయుడు, లెంక హైమావతి, గేదెల రాజారావు, మహంతి చిన్నంనాయుడు, కంది చంద్రశేఖర్, పతివాడ అప్పలనారాయణ,పసుపులేటి గోపి,జనసేన నాయకులు బంగారు సరోజిని, ఎం.ఎం.నాయుడు, రవ్వా నాని, డెంకాడ ఎంపీపి బంటుపల్లి వాసుదేవరావు, జనా ప్రసాద్, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, కమీషనర్ కె.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.


## మిల్లు తెరిపించాలని మంత్రి శ్రీనివాస్‌కు ఇఫ్టూ వినతి

**నెల్లిమర్ల, నవంబరు 30, ప్రభాతవార్త**

మూత పడి ఉన్న నెల్లిమర్ల జూట్ మిల్లును తెరిపించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను మిల్లు కార్మిక సంఘం (ఇఫ్టూ) ప్రతినిధులు తివనాని అప్పారావు, గంటా పాపారావు కోరారు. నెల్లిమర్ల పర్యటనకు వచ్చిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు ఈ మేరకు వారు వినతి పత్రం అందతజేశారు. తక్షణమే మిల్లు యాజమాన్యాన్ని తెప్పించాలని, మిల్లు తెరిచివేతకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, అవసరమైన ఆదేశాలను ప్రభుత్వ పరంగా జారీ చేయాలని అప్పారావు, పాపారావు కోరారు.

## పురుగుల మందు తాగి ఒకని మృతి.. మహిళ అస్వస్థత

**విజయనగరం నవంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి**





గజపతినగరం మండలంలోని మరుపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ శీర పైడిరాజు (25) పురుగుల మందు సేవించి శనివారం మృతి చెందాడు. ఎస్ఐ కె.లక్ష్మణరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం పైడిరాజు, రామలక్ష్మి పురిటిపెంట రైల్వే గేట్ సమీపంలో పురుగుల మందు తాగి ఆటోలో అపస్మారక స్థితిలో ఉండగ గజపతి నగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాధమిక చికిత్స పొందుతూ పైడిరాజు శనివారం ఉదయం మృతి చెందాడు. రామలక్ష్మి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉంది మృతుడు పైడిరాజు కు భార్య ఆదిలక్ష్మి ఉండగా, రామలక్ష్మి అనే వివాహితతో ఉన్న పరిచయం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. పురుగుల మందు తాగక ముందు పైడిరాజు, రామలక్ష్మిల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకున్నట్లు తెలుస్తున్నది. ఈ సమయంలో తీవ్ర ఆవేశానికి గురైన పైడిరాజు పురుగుల మందు తాగడంతో ఆ భయంతో రామలక్ష్మి కూడా పురుగుల మందు తాగిందని చెబుతున్నారు. పైడిరాజు తండ్రి శీర అప్పలనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

శ్రీకాకుళం వార్త

## మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు



హిరమండలం, నవంబర్ 30 ప్రభాతవార్త

శనివారం జాతీయ న్యాయ సేవా సంస్థ, రాష్ట్ర న్యాయసేవా సంస్థ మరియు జిల్లా న్యాయ సేవా సంస్థల ఆదేశాల మేరకు జాతీయ మహిళా కమిషన్ వారి ఆధ్వర్యంలో కొత్తూరు మండల న్యాయ సేవా సంస్థ అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్‌కె రాణి మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రాణి మాట్లాడుతూ మహిళల రక్షణ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని, సమాజంలో మహిళలకు ఎదురవుతున్న అనేక సమస్యలపై రక్షణ ఏ విధంగా పొందాలో వివరించారు. వరకట్న వేధింపులు ఒంటరి మహిళపై జరుగుతున్న వేధింపులకు కోర్టును ఏ విధంగా ఆశ్రయించాలో తెలిపారు. అలాగే ఈ సందర్భంగా ఈ సదస్సులో హాజరైన మహిళలకు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు జడ్జి దృష్టికి తీసుకు వస్తే దానికి తగు సూచనలు మరియు సలహాలను కూడా ఇచ్చారు. మహిళలకు అనేక రక్షణ చట్టాలు కలవని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ఈ చట్టాలకు సంబంధించిన వీడియోలు, ఆడియోలను కూడా ప్రదర్శించి వారికి అవగాహన కల్పించారు. అలాగే ఉచిత న్యాయ సహాయం కోసం 15100 కాల్ చేయవచ్చని, అలాగే ఫిర్యాదులు అందించేందుకు వన్‌స్టాప్ సెంటర్ 181కు అలాగే నేషనల్ సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నెంబర్ 1930ని సంప్రదించవచ్చని తెలిపారు. దీనికి సంబంధించిన లఘు చిత్రాలను ఆడియోలను ప్రదర్శించి మహిళలకు చైతన్యవంతులను చేశారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు హరిప్రియ, సౌజన్య, ఎంపీడీఓ ఆర్.కాళీప్రసాదరావు, తహశీల్దార్ ఎన్.హనుమంతరావు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కలమటను కలిసిన సుడా చైర్మన్ కొరికాన



కొత్తూరు, నవంబర్ 30 ప్రభాతవార్త

పాతపట్నం మాజీ ఎమ్మెల్యే శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణమూర్తిని ప్రముఖ జనసేన నేత శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (సుడా) చైర్మన్, జనసేన మహిళా నేత కొరికాన భవాని భర్త కొరికాన రవికుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల నియామకంలో భాగంగా పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు కొరికాన రవికుమార్‌ను శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (సుడా) చైర్మన్‌గా నియామకం తర్వాత ఆయన మొదటిసారిగా మండలంలోని మాతల కలమట క్యాంపు కార్యాలయంలో సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ మాజీ ఎమ్మెల్యే, శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒకరినొకరు దుశ్శాలువలతో సన్మానించుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కలమటమాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కలిసికట్టుగా పని చేసి ప్రజలకు మేలు చేకూరేలా కృషి చేద్దామన్నారు. పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షులు కలమట వెంకటరమణమూర్తిని కలిసిన వారిలో శ్రీకాకుళం జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (సుడా) అధ్యక్షులు కొరికాన రవికుమార్ వెంట జనసేన పాతపట్నం ఇన్‌చార్జ్ గేదెల చైతన్య, కొత్తూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు దొంపాక జయరాజ్, మండల ప్రధాన కార్యదర్శి అదపాకల అశోక్‌కుమార్, పలువురు జనసైనికులు ఉన్నారు.

## మొదటి రోజు 97 శాతం పెన్షన్లు పంపిణీ



సీతంపేట, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలో 31 సచివాలయాల్లో 97శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీఓ గీతాంజలి తెలిపారు. శనివారం పెన్షన్ల పంపిణీ ఏ మేరకు జరుగుతుంది పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో 7960 మంది పెన్షన్‌దారులు ఉండగా వీరికి రూ.3.26 కోట్లు మంజూరు అయ్యిందన్నారు. వీరిలో మొదటి రోజు 7740 పెన్షన్లను పెన్షన్‌దారులకు అవ్వడం జరిగిందన్నారు. నెట్వర్క్ సౌకర్యం లేకపోయినా అప్పటికీ సచివాలయ సిబ్బంది నెట్వర్క్ ఉన్న ప్రాంతాలకు వెళ్లి పెన్షన్లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హిమారక పవన్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ ఉద్యానవన ఫారంలో కాటేజీలు ఏర్పాటు



సీతంపేట, నవంబర్ 30 ప్రభాతవార్త

సీతంపేట మన్యంలో పర్యాటక ప్రాంతాన్ని సందర్శించడానికి వస్తున్న పర్యాటకులకు రాత్రి బస చేయడానికి వీలుగా తూరాయివలసలో ఉన్న ఉద్యానవన ఫారంలో కాటేజీలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్ట్ ఉద్యానవనాధికారి శ్యామ్ వెంకట్ గణేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు ఎకో టూరిజం అభివృద్ధి చేపట్టడం జరుగుతుందన్నారు. పాత పనుకువలసలో ఉన్న ఉద్యానవనాల నర్సరీలో 33 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం జరుగుతుందన్నారు.

## మన వస్తువులకు మనమే బ్రాండింగ్‌గా ఎదగాలి



వీరఘట్టం, నవంబర్ 30 ప్రభాతవార్త

మన వస్తువులకు మనమే బ్రాండింగ్ చేసుకోవాలని, ఆ స్థాయికి మనం ఎదగాలని వెలుగు ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని చలివేంద్రి గ్రామంలో మహిళా సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ గురించి మహిళా సంఘసభ్యులతో సుదీర్ఘంగా చర్చించి వివరించారు. ముఖ్యంగా సన్న,చిన్నకారు రైతులకు అధిక ఆదాయం వచ్చే విధంగా సభ్యులకు అవగాహన కల్పించారు. రైతులు పండించే పంటలకు విలువైన హెచ్చింపు చేసే అధిక ఆదాయంను ఆర్జించేందుకు వీలుగా ఓడిఓ ప్రోగ్రాంలా మన వస్తువులకు మనమే బ్రాండింగ్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో లైవ్లీ హుడ్ ఏపీఎం శివునాయుడు, ఎఫ్‌పిఓ ఏపీఎం భారతి, మండల ఏపీఎం కెల్ల రాము, సిసి ఆనంద్, చలివేంద్రి సంఘ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు



వీరఘట్టం, నవంబర్ 30 ప్రభాతవార్త

మాదకద్రవ్యాలు, చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని, నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పాలకొండ డీఎస్పీ రాంబాబు ప్రజలకు సూచించారు. శనివారం సివిల్ రైట్స్ డే సందర్భంగా సంకల్పం కార్యక్రమంలో భాగంగా స్థానిక రెల్లివీధిలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. భవిష్యత్తుకు నడవడికే ప్రధాన కారణమని దీన్ని అందరూ గుర్తెరగాలని ఆయన అన్నారు. అలాగే బెట్టింగులు, జూదం ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. మాదకద్రవ్యాలు గంజాయి తదితర మత్తు పదార్థాలతో యువత చిత్తవుతుందని నిర్మూలన దిశగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు. మత్తు పదార్థాలను రవాణాని గాని విక్రయాలు గాని పూర్తిగా అరికట్టేందుకు తమ సిబ్బందితో పూర్తి నిఘాను ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. సైబర్ క్రైమ్ పట్ల కూడా ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ఈగల్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆయన గుర్తు చేశారు. తప్పు చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై జి.కళాధర్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఆటపాటలతో అదనపు పని వేళలు



కోటబొమ్మాళి, నవంబర్ 30 ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సాయంత్రం 5 గంటల వరకు పని వేళలు పెంచితే ఎలా ఉంటుంది అనే ఉద్దేశ్యంతో నవంబర్ 22 నుంచి 30 వరకు పైలట్ ప్రాజెక్ట్‌ను అమలు చేయగా కోటబొమ్మాళి మండలంకి చెందిన కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపికైంది. పిల్లల్లో చురుకుదనం నింపే సహ పాఠ్యాంశాల కోసం శనివారం అదపు సమయాన్ని వెచ్చించారు. పిల్లల్లో ఆటలు, పాటలు, చిత్రలేఖనం, ప్రాజెక్టులు వంటి ప్రక్రియలు అభివృద్ధికి సాయపడినట్లు ఉపాధ్యాయులు షన్ముఖరావు తెలిపారు. సాయంత్రం 5 గంటల వరకు అదనపు సమయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా కూడా చలికాలం సమయం దూరప్రాంత పిల్లలకు ఇబ్బంది అయినా అదనపు సమయం మంచిదేనని తల్లిదండ్రులు, విద్యార్థులు తెలిపారు. ఈ అదనపు సమయం వెనుకబడిన మరియు పదవ తరగతి విద్యార్థులకు మంచి ఫలితాల కోసం ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు.

## మండలంలో ప్రేమయుద్ధం సినిమా షూటింగ్



కోటబొమ్మాళి, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో పీజే ప్రొడక్షన్ ఆధ్వర్యంలో ప్రేమయుద్ధం అనే వెబ్‌సిరీస్ సినిమా షూటింగ్‌ను శనివారం నిర్వహించారు. ఈ సినిమాకు మండలం కన్నేవలసకు చెందిన కాళ్ల అర్జున్, డైరెక్టర్ మరియు రైటర్‌గా పని చేస్తున్నారు. ఈ సంధర్భంగా డైరెక్టర్ అర్జున్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో అందమైన ప్రదేశాలను ప్రేక్షకులకు చూపించాలని ఉద్దేశ్యంతో హీరో, హీరోయిన్‌లపై చిత్రీకరించామని, అలాగే జిల్లాలో ఐతం కళాశాల, నువ్వలరేవు, పలాసలో పలు గ్రామాల్లో ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సినిమా ప్రేమకథ క్రైమ్ చిత్రమన్నారు. ఈ సినిమాలో చాలా మంది జిల్లాకు చెందిన నూతన నటీనటులు పని చేస్తున్నారని ఆయన తెలిపారు.

## లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌తో ఆనందం



ఆముదాలవలస, నవంబర్ 30 ప్రభాతవార్త

పింఛన్ లబ్ధిదారులకు ఒక్కరోజు ముందుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్‌తో ఊరట కలిగిస్తుందని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆముదాలవలస పట్టణంలో 13వ వార్డులో శనివారం ఇంటింటికి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన ఉదయాన్నే లబ్ధిదారులకు పింఛన్ అందించడంతో ఆనందంగా గడుపుతున్నారని తెలిపారు. ఎన్‌డిఎ ప్రభుత్వ కూటమిలో అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో పింఛన్లు ఇచ్చిన మాట ప్రకారం అందించకపోవడంతో నిరాశ చెందారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ పెంపుదల చేసి లబ్ధిదారులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు త్వరలోనే కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో పేదలందరికీ సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా అందజేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్‌నెల నుంచి నూతన రేషన్‌కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని, అర్హత గల కుటుంబాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ నెలకు సంబంధించిన పింఛన్ ఒక్కరోజు ముందుగా అందించడంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన పింఛన్ సొమ్ములు అందుకుని లబ్ధిదారులు మూడు నెలలకొకసారి తీసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తమ్మినేని విద్యాసాగర్, కూన విజయ్, బగాది రమణమూర్తి, సీపాన రాంబాబు, బసవ బాలకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు పరామర్శల్లో పాల్గొన్న కూన రవికుమార్



సరుబుజ్జిలి, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలో గల సరుబుజ్జిలి పంచాయతీలో నానుపర్తిని రమేష్ తల్లి స్వర్గస్తులైన సందర్భంగా వారి ఇంటికి, చందనాల అప్పారావు తండ్రి స్వర్గస్తులైన కారణంగా వారి ఇంటికి అలాగే విజయరాంపురం గ్రామానికి చెందిన దవల చిన్నారావు అత్త స్వర్గస్తులైన సందర్భంగా వాళ్ల ఇంటికి శనివారం నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ వెళ్లి పరామర్శించారు. అలాగే వారి ఆరోగ్య క్షేమాలు తెలుసుకుని పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో దవల సింహాచలం, బెండి శ్రీనివాసరావు, చందనాల అప్పారావు, ఎండ దొరబాబు, పాతిన శ్రీనివాసరావు, నూక ధనుంజయరావు, గండెం రవికుమార్, కొమనాపల్లి రవికుమార్, మామిడి గోపి, ఇల్లాకుల ప్రభాకర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మాణిక్యపురం విద్యార్థి ఎంపిక



కవిటి, నవంబర్ 30 ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా అరగొండ వేదికగా ఈ నెల 22 నుంచి 24 వరకు జరిగిన అండర్ 14 బాలురు విభాగంలో 68వ ఎస్‌జిఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లా టోర్నమెంట్‌లో కవిటి మండలం మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రెందిన కాళిదాస్ సాహు (8వ తరగతి) సాఫ్ట్‌బాల్ ఆటలో క్యాచర్‌గా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి జాతీయ స్థాయి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం బి.సుమలత తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని విద్యార్థిని ప్రశంసించారు. ఈ విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.తోటారావు, రవికుమార్ మహంతి సేవలను కొనియాడారు.

## రోడ్లపై పశువుల సంచారం నివారణకు చర్యలు



ఇచ్ఛాపురం, నవంబర్ 30 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై పశువుల సంచారం నివారణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ సభ్యులు కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. రోడ్లపై విచ్చలవిడిగా పశువుల సంచారాన్ని నివారించేందుకు సంతపేట పంపుహౌస్ వద్ద ఖాళీ స్థలంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు 3.50 లక్షల రూపాయలు సాధారణ నిధులు మంజూరు చేశారు. అయితే ఈ అంశంపై 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫెన్సింగ్‌కు అంత నిధులు అవసరం లేదని ఆవులను ఉంచితే వాటి నిర్వహణ వ్యయం కూడా భారంగా మారుతుందని అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో కౌన్సిల్ కోరినట్లు మొదటిసారి అపరాధ రుసుం విధించి 2వ సారి గోశాలకు తరలించాలని కోరడంతో 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి మద్దతు పలికారు. 1వ వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ ఫెన్సింగ్ వల్ల మున్సిపల్ స్థలం ఆక్రమణకు గురి కాకుండా ఉంటుందని చెప్పడంతో కౌన్సిల్ ఆమోదించింది. కుక్కల నివారణకు గతంలో ఇచ్చిన టెండర్‌ను రద్దు పరుస్తూ మరో ఏజెన్సీ ద్వారా కుక్కలకు వ్యాక్సిన్ వేసి నియంత్రణ ఆపరేషన్ చేసేందుకు పశువైద్యశాఖ వైద్యులను నియమించడంతో 5లక్షల రూపాయలు నిధులు మంజూరుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. బెల్లుపడ కాలనీ ఎర్రచెరువు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని కౌన్సిలర్ బచ్చు జగన్ కోరారు. రోడ్లపై గుంతలు పూడ్చేందుకు కౌన్సిలర్లు చెప్పిన చోట ప్రతిపాదనలు చేయడం లేదని కౌన్సిలర్ ఆశి లీలారాణి అన్నారు. డ్రైవింగ్ రాని వారికి డ్రైవర్లుగా నియమించి మున్సిపల్ నిధులు వృధా చేసేకంటే ప్రస్తుతం ఉన్న సిబ్బందిలో అనుభవజ్ఞులైన డ్రైవర్లను వినియోగించుకోవాలని కౌన్సిలర్ లీలారాణి కోరారు. గతంలో అనుభవం లేని డ్రైవర్ వల్ల పురుషోత్తపురంలో వాటర్ ట్యాంకర్ కింద పడి ఒక చిన్నారి మృతి చెందిన సంఘటనను గుర్తుకు తెచ్చారు. బస్టాండ్‌లో టాయ్‌లెట్ల నిర్మాణానికి 3.50లక్షల రూపాయల నిధులు ఖర్చు చేసే బదులు గతంలో నిర్ణయించిన ప్రకారం స్థానికంగా ఉన్న ఏజెన్సీలకు తక్కువ పిరియడ్‌కు లీజుకు ఇస్తే మేలు ఉంటుందని కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్ కుమార్, లీలారాణి, జగన్, వైస్‌చైర్‌పర్సన్ స్వర్ణమణిలు సూచించడంతో ఈ అంశాన్ని రద్దు చేశారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పది లక్షల రూపాయలతో మరమ్మతులు చేసేటప్పుడు షాపులు ఖాళీ చేయిస్తారా లేక నిర్వహణ జరుగుతుండగానే మరమ్మతులు చేస్తారా తిరిగి వారికే షాపులు కేటాయిస్తారా లేదా అన్న అంశంపై ఏఈ సురేష్‌ను కౌన్సిలర్ లీలారాణి ప్రశ్నించారు. 54 షాపుల్లో 11 షాపులు ఖాళీ చేసి మరమ్మతులు చేస్తామని మిగిలిన షాపులు నిర్వహణలో ఉండగానే ఇబ్బంది లేకుండా పూర్తి చేస్తామని చెప్పారు. కొఠారి నర్సింగ్‌హోం వెనుక ఉన్న ప్రాంతానికి గణేష్ రోడ్‌గా నామకరణం చేస్తూ కౌన్సిల్ తీర్మాణం చేసింది. విద్యుత్ స్తంభాలు వేయాలని ఎలక్ట్రికల్ ఏఈ గోవిందరావును కౌన్సిలర్లు కోరారు. ఇనుప స్తంభాలు మార్చాలని ఏఈని కోరారు. బాహుదానది నుంచి మైదానం వరకు వీధిలైట్లు వెలిగించాలని వైస్‌చైర్‌పర్సన్ స్వర్ణమణి కోరారు. రెండు కోట్ల రూపాయల సైడ్‌గ్రాంట్ నిధులు కౌన్సిలర్లుకు సమాచారం ఇవ్వకుండా పొందుపర్చడంపై వైస్‌చైర్‌పర్సన్ స్వర్ణమణి డీసెంట్ అందజేశారు. టౌన్ ప్లానింగ్ అంశంపై టిపిఓ వినయ్‌శేఖర్ సమాధానమిచ్చారు.




కవిటి గ్రామ పంచాయతీలో కొత్తగా మంజూరు కాబడిన రెండు సీకెడియు పెన్షన్లు 10వేలు చొప్పున, 5 ఎరియర్ పెన్షన్లు 8వేలు చొప్పున ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ శనివారం పంపిణీ చేశారు. ప్రభాతవార్త-కవిటి



గల్లీ నుంచి ఢిల్లీ వరకు వెళ్లిన మకరాంపురం పల్లెటూరి అమ్మాయి సాయిదీప్తి శనివారం మకరాంపురం జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంకు వచ్చి బిసిసిఐ ఒకరోజు టి20 ఆడి క్రికెట్ మైదానంలో సందడి చేసింది. సొంతవూరు మైదానంలో ఆడినందుకు గ్రామస్తులు, క్రికెట్ ఆటగాళ్లు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ప్రభాతవార్త-కంచిలి

## రాష్ట్ర కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి



మెళియాపుట్టి, నవంబర్ 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అనడానికి నిదర్శనమే నేడు ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధతో కొనుగోలు చేస్తున్న రైతన్నల ధాన్యం యొక్క సొమ్ము ప్రభుత్వం నిర్దేశించిన 48 గంటలు కాకముందే బ్యాంక్ అకౌంట్‌లో జమ కావడం కొంత మంది రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడు కూడా రైతన్నలకు అండగా ఉంటుందని అలాగే రానున్న రోజుల్లో రైతాంగం వ్యవస్థను మరింత మెరుగుపరిచే విధంగా నూతన సంస్కరణలకు నాంది పలుకుతారనే భరోసా కల్పిస్తుంది అనడానికి నిదర్శనమే నేడు రైతన్న అకౌంట్‌లో జమ కాబడిన ధాన్యం సొమ్మే ప్రత్యక్ష సాక్ష్యమని మెళియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం గ్రామ పంచాయతీకి చెందిన రైతన్నలు ఉర్లాన వెంకటస్వామి, ఉర్లాన సుభాష్, ఉర్లాన వసంత్ తెలిపారు.

## లబ్ధిదారుల ఇంట పింఛన్ల పండుగ

### తోటాడ గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, నవంబర్ 30 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి నెలా ఉదయాన్నే ప్రతి ఇంట పింఛన్లు పండుగ నెలకొంటుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండలంలో తోటాడ గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శనివారం పాల్గొని లబ్ధిదారుల ఇంటింటికి పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో పింఛన్లు ఎప్పుడు వస్తుందో తెలియక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగుతుందన్నారు. అన్ని రంగాల ప్రజలకు సకాలంలో సంక్షేమంతో పాటు కనీస మౌళిక సదుపాయాల కల్పనకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రతి నెల అందించే పింఛన్ అనివార్య కారణాల వలన లబ్ధిదారులు తీసుకోకుంటే మూడు నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రోణంకి వెంకటరావు, ఈఓపీఆర్‌డి గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి సీపాన హరీష్, టీడీపీ నాయకులు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, హనుమంతు బాలకృష్ణ, కూన అమ్మాజీ, తాండ్ర హరి, బెండి రాము, బుడుమూరు సీతారాం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 'పొదిలాపు' జన్మదిన వేడుకలు



వీరఘట్టం, నవంబర్ 30 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు జన్మదిన వేడుకలను శనివారం మండలంలోని కంబర గ్రామంలోని ఆయన స్వగృహంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ ప్రాంతంలో రాజకీయ రంగంలో ఎంతో పేరు గాంచడమే కాకుండా అందిరినీ కలుపుకుని అప్యాయతగా పేరు పెట్టి పిలిచి సహాయపడే మంచి వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు వుంది. అంతే కాకుండా తెలుగుదేశం పార్టీని అభివృద్ధి పథంలో నడిపించి అందరి మన్ననల్ని అందుకున్న పొదిలాపును అభినందించేందుకు అభిమానులు, బంధువులు తండోపతండాలుగా విచ్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అయన్ని దుశ్శాలువతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నాగావళి నీటి చౌర్యంపై అధికారులకు ఫిర్యాదు



రేగిడి, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలం సంకిలి ఈఐడీ ప్యారి షుగర్స్ నాగావళి నది నుంచి చక్కెర కర్మాగారానికి నీటి తరలింపులో అనుమతులు ఉల్లంఘనలు జరుగుతున్నట్లు, సంకిలి సర్పంచ్ బుడుమూరు పట్టాభి మరియు మెజార్టీ పాలకవర్గ సభ్యులు అప్పాపురం మాజీ సర్పంచ్ కరణం నిర్మల శ్రీనివాసరావు విజయవాడ ఇరిగేషన్ చీఫ్ అలాగే ఇతర అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. నాగావళి నీటి తరలింపులో 2002 లో జారీ చేసిన జీఓ నెంబర్ 152 తదుపరి పునరుద్ధరణ 2015 జీఓ 35 పది సంవత్సరాలకు ఇచ్చిన నీటి తరలింపు ఆదేశాలు ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. నీటి తరలింపులో ఫ్లోమీటర్ రక్షణ లేకుండా అప్పట్లో ఒక్క షుగర్ ఇండస్ట్రీకి అనుమతులు ఉండగా ఇటీవల విస్తరిస్తున్న డిస్టలరీప్లాంట్‌కు అనుమతులు లేకపోయినా నిర్దేశిత సమయం రోజుకు పది గంటలు మించి తరలింపు ఉండకుండా నిషేదం ఉన్న యధేచ్ఛగా నాగావళి నీటి చౌర్యం పాల్పడుతున్నారని పేర్కొన్నారు. తప్పుడు రీడింగ్‌లతో ప్రభుత్వ ఆదాయంతో పాటు నాగావళి జలాలను దోపిడీ చేసి దిగువ గ్రామాలకు వేసవిలో నీరు లేకుండా చేస్తున్నారని పారే నీరు చౌర్యం చేయడం ప్రాంతీయలో అభ్యంతరాలు దృష్ట్యా సంకిలి పంచాయతీ పాలకవర్గం అప్పాపురం మాజీ సర్పంచ్ నిర్మల శ్రీనివాసరావు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిపై సమగ్ర విచారణకు డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.


## సుడా చైర్మన్ కొరికానకు ప్రత్యేక అభినందనలు తెలిపిన మండల జనసైనికులు



కొత్తూరు, నవంబర్ 30 ప్రభాతవార్త

శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (సుడా) చైర్మన్ పదవిలో పాతపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్యనేత, కొరికాన రవికుమార్‌ని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆదేశాలతో కూటమి ప్రభుత్వం నియామకం చేసిన సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు శుక్రవారం కొరికాన డిసెంబర్ 5న జిల్లా కేంద్రంలో జరుగు ప్రమాణస్వీకార కార్యక్రమానికి స్థానిక జనసైనికులను ఆహ్వానం చేయడానికి కొత్తూరు విచ్చేసిన ఆయనకు మండల జనసైనికులు ఘన స్వాగతం పలుకుతూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తమ అభిమాన నేత కొరికాన రవికుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానం జరిపి తమ అభిమానాన్ని తెలియజేయడం విశేషం. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ మాట్లాడుతూ జనసైనికుల అభిమానం ఎన్నటికీ మరువరానిదని కొనియాడారు. ఈ నెల 5 నాటి తన ప్రమాణ స్వీకార మహోత్సవానికి మండలంలోని ప్రతి జనసైనికుడు తప్పక హాజరై ఆశీర్వదించాలని ఆయన కోరారు. అలాగే జిల్లా పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం పలికినట్లు సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు దొంపాక జయరాజ్, ప్రధాన కార్యదర్శి అదపాకల అశోక్‌కుమార్, చోడవరపు సింహాచలంలతో సహా జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి నాణ్యత పరీక్షలు ప్రతి వారం చేపట్టాలి



సీతంపేట, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలో నీటి నాణ్యత పరీక్షలు ప్రతి వారం చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి మహమ్మద్ గియాజుద్దీన్ స్పష్టం చేశారు.=శనివారం స్థానిక సచివాలయాన్ని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌస్ హోల్డ్ సర్వే వేగవంతం చేయాలని అన్నారు. ఎంపీడీఓ గీతాంజలి, వైద్యాధికారి భాను ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

కావలెను

★ గంట్యాడ టోల్ ప్లాజా నందు పని చేయుటకు మాజీ సైనికుల నుండి దరఖాస్తులను కోరుచున్నాము. వివరముల కొరకు మొబైల్ నెంబర్ 918318993915 తో సంప్రదించండి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

1-12pg 9 Cheli.qxd:1-12pg 9 Cheli.qxd 1/1/02 6:10 AM Page 1



# చిన్న వయసులోనే ఉద్యోగం వస్తే..



చిన్న వయసులో ఉద్యోగంమొస్తే ఆ సంతృప్తే వేరు. ఈ 2025 ఏళ్లకే మీకు ఆర్థిక స్వేచ్ఛ లభించిందని, ఎవరిపైనా ఆధారపడకుండా తమ కనీస అవసరాలు తీర్చుకోవచ్చని సంబరపడి పోతుంటారు చాలామంది. ఈ అత్యుత్సాహంతో తెలిసో తెలియకో కొన్ని పొరపాట్లు కూడా ఉంటాయి. ఫలితంగా భవిష్యత్తులో తమ కెరీర్‌పై ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు. అలా జరగకూడదంటే ఆ పొరపాట్లేంటో తెలుసుకొని సరిదిద్దుకోమంటున్నారు.

**వీటిలో మీరు ఏ టైపు?** కొంతమందికి ఇటు చదువు పూర్తి కాగానే.. అటు ఉద్యోగమొచ్చేస్తుంటుంది. ఇలా చిన్న వయసులోనే ఉద్యోగం సంపాదించిన వారిలో రెండు రకాలుంటారు. మొదటి రకం వారు అతిగా అంకితభావం చూపుతూ అన్ని పనులు తామే పూర్తిచేస్తామన్న అత్యుత్సాహం ప్రదర్శిస్తారు. రెండో రకం వ్యక్తులు వచ్చిన ఉద్యోగాన్ని సెలబ్రేట్ చేసుకోవడంలో నిమగ్నమై కెరీర్ అభివృద్ధిని విస్మరిస్తుంటారు. నిజానికి ఈ రెండు పొరపాటే అంటున్నారు నిపుణులు. కాబట్టి అత్యుత్సాహం మాని.. మనకు అప్పగించిన పనులు సకాలంలో పూర్తి చేయడం, ఇటు వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూనే.. అటు కొత్త అవకాశాలను అంది పుచ్చుకోవడం.. ఇలా రెండు బ్యాలెన్స్ చేసినప్పుడే చిన్న వయసులోనే ఉద్యోగం వచ్చినందుకు పూర్తి సార్థకత దక్కుతుందంటున్నారు నిపుణులు. మరో ఉద్యోగంలో ఉన్నతి సాధించవచ్చు. పలు కారణాల రీత్యా చిన్న వయసులో ఏదో ఒక ఉద్యోగంలో చేరే వారు కొందరైతే.. తాము లక్ష్యంగా పెట్టుకున్న ఉద్యోగం సాధిస్తారు మరికొందరు. దీంతో ఖినేను అనుకున్న ఉద్యోగం వచ్చింది.. ప్యాకేజీ బాగానే వస్తుంది.. ఈ జీవితానికి ఇది చాలుఖి అంటూ అక్కడితోనే సంతృప్తి పడుతుంటారు. దాంతో ముందు ముందు మంచి అవకాశాలు వచ్చినా వదులుకునే వారూ లేకపోలేదు. ఇలా అందివచ్చిన బహుమతి కాదనుకుంటే, కెరీర్‌లో అభివృద్ధి సాధించలేమంటున్నారు నిపుణులు. కాబట్టి నిత్య విద్యార్థిగా ఉంటూ.. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంతో పాటు కొత్త అవకాశాలను అందుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాల్సిందే. అప్పుడే కెరీర్‌లో ఉన్నతి సాధించచ్చు.

**ఆ రుజువులుండాల్సిందే!** చిన్న వయసులో రావడంతో పాటు జాబ్‌లో ఉద్యోగంలో చేరిన కొత్తలో.. కెరీర్‌కు సంబంధించిన పూర్తి అవగాహన చాలామందిలో ఉండదు. ఈ కోసం కొన్ని పొరపాట్లు చేస్తారు. ముఖ్యంగా తమ సృజనాత్మక ఆలోచనలు, పనితీరు, చేరుకున్న లక్ష్యాలకు సంబంధించిన వివరాలన్నీ.. తమ బృంద సభ్యులు, బాస్‌కు వివరిస్తారు. అయితే ఈమెయిల్ రూపంలో మీకు తెలియజేయడం, వాటికి సంబంధించిన సాఫ్ట్ కాపీలు భద్రపరుచుకోవడం.. మీరు ఇలా చేస్తే మిమ్మల్ని మీరు నిరూపించుకోవచ్చు. ప్రతికూల సమయం ఎదురైనప్పుడు, పనికి తగ్గ ప్రతిఫలం దక్కకపోయినా ఈ రుజువులే మీ ఉద్యోగానికి భరోసా కల్పిస్తాయి. పైగా మీరు ఇలా సిన్సియర్గా పనిచేస్తే.. భవిష్యత్తులో ఉన్నత అవకాశాలూ మీ తలుపు తడతాయి

# సిఎం భార్య కాదు మహిళా శక్తి ఆమె ..

**జార్ఖండ్ ముఖ్యమంత్రి భార్య... వ్యాపారవేత్త... సామాజిక కార్యకర్త. ఒకప్పుడు కల్పనా ముర్ము సోరెన్ గుర్తింపు ఇదే. ఇప్పుడు ఎమ్మెల్యే... పార్టీలో కీలక నేత. అన్నింటికీ మించి భర్తకి తిరిగి సీఎం పీఠం దక్కేలా చేసిన ధీర! ఇదంతా సాధ్యమైంది ఏడాదిలోపే! ఒక సాధారణ మహిళ నుంచి... ఇంత శక్తిమంతురాలిగా ఆమె ఎలా ఎదిగారు?**




కల్పన కూడా సగటు అమ్మాయిలాగే.. చదువు పూర్తవ్వగానే బోర్డు కంపెనీలో ఉద్యోగం సాధించాలని కలలు కన్నారు. ఈమె స్వస్థలం ఒడిశాలోని మయూర్బంజ్, పెరిగిందంతా రాంచీ, నాన్న అంపా ముర్ము ఆర్మీలో పనిచేశారు. తనలో క్రమశిక్షణ, దేశభక్తికి అదే కారణమంటారు. కల్పన. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కుటుంబాలతో కలిసి పెరగడంతో అన్ని సంప్రదాయాల గురించి కాదు... వాటిని గౌరవించడమూ తెలిసిందంట. 'ఒకరోజు మొక్కజొన్నరొట్టె, ఆవకూర తింటే మర్నాడు ఇడ్లీ, దోశ తినేవాళ్లం. నాకన్నీ ఇష్టమే' అనే కల్పనకి ఇంజినీరింగ్ పూర్తవడంతోనే పెళ్లైంది. అత్తింటి వాళ్లది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. భర్త హేమంత్ సోరెన్ ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) నాయకుడు. దీంతో పెళ్లయ్యాక కుటుంబానికే ప్రాధాన్య మిచ్చారు. కల్పన. కానీ బిజినెస్ మేనేజ్‌మెంట్ చదవాలన్నది ఆమె కోరిక, 'దూరవిద్య ద్వారా పూర్తిచేశా. కడుపుతో ఉండి చదివా. ప్రసవానికి వెళ్లేలోపు నా చేతిలో ఎంబీఏ డిగ్రీని చూసుకుని ఎంత మురిసిపోయానో. నా కలలను నిజం అంటారు తోడు నిలిచిన నా కుటుంబానికి ఎప్పుడూ రుణపడి ఉంటాను' కల్పన. తన ప్రపంచాన్ని భర్తకి పరిచయం చేశారామె. ఓసారి పంజాబీ దాబాలో థాలీ తినాలనుకున్నా. ఆయనా సరేనన్నారు. కానీ భద్రతా కారణాలరీత్యా కుదరలేదు. కానీ నా ప్రతి ఆలోచనకి హేమంత్ అండగా ఉంటారు. అదే నన్ను సేవా కార్యక్రమాల్లోకి దింపింది అని చెబుతారు..

**గిరిజన బిడ్డల చదువుకోసం...** కల్పన తల్లి చదువుకోలేదు, గిరిజన భాష మినహా హిందీ కూడా రాదు. అందుకే కల్పన 'ప్రతి మహిళా చదువుకోవాలి, అప్పుడే అభివృద్ధి' అని నమ్మారు. గిరిజన అమ్మాయిల చదువుకు సాయపడే కార్యక్రమాలను నిర్వహించారు. విద్యాసంస్థలు ప్రారంభించడంతోపాటు వ్యాపార రంగంలోకి అడుగుపెట్టారు. ఇద్దరు పిల్లలు, ఆదరించే కుటుంబం... అంతా ఆనందమే! దాన్ని రెట్టింపు చేస్తూ హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రి అయ్యారు. అంతా సవ్యంగా సాగుతోందనగా ఈ ఏడాది ప్రారంభంలో ఆయన ఓ భూవివాదానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టు అయ్యారు. అప్పుడు రాజకీయాల్లోకి అడుగు పెట్టారు కల్పన. 'తరవాతి సీఎం' అని అంతా అన్నా... రాజకీయాలు ఆమెకేం తెలుసు అన్నా... ధైర్యంగా ముందుకే అడుగేశారామె.

**తూటాల్లాంటి మాటలతో.....** చీరకట్టు... ముఖంపై చెదరని చిరునవ్వు. ఆమె ప్రత్యేకత. ఒడియా, బెంగాలీ, ఇంగ్లీష్, హిందీ, సంతాలీ భాషల్ని అనర్గళంగా మాట్లాడగలరు. తనని కలవాలంటూ ఎవరు వచ్చినా వాళ్లకు వచ్చిన భాషలోనే పలకరించేవారు. నేనూ గిరిజన వ్యక్తినే మీలో ఒకరినే. గిరిజనులు నియంతృత్వానికి తలవంచారు. అన్యాయాన్ని సహించండి అంటూ ప్రజలను ఉత్తేజపరుస్తూ భర్త తరపున పోరాడారు. రాష్ట్రమంతా ర్యాలీలు, సభలు నిర్వహించారు. నా భర్త జైలుకి వెళ్లినప్పుడు అత్తింటివారంతా కన్నీటి పర్యంతమయ్యారు. నేను మాత్రం ధైర్యంగా నిలవాలనుకున్నా. కానీ నాకూ కన్నీరాగలేదు. ఇప్పుడు మీ ప్రేమాభిమానాలు చూశాక నేనెంత బలవంతురాలినో అర్థమైంది... కుటుంబంతోపాటు మామగారు అందించిన పార్టీ బాధ్యతనీ సవ్యంగా నిర్వర్తిస్తా అంటూ తన మాటలతో ప్రజలను ఆకర్షించారు. తన వాదనని బలంగా వినిపించారు. ప్రత్యర్థులపై తూటాల్లాంటి మాటలు.... కల్పన ప్రత్యేకత కాబట్టి, నెలల వ్యవధిలోనే గాండెయ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో తొలిసారి విజయం సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ ప్రజల మనసు గెలుచుకున్నారు. తరవాత భర్త బయటికొచ్చినా... ఆమె సమావేశాలు ఆపలేదు. కొన్నిచోట్ల కల్పనను సభ పెట్టమని జనమే కోరేవారంటే ఆమెకున్న ఆదరణని అర్థం చేసుకోవచ్చు. కాబట్టే ఎన్ని అవాంతరాలొచ్చినా మళ్లీ తాజా ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేశారు. భర్త తిరిగి విజయం సాధించేలానూ చేశారు. ఈమె ప్రయాణాన్ని చూసినవారంతా 'ఇల్లాలి విజయమిది, హేమంత్ సోరెన్ ఇన్నేళ్లలో సాదించినదాన్ని కల్పన ఒక్క ఏడాదిలో తిరిగి నిర్మించారు' అంటూ కితాబులిస్తున్నారు. అందుకే ఇప్పుడు కల్పన సోరెన్... ముఖ్యమంత్రి భార్య మాత్రమే కాదు..ఓ మహిళా శక్తి. ★



# స్క్రీన్‌టైమ్ పెరిగితే..



గత రెండు దశాబ్దాలుగా భారత్ బాలికల్లో రుతుచక్రం మొదలయ్యే వయసు తగ్గుతూ వస్తోందని వైద్యులు చెబుతున్నారు. దీనికి ప్రధాన కారణాలుగా... తీసుకునే ఆహారం, దానితో పాటు జీవనశైలి మార్పులను చెబుతున్నారు. ఎక్కువగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను తీసుకుంటాం. వాటిలో కొవ్వులూ, కార్బోహైడ్రేట్లు అధిక మోతాదులో ఉన్నాయి. పైగా వాటిలో నిల్వ వేసేందుకు, రుచి, రంగు కోసం... మోనో సోడియం గ్లుటామెట్, సోడియం నైట్రేట్, కృత్రిమ గులు, గవార్ గం, సోడియం బెంజోయెట్... లాంటి అనేక పదార్థాలను జోడిస్తుంటారు. ఇవన్నీ ఇవిధ రకాలుగా ఆరోగ్యానికి హానిచేసేవే పాటు ఎక్కువ సమయం కదలకుండా స్క్రీన్ సూస్తూ కూర్చొని ఉంటూ ఆటలకు తగినంత సమయం కేటాయించడం లేదు. స్క్రీన్ని ఎక్కువగా వాడటంవల్ల హార్మోన్లలో మార్పులు ఉన్నాయి. ఆహారంలో హార్మోన్లు ఇచ్చి పెంచిన పౌల్ట్రీ ఉత్పత్తులు, పాలు... ఇవన్నీ రుతుచక్రం చాలా చిన్న వయసులోనే మొదలయ్యేందుకు సహాయపడుతున్నాయి. కొందరిలో తొమ్మిదేళ్లకే ఇంకొందరిలో అంతకంటే రెండుమూడేళ్ల ముందే శరీరంలో దార్పులు వస్తున్నాయి. వాతావరణ కాలుష్యం కూడా హార్మోన్ల అసమతుల్యతకు రణమవుతున్నాయి. ముడి పదార్థాలతో తాజా ఆహారాన్ని తీసుకోవడం, రోజూ నంత వ్యాయామం చేసేలా చూడటం వంటి జీవనశైలి మార్పులతో శరీరంలోని ముందస్తు కార్పుల్ని ఆలస్యం చేయొచ్చని నిపుణులు ఎక్కువగా చేస్తారు.

# రెండు వైపులా కడిగేయొచ్చు..





సీసాల్లో పచ్చకు భద్రపరచుకోవడం బాగుంటుంది. కానీ వాటిని కడగటం మాత్రం చాలా కష్టమే. అందుకోసం బ్రష్లు ఉన్న మాట నిజమే అయినా పేరుకున్న జిడ్డు, ఒక పట్టాన వదలవు ఈ ఇబ్బందిని తప్పించుకోవడానికి వచ్చే రెండు వైపులా బ్రష్ ఉన్న గ్లాస్ వాషర్, దట్టంగా ఉన్న దీపా లోపలే కాకుండా.. బయట కూడా క్షణాల్లో శుభ్రం చేస్తుంది. ఇది పీవీసీ మెటీరియల్ తయారైనందున ఎక్కువకాలం మన్నుతుంది. మరీ మెత్తగా లేదా గట్టిగా లేనంచున.. తేలిగ్గా సంగమిస్తుంది. వాటర్ బాటిల్స్ టీ కెటిలీను కూడా దీనితో తేలిగ్గా కడిగేయొచ్చు. ★

# కష్టాలు భక్తిని ఆపలేవు..



'నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు, వాటి అన్నిటిలోనుండి యెహోవా వానిని విడిపించును. ఆయన వారి యెముకలన్నిటిని కాపాడును, వాటిలో ఒక్కటియైనను విరిగిపోదు' (కీర్తన 34:17,18). 'ఆయన శ్రమపడిన తరువాత నలువది దినములవరకు వారికగపడుచు, దేవుని రాజ్య విషయములనుగూర్చి బోధించుచు...' (అపొ 1:3). యేసుక్రీస్తును విశ్వసించడం అంటే మన జీవితమంతా పూలపాన్పుగా ఉంటుందని అనేకుల భావన. కష్టాల నుంచి, అనారోగ్యం, ఆర్థికం వంటి ఇబ్బందుల నుండి బయటపడాలంటే 'యేసుక్రీస్తు'ను దేవుడిగా స్వీకరించు, నీకు సంతోషం కలుగును, ఆశీర్వాదలు వస్తాయని, దిక్కుమాలిన బోధనలు ఈమధ్యకాలంలో ఎక్కువగా అయ్యాయి. యేసుప్రభువు బోధనలకు భిన్నంగా బోధిస్తున్న వారంతా తాము ప్రభువుకంటే, అపొస్తలులకంటే గొప్పవారుగా భావిస్తున్నారు. ఒక క్రైస్తవ విశ్వాసికి నిజమైన నిదర్శనం అతడు శ్రమలగుండా జీవించడమే. 'తనకు ఏ కష్టాలు లేవు, బాధలు లేవు' అంటే అతడు నిజమైన విశ్వాసి అనేందుకు సందేహించాల్సిందే. ఎందుకంటే 'క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించువారందరు హింసపొందుదురు' (తిమోతి 2వ పత్రిక 3:12). ప్రభువునందు సద్భక్తితో ఎవరైతే జీవిస్తారో వారు తప్పనిసరిగా హింసించబడాల్సిందే. ఆ హింస తోటివిశ్వాసుల నుంచి కావచ్చు, కుటుంబ సభ్యుల నుంచి కావచ్చు, పనిచేసేచోట కావచ్చు. రాజీలేని విశ్వాసంతో, నీతి, నిజాయితీగా ప్రవర్తిస్తాం కాబట్టి మనపై బురదజల్లే 'హామాను'లాంటి శత్రువులు మనచుట్టే ఉంటారు. 'కష్టాల నుంచి గట్టెక్కాలంటే దేవుడిని నమ్ముకుంటే చాలు' ఈ చెత్త సువార్త బాగా పాపులర్ అవుతున్నది. కష్టాలు, బాధలు ఎన్ని అయినా, ప్రభువే నా సర్వం అని ఎవరైతే భావిస్తారో వారే అసలైన విశ్వాసులు. 'ఘర్‌వాపసీ' పేరుతో ప్రభువును నమ్ముకున్న ఇతర మతస్తులకు కౌన్సెలింగ్ ఇప్పించి, తిరిగి తమ మతంలో కలుపుకునే ప్రయత్నాలు ఉతరాంధ్రలో బాగా జరుగుతున్నది. యేసుప్రభువే నిజమైన దేవుడని, రక్షకుడని నమ్మిన తర్వాత ఆయన కోసం మరణించేవారే నిజక్రైస్తవులు. మిగిలినవారంతా డూప్లికేట్ క్రైస్తవులే. భక్తి అనేది వ్యక్తిగతమైనది. నేను నమ్మే దేవుడిని మరణం వరకూ ఆయనపై విశ్వాసం ఉంచడమే అసలైన భక్తి. కాబట్టి అశాశ్వితమైన, భౌతికమైన ప్రయోజనాల కోసం కాకుండా, ఆత్మీయ, శాశ్వితమైన ప్రయోజనం కోసం పోరాడుదాం. ప్రభువు ఎన్నో అవమానాలు, హింసలను పొందాడు. చివరికి సిలువలో మరణించాడు. మనకోసం ప్రభువు హింసించి, మరణించాడు. మనం కూడా దేవుడి కోసం జీవించాలి. అంటే పరిస్థితులు ఎలా ఉన్నాం, భక్తిజీవితంతో ముందుకు సాగిపోదాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# పెసరపప్పు రుచులు

పెసరపప్పుతో ఏం చేసినా.. ఎంత కమ్మటి వాసనో? కంది, శనగపప్పుల్లా గంటల కొద్దీ ఉడికించాల్సిన అవసరం లేదు. అలాగని పోషకాలకు తక్కువ కాదు. తడకా, చారు, చెట్నీ సూప్, సలాడ్, చిల్లా, వడ, పకోడీ, బజ్జీ, సమోసా, కిచిడీ, పరోటా, పెసరట్టు, కోసాంబరి, పాయసం, ఖీర్, లడ్డూ.. అబ్బో దీనికి ఎన్ని వంటలైనా చేయొచ్చు. పొట్ల, బీర, క్యాబేజ్, క్యాలీఫ్లవర్... దేనికి జోడించినా రుచి వేరు. పెసరపప్పుతో సూపర్ టేస్టీ రెసిపీలు మీ కోసం...

## సూప్ మూంగ్ దాల్



**కావలసినవి:** పెసరపప్పు అర కప్పు, నూనె టేబుల్‌స్పూన్, దాల్చినచెక్క అంగుళం ముక్క పసుపు పావు చెంచా, ఉప్పు రుచికి సరిపడా, లవంగాలు 3, ఎండుమిర్చి2, ఆవాలు, జీలకర్ర, జీలకర్రపొడి, ధనియాలపొడి అర చెంచా చొప్పున, కారం ముప్పావు చెంచా, నిమ్మరసం కొత్తరసం తరుగు చారెడు

**తయారీ** పెసరపప్పును అరగంట నానబెట్టి అందులో నీళ్ల వంపేసి పక్కనుంచాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక ఆవాలు.. అవి చిటపటలాడుతున్నప్పుడు దాల్చినచెక్క, లవంగాలు, జీలకర్ర, ఎండుమిర్చి వేయాలి. అరనిమిషం తర్వాత.. నానిన పెసరపప్పు, జీలకర్రపొడి, ధనియాలపొడి, కారం వేసి కలియతిప్పాలి. కొన్ని నీళ్ల కలిపి మూత పెట్టాలి. మధ్యలో కలియబెడుతూ. తినాలి. ఏడెనిమిది నిమిషాల తర్వాత కొత్తిమీర తరుగు, నిమ్మరసం వేసి దంచితే ఘుమఘుమలాడే సూబీ మూంగ్‌బల్ సిద్ధం. ఇది అన్నం, రోటీ ఎందులోకైనా బాగుంటుంది.

## హాల్వా..



కావలసినవి: పెసరపప్పు, పంచదార, నెయ్యి కప్పు చొప్పున, బొంబాయిరవ్వ, శనగపిండి రెండు టేబుల్స్పూన్ల చొప్పున, కుంకుమపువ్వు కొద్దిగా, యాలకుల పొడి అర చెంచా, పిస్తా, బాదం పప్పుల పలుకులు పావు కప్పు చదువు

**తయారీ:** పెసర పప్పును రెండు గంటలు నానబెట్టి, నీళ్ల వడకట్టేసి కాస్త బరకగా ఉండేలా గ్రైండ్ చేయాలి. ఒక పాత్రలో కప్పు నీళ్ల, పంచదార, యాలకుల పొడి, కుంకుమపువ్వు వేసి మూడు నిమిషాలు మరిగించి దించాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక పిస్తా, బాదం పప్పుల పలుకులు, శనగపిండి, బొంబాయిరవ్వలను మంచి వాసన వచ్చేదాకా వేయించాలి. అందు గ్రైండ్ చేసిన పెసరపప్పు జోడించి వేయించాలి. అది బంగారు రంగులోకి మారాక.. పంచదార పాకం జోడించి కలియతిప్పుతుండాలి. మిశ్రమం నుంచి నెయ్యి విడిపోయిందంటే హాల్వా తయారైనట్లు. మహా సులువుగా పూర్తయ్యే ఈ మిఠాయి రుచికి మాత్రం తగ్గేదే లేదన్నట్టుంటుంది.

## మూంగ్లెట్ ..



**కావలసినవి.** పెసరపప్పు అర పావు, మినపప్పు టేబుల్‌స్పూన్, వెన్న నాలుగు చెంచాలు, పెద్ద ఉల్లిపాయ, క్యారెట్, క్యాప్సికం ఒకటి చొప్పున, పచ్చిమిర్చి 2, ఉడికించిన స్వీట్‌కార్న్ రెండు టేబుల్‌స్పూన్లు, అల్లం రెండు రుచి ముక్క, ఉప్పుకి సరిపడా, వంట సోడా అర చెంచా, మిరియాల పొడి, కారం చెంచా చొప్పున, టాపింగ్ కోసం: కొత్తిమీర తరుగు, బీట్రూట్ చీలికలు, అల్లం తరుగు

**తయారీ:** పెసరపప్పును ఓ గంట నానబెట్టి.. అల్లం, పచ్చిమిర్చి, కొన్ని నీళ్ల జోడించి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ పిండిని ఒక పాత్రలోకి తీసి బీట్ చేసి, రెండు గంటలు పులియబెట్టాలి. అందులో తరిగిన ఉల్లి, క్యారెట్, క్యాప్సికం, ఉడికించిన స్వీట్‌కార్న్, వంట సోడా, మిరియాల పొడి, కారం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో అమ్లెట్ వేసి, కొత్తిమీర తరుగు, బీట్రూట్ చీలికలు, అల్లం తరుగులను చల్లాలి. అంతే.. మూంగ్లెట్ లేదా మూంగ్బాల్ వెజ్ ఆమ్లెట్ తిని ఆనందించడమే తరువాయి.

## మురుకులు ..



**కావలసినవి:** పెసరపప్పు ముప్పావు కప్పు, బియ్యప్పిండి కప్పున్నర, వెన్నరెండు టేబుల్ స్పూన్లు, నువ్వులు 2 చెంచాలు, జీలకర్ర చెంచా, ఉప్పు రుచికి తగినంత, కారం అర చెంచా, ఇంగువ చిటికెడు, నూనె వేయించేందుకు సరిపడా

**తయారీ:** ముందుగా పెసరపప్పును దోరగా వేయించి కప్పున్నర నీళ్లతో ఉడికించాలి. ఆ మెత్తటి పేస్టును మిక్సింగ్ బౌల్లోకి తీసి., బియ్యప్పిండి, కారం, ఉప్పు, వెన్న, ఇంగువ, నువ్వులు, జీలకర్ర వేసి.. పావు కప్పు నీళ్ల కూడా కలిపి.. ఉండలు కట్టకుండా మెత్తగా అయ్యేలా కలపాలి. ఈ పిండిని మురుకుల పావులో పెట్టి.. కాగుతున్న నూనెలోకి ఒత్తుకోవాలి. వాటిని రెండు వైపులా బంగారు రంగు వచ్చేదాకా వేయిస్తే సరి.. రుచికరమైన పెసర మురుకులు తయారైపోతాయి.

## కబాబ్..



**కావలసినవి:** పెసరపప్పు అర గ్లాసు, గోధుమ రొట్టె మూడు స్లైసులు, కరివేపాకు నాలుగు రెబ్బలు, కొత్తిమీర తరుగు పావు కప్పు, మొక్కజొన్న పిండి టేబుల్‌స్పూన్, ఉప్పు రుచికి తగినంత, గరం మసాలా, కారం చెంచా చొప్పున, జీలకర్ర పొడి అర చెంచా, నిమ్మరసం ఒకటిన్నర చెంచా, నూనె వేయించడానికి. సరిపడా

**తయారీ:** బ్రెడ్ను తుంచి పొడి చేయాలి. పెసరపప్పును కడిగి, మూడు గంటలు నానబెట్టాలి. ఆ నీళ్లు తీసేసి వేరే నీళ్లు పోసి ఐదు నిమిషాలు ఉడికించాలి. అందులో బ్రెడ్ పొడి, మొక్కజొన్న పిండి, కరివేపాకు, కొత్తిమీర తరుగు, గరం మసాలా, కారం, ఉప్పు, నిమ్మరసం వేసి కలపాలి. మరీ గట్టిగా ఉంటే కొద్దిగా నీళ్ల జోడించవచ్చు. ఈ మిశ్రమంతో చిన్న స్థూపాల్లా చేయాలి. అన్నీ అయ్యాక. కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేదాకా వేయిస్తే వహ్వా అనిపించే మూంగ్ దాల్ కబాబ్‌లు రెడీ.

## చెలి చిట్కాలు

**శీతాకాలం చేతులకు జాగ్రతలు:**

- రాత్రి సమయాల్లో గోరువెచ్చని అలివ్‌నూనెతో చేతుల్ని అర చేతుల్ని మర్దించండి. చేతులు అరచేతులు సున్ని తంగా మృదువుగా ఉంటాయి.
- అరచేతులకు కొబ్బరినూనెగాని, గ్లిజరిన్, రోజ్‌వాటర్ మిశ్ర మం తో గాని మర్దనం చేయండి.
- ఒక టేబుల్ స్పూన్ మిల్క్‌క్రీం కొన్ని చుక్కల గ్లిజరిన్ ఆలివ్ ఆయిల్ పన్నీరు మిశ్రమంతో చేతులను ఽమర్దన చేయండి. చేతులు సున్నితంగా నాజుకుగా వుంటాయి.

తెర


# 'నారి' నుంచి టైటిల్ పోస్టర్, గ్లింప్స్

ఆమని, వికాస్ వశిష్ఠ, మోనిక రెడ్డి, ప్రగతి, కేదార్ శంకర్, ప్రమోదినీ తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా నారి. మహిళల్ని గౌరవించాలి, ఆడిపిల్లలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు సహకరించాలి అనే కాన్సెప్ట్‌తో దర్శకుడు సూర్య వంటిపల్లి ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రొడ్యూసర్ శ్రీమతి శశి వంటిపల్లి నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న నారి సినిమా డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీఅవుతోంది. తాజాగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క ఈసినిమా టైటిల్ పోస్టర్, గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు ఎన్నో రంగాల్లో ఎదుగుతున్నారు. అయినా వారి పట్ల వివక్ష, చిన్నచూపు తగ్గ డం లేదు. సమాజ నిర్మాతలు మహిళల అనే నిజాన్ని మనమంతా గుర్తుపెట్టుకోవాలి. ఆడ పిల్లలు ఎదిగేందుకు ప్రతి ఒక్కరు తోడ్పాడు అందించాలి. మహిళల్ని గౌరవిం చాలి. ఇలాంటిగొప్పకాన్సెప్ట్ తో నారి సినిమా చేసిన సూర్య వంటిపల్లికి అభినందనలు. ఈ సినిమా పోస్టర్, గ్లింప్స్ నా చేతుల మీదు గా విడుదల చేసుకోవడం సంతోషంగా ఉంది. నారి సినిమా పెద్ద విజయాన్ని సాధించాలి. మహిళల గురించి వారి మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు సూర్య వంటిపల్లి మాట్లాడుతూ, మా నారిసినిమా టైటిల్ పోస్టర్, గ్లింప్స్ రిలీజ్ చేసిన మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు. ఆమె ఎంతో బిజీగా ఉన్నా మా మూవీ కాన్సెప్ట్ విని టైమ్ ఇచ్చారు. ఇటీవల ఓ స్కూల్ అమ్మాయి తన టీచర్‌తో అమ్మాయిగా తన కష్టాలు చెబుతూ తాను మగవాడిగా మారాలని అనుకుంటున్నట్లు చెప్పిన వీడియో ఒకటి బాగా వైరల్ అయ్యింది. ఆ సన్నివేశం మా నారి సినిమాలోనిది. ఆ అమ్మాయి నిత్యశ్రీ. మహిళల పట్ల మనం ఎలా వ్యవహరించాలి. వారికి ఎలా సపోర్ట్ చేయాలనే మంచి కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించాను.




# 'పుష్ప 2 ప్రెస్ మీట్

పుష్ప2 ది రూల్ ఇప్పుడు భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రమిది. ఇండియాస్ బిగ్గెస్ట్ ఫిలింగా రూపొందిన ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నట విశ్వరూపం చూడబోతున్నారు. బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, ఆయన క్లాస్ టేకింగ్‌తో ఈచిత్రం బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలవబోతుంది. ప్రపంచ స్థాయి నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో అత్యున్నతంగా హై బడ్జెట్‌తో నిర్మించారు. డిసెంబరు 5న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ ఈ సినిమా విషయంలో నేను థాంక్స్ చెప్పుకోవాల్సింది నిర్మాతలకు.. వాళ్ల లేకుంటే, వాళ్ల సపోర్ట్ లేకుండా ఈ సినిమా సాధ్యపడేది కాదు. ఈ చిత్రాన్ని బాలీవుడ్ లో విడుదల చేస్తున్న అనిల్ తడానిజీ, భరత్ భూషణ్‌లకు థ్యాంక్స్. పుష్ప చిత్రాన్ని కోవిడ్ టైమ్‌లో చాలా ఛాలెంజ్‌లు ఫేస్ చేసి చేయాల్సి వచ్చింది. ఈ సందర్భంగా నా టెక్నిషియన్ల అందరికి కృతజ్ఞతలు. నా చిన్ననాటి స్నేహితుడు నాకెరీర్‌లో ఎన్నో సూపర్‌హిట్ సాంగ్స్ ఇచ్చిన దేవిశ్రీ ప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. రష్మిక మందన్నా మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల ఈప్రయాణంలో ఎన్నో ఎమోషన్స్ వున్నాయి. పుష్ప దిరైజ్‌లో నా పై చిత్రీకరించిన తొలి సన్నివేశం నాకు ఇంకా గుర్తుంది. ఈ సినిమాలో అవకాశం వచ్చినప్పుడు అల్లు అర్జున్‌తో యాక్ట్ చేయడం అనగానే.. ఎలా రియాక్ట్ అవ్వాలో అర్థం కాలే దు. చాలా నెర్వస్ అయ్యాను. కానీ ఈ రోజు అల్లు అర్జున్ ఫ్యామిలీ మెంబర్‌గా ఉన్నాను. లాట్ ఆఫ్ ఎమోషన్స్ ఈ సినిమా చిత్రీకరణ లో వున్నాయి. ఈ ఐదు సంవత్సరాల ప్రయాణం ఎంతో బాండింగ్ ఏర్పడింది అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, హ్యూజ్ రెస్పాన్స్ ఎక్కడి వెళ్లినా అనూహ్యమైన రెస్పా న్స్ వస్తుంది. వీ నెవర్ ఎక్స్‌పెక్టెడ్, ఇండియా మొత్తం ఎక్కడికి వెళ్లినా గొప్ప ఆదరణ లభిస్తుంది. టెక్నిషియన్స్ హార్డ్ వర్క్ చేస్తున్నారు. ఈ చిత్రం కోసం దర్శకుడు సుకుమార్ రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తు న్నాను. ఇప్పుడు కూడా ఆయన బెస్ట్ అవుట్‌పుట్ ఇవ్వాలని వర్క్ చేస్తున్నారు. ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ అద్భుతమైన సంగీతం ఇచ్చాడు. కూబా ఫోటోగ్రఫీ మిమ్ములను మెస్మరైజ్ చేస్తుంది అన్నారు. అల్లు అర్జున్ స్వాగ్..తో ఈసినిమా వైల్డ్ ఫైర్‌గా మారిందని ఏఏ ఫిలింస్ అధినేత అనిల్ తడాని తెలిపారు. మైత్రీ మూవీస్‌తో పుష్ప చిత్రంతో తమ అసోసియేషన్ స్టార్ట్ అయ్యిందని, పుష్ప2తో తమ మైత్రీ మరో లెవల్‌కు వెళ్లిందని, సుకుమార్ లాంటి డేడికేటెడ్ దర్శకుడు ఈ సినిమాను అత్యంత భారీగా, అద్భుతంగా తీర్చిదిద్దుతున్నాడు.



# 'నభా నటేష్'కు ఔట్ లుక్ అవార్డు

బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ నభా నటేష్ మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. స్టైల్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్‌గా ఔట్ లుక్ అవార్డ్ గెల్చుకున్నారు. స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ చేతుల మీదుగా నభా ఈ అవార్డ్ స్వీకరించారు. గ్లామర్‌తో పాటు పర్ ఫార్మెన్స్ తో మెప్పించ గల హీరోయిన్‌గా పేరున్న నభా నటేష్‌కు ఈ అవార్డ్ వెల్ డిసర్వ్‌డ్ అని అనుకోవచ్చు. స్టైల్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్‌గా ఔట్ లుక్ అవార్డ్ గెల్చుకున్న నభా నటేష్ ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నభా లేటేస్ట్‌గా తెలుగులో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా మూవీస్ చేస్తోంది. నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు మూవీలో నభా నటేష్ హీరోయిన్‌గా నటి స్తోంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌లో ఉంది. అలాగే రీసెంట్ గా నాగబంధం అనే పాన్ ఇండియా మూవీని స్టార్ట్ చేసింది. ఈ రెండు చిత్రాలతో నభా నటేష్ మరోసారి అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ ఆమె ఖాతాలో ఉన్నాయి.



అనన్య పాండే నయా లుక్



# అమెజాన్ ప్రైమ్ 'ది రానా దగ్గుబాటి' షో హాల్‌చల్

టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిన మొదటి ఎపిసోడ్ తరువాత ప్రైమ్ వీడియో ది రానా దగ్గుబాటి షో రెండవ ఎపిసోడ్‌లో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల సందడి చేశారు. సరదా సంభాషణ, లాఫ్ అవుట్ లౌడ్ మూమెంట్స్, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన జర్నీ షేర్ చేశారు. సాంప్రదాయ టాక్‌షో ఫార్మాట్‌ని బ్రేక్ చేసిన ఈ షో వీక్షకులని కట్టిపడేసింది. సిద్ధూ, రానా.. శ్రీలీలని తన బాలీవుడ్ అరంగేట్రం గురించి ప్రస్థావించారు. అధికారిక ప్రకటన ఇంకా ఉండటంతో, శ్రీలీల చాలా విషయాలు వెల్లడించకుండా ఉండటానికి ప్రయత్నించింది. కానీ రానా ఒత్తిడితో చివరికి అది నిజం. నేను బాలీవుడ్‌లో పనిచేయడం ఇదే తొలిసారి. ఇది కొత్త, విభిన్నమైనది అని చెప్పారు. శ్రీలీల ఇటీవల అల్లు అర్జున్ నటించిన పుష్ప 2ఎలక్ట్రిఫైయింగ్ డ్యాన్స్ నంబర్ కిస్సిక్‌లో తన అద్భుతమైన పెర్ఫార్మెన్స్‌తో అలరించారు. బాలీవుడ్‌లో ఎంతోఆసక్తిగా ఎదురుచూస్తున్న అరంగేట్రం చూసేందుకు ఇప్పుడు అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు. రానా తాను హాజరయ్యే గ్యాదరింగ్స్‌లో శ్రీలీల



తరచుగా హాజరుకావడం గురించి ఆసక్తికరమైన విషయాలు చెప్పారు. నేను వెళ్ళే ప్రతి పెళ్ళికి నిన్ను, మీ అమ్మని చూస్తుంటాను, నా కజిన్స్ నిన్ను వాళ్ళ చెల్లి అని పిలవడం విన్నాను. అనగా, శ్రీలీల స్పందిస్తూ, మేము మీ(రానా) స్వస్థలమైన కారంచేడుకి దగ్గరగా ఉన్న ఒంగోలు నుండి వచ్చాము. మేము సంక్రాంతికి తరచుగా వెళ్తుంటాం అని చెప్పారు. స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రానా దగ్గుబాటి హోస్ట్‌గా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్, క్రియేటర్‌గా రూపొందించిన అన్ స్క్రిప్ట్ తెలుగు ఒరిజినల్ ఎనిమిది ఎపిసోడ్‌ల సిరీస్‌లో దుల్కర్ సల్మాన్, నాగ చైతన్య అక్కినేని, సిద్ధు జొన్నలగడ్డ, శ్రీలీల,నాని, ఎస్.ఎస్. రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ వంటి అద్భుతమైన అతిథులు ఉన్నారు. ప్రతి శనివారం కొత్త ఎపిసోడ్‌లు రానుంది. రానా దగ్గుబాటి షో రెండవ ఎపిసోడ్ శనివారం, నవంబర్ 30న ప్రత్యేకంగా భారతదేశంలోని ప్రైమ్ వీడియోలో, ప్రపంచ వ్యాప్తంగా 240కి పైగా దేశాలలో ప్రసారం అయింది.

# 'మోషన్' పోస్టర్ విడుదల

లైకా ప్రొడక్షన్స్ చిత్ర నిర్మాణ సంస్థ ఎన్నో గొప్ప సినిమాలను రూపొందిస్తూ తనదైన గుర్తింపును సంపాదించుకుంది. స్టార్ హీరోలు, దర్శకులతోనే సినిమాలు చేయటం కాకుండా, ఎంతో మంది న్యూ టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్‌కు సహకారాన్ని అందిస్తూ ఎంకరేజ్ చేస్తోంది. ఈ క్రమంలో ఇటీవల కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తనయుడు జాసన్ సంజయ్ దర్శకత్వంలో సినిమా చేయబోతున్నట్లు లైకా సంస్థ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అనౌన్స్‌మెంట్ సినీ ఇండస్ట్రీలో, సినీ ప్రేక్షకులు, మీడియాలో ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్నట్లు పలువురి నటీనటుల చుట్టూ అల్లుకున్న ఊహాగానాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ నేపథ్యంలో మూవీ మోషన్ పోస్టర్‌ను చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా విడుదల చేయడం అందరిలోనూ నూతనోత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా లైకా ప్రొడక్షన్స్ హెడ్ జికెఎం తమిళ్ కుమరన్ మాట్లాడుతూ"ప్రారంభం నుంచి మంచి కథకులను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తూనే ఉంది. అందులో భాగంగానే జాసన్ సంజయ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తున్నాం. ఆయన తెరకెక్కించబోతున్న కథ, ఆయన నెరేషన్ విన్నప్పుడు డిఫరెంట్‌గా అనిపించింది. అన్నింటికంటే ముఖ్యంగా, పాన్‌ఇండియా దృష్టిని ఆకర్షించే ప్రధానమైన పాయింట్ ఉంది. మనం ఎక్కడా పోగొట్టుకున్నామో అక్కడే వెతకాలి అనటాన్ని మనం చాలా సందర్భాల్లో వినే ఉంటాం. కానీ దాని కోసం మనం ఏం వెచ్చిస్తామనేదే ప్రధాన పాయింట్‌గా సినిమాను తెరకెక్కించబోతున్నారు. ఈ చిత్రంలో తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకులకు సుపరి చితుడైన సందీప్ కిషన్ ఇందులో కథానాయకుడిగా నటిస్తున్నారు. ఈ సరికొత్త కాంబో ప్రేక్షకులకు సరికొత్త అనుభవాన్నిస్తుందని మేం భావిస్తున్నాం అన్నారు. సినిమాకు సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల గురించి మాట్లాడుతూ తమన్ సినిమాకు సంగీతాన్ని అందించబోతున్నారు. ఇంకా ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులతో చర్చలు జరుపుతున్నాం. త్వరలోనే వారి వివరాలను తెలియజేస్తాం. 2025 జనవరి నుంచి సినిమా షూటింగ్‌ను స్టార్ట్ చేయబోతున్నాం అని తెలిపారు.



# 'డ్రింకర్ సాయి' నుంచి లిరికల్ సాంగ్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. డ్రింకర్ సాయి సినిమా నుంచి బాగి బాగి.. లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. బాగి బాగి.. లిరి కల్ సాంగ్‌ను శ్రీ వసంత్ మంచి బీట్‌తో కంపోజ్ చేయగా, చంద్ర బోస్‌క్యాచీ లిరిక్స్ అందించారు. జావెద్ అలీ ఎనర్జిటిక్‌గా పాడారు. ఈపాట ఎలాఉందో చూస్తే సర్రంటు కరెంటు షాక్ కొట్టినట్టు, నరాలు గుర్రాలై దౌడు తీసినట్టు, బుర్రంత గిర్రంటు సుట్టు తిరిగినట్టు, కిర్రెక్కి కిర్రాకు లవ్వు పుట్టినట్టు బాగి బాగి బాగి సూడరాదే కొంచెం ఆగి, బాగి బాగి బాగి గుండె కొట్టుకుందె కొంచెం ఆగి..అంటూ యూత్ ఫుల్ లవ్ సాంగ్‌గా ఆకట్టుకుంటుందీ పాట. ఈ సాంగ్‌లో హీరో ధర్మ చేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్ మెంట్స్ హైలైట్‌గా నిలుస్తున్నాయి. నటీనటులు: ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజప్రజ్వల్, తదితరులు. టెక్నికల్ టీమ్, కాస్ట్యూమ్ డిజైనర్స్ ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ. ఎస్ఎఫ్ఎక్స్: రఘు వీఎఫ్ఎక్స్: సుమరం రెడ్డి, ఆర్ట్: లావణ్య వేములపల్లి, కొరియోగ్రఫీ:భాను, మోయిన్, డీవోపీ: ప్రశాంత్ అంకిరెడ్డి, ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్, లైన్ ప్రొడ్యూసర్: లక్ష్మీ మురారి మ్యూజిక్: శ్రీ వసంత్, లిరిక్స్: చంద్రబోస్ పీఆర్‌ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) ప్రొడ్యూసర్స్: బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ రచన, దర్శకత్వం:కిరణ్‌తిరుమల శెట్టి.



# 'మ్యాక్స్' కమింగ్ ఫర్ రిలీజ్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ మూవీ మ్యాక్స్. వరలక్ష్మీ శరత్‌కుమార్, సునీల్ కీలక పాత్రల్లో నటించారు. ఈ



చిత్రాన్ని వీ క్రియే షన్స్, కిచ్చా క్రియేషన్స్ బ్యానర్స్‌పై కలైపులి ఎస్ థాను నిర్మించారు. విజయ్ కార్తికేయా దర్శకత్వం వహిం చారు. మ్యాక్స్ చిత్రం తెలుగులో డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. మ్యాక్స్ చిత్రంలో అర్జున్ మహాక్షయ్ అనే పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కిచ్చా సుదీప్ కనిపిం చనున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఈసినిమా టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. తెలుగులో మ్యాక్స్ సినిమాపై హై ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడు తున్నాయి. నటీనటులు: కిచ్చా సుదీప్, వరలక్ష్మీ శరత్ కుమార్, సునీల్, సంయుక్త హోర్నడ్, సుకృతి వాగల్, అనిరుధ్ భట్, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: శేఖర్ చంద్ర, ఎడిటింగ్: ఎస్ఆర్ గణేష్ బాబు, మ్యూజిక్: అజనీష్ లోకనాథ్, బ్యానర్స్: వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్, పీఆర్‌ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) నిర్మాత: కలైపులి, ఎస్. థాను.

# తెలుగులో 'పా..పా..'గా తమిళ బ్లాక్ బస్టర్ 'డా..డా'

తెలుగు తెరపైకి ఓ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామా రాబోతోంది. తమిళ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ డా..డా మూవీ తెలుగులో పా.. పా.. టైటిల్‌తో జెకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై, నిర్మాత నీరజ కోట విడుదల చేయబోతున్నారు. డిసెంబర్ 13న ఈ చిత్రాన్ని ఆంధ్ర, తెలంగాణతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా థియేటర్‌లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. గత ఏడాది తమిళంలో డా..డా మూవీ సెన్సేషనల్ హిట్ సాధించింది. కవిన్, అపర్ణ దాస్ ప్రధాన పాత్రదారులుగా, డైరెక్టర్ గణేష్ కె బాబు తెరకెక్కించిన డా..డా చిత్రం తమిళ ఆడియన్స్‌ని విపరీతంగా ఆకట్టుకుంది. కోలీవుడ్ ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్‌లకు కాసుల వర్షం కురిపించింది. అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సుమారు 30 కోట్లు వసూళ్లు సాధించి బ్లాక్ బస్టర్ విజయాన్ని నమోదు చేసుకుంది. తండ్రి కొడుకుల సెంటిమెంట్‌తో తెరకెక్కి తమిళంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన డా..డా చిత్రం పా.. పా.. పేరుతో తెలుగు ప్రేక్షకులను కూడా బాగా ఆకట్టుకుంటుందని నిర్మాత నీరజ కోట తెలిపారు. కామెడీ, భావోద్వేగం, ప్రేమ.. ఇవన్నీ సరైన స్థాయిలో మిక్స్ చేసిన ఈ ఫీల్ గుడ్ ఎమోష నల్ డ్రామా.. తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా కనెక్ట్ అవుతుందని, బ్లాక్‌బస్టర్ అవ్వడం ఖాయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంజీఎం సంస్థ నుంచి అచ్చిబాబు విడుదల చేయబోతున్నారని చెప్పారు.



నిర్మాత: నీరజ కోట,హీరో: కవిన్, హీరోయిన్: అపర్ణా దాస్, నటీనటులు: భాగ్యరాజా, వీటీవీ గణేష్, ఐశ్వర్య, ప్రదీప్ శక్తి,మ్యూజిక్: జెన్ మార్టిన్.

30-11pg10.qxdo/p:30-11pg10.qxd 1/1/02 7:30 AM Page 1



# పింక్ బాల్ టెస్ట్‌కి రెడీ





## 6 నుండి భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా

### టీమిండియాలో కెప్టెన్ రోహిత్ శర్మ ఎంట్రీ

### పింక్ బాల్ టెస్ట్‌లో గెలిచేందుకు ఆసీస్ బిగ్ స్కెచ్

**న్యూఢిల్లీ:** భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్ గవాస్కర్ 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించింది. పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టు 295 పరుగుల తేడాతో ఆసీస్‌ను ఓడించి శుభారంభం చేసింది. ఈ విజయంతో భారత జట్టు సిరీస్‌లో 10 ఆధిక్యంలో నిలిచింది. ఇప్పుడు రెండో టెస్టుమ్యాచ్‌కి ఇరు జట్లు సిద్ధమవుతున్నాయి. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో రెండో టెస్టు మ్యాచ్ డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. అడిలైడ్‌లోని ఓవల్ మైదానంలో వేదికగా జరగనున్న ఈ పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్ డే/నైట్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియాకు రోహిత్ శర్మ నాయకత్వం వహించనున్నాడు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టుకు హిట్‌మ్యాన్ అందుబాటులో లేడు. వ్యక్తిగత కారణాలతో రోహిత్ శర్మ తొలి టెస్టుకు దూరమయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా తన గైర్హాజరీలో టీమ్ ఇండియాను విజయవంతంగా నడిపించాడు. ఇప్పుడు రోహిత్ శర్మ జట్టులోకి రావడంతో కెప్టెన్ స్థానంతో ప్లేయింగ్ ఎలెవన్‌లో కనిపించనున్నాడు.

హిట్ మ్యాన్ రాకతో తొలి మ్యాచ్ ఆడిన దేవదత్ పడిక్కల్ ఔట్ తప్పుకోనున్నాడు. ఇక తొలి టెస్టులో టీమిండియా చేతిలో ఘోర పరాభం చవిచూసిన ఆస్ట్రేలియా, రెండో టెస్టులో ఆధిక్యం సంపాదించాలనే దిశగా బిగ్ స్కెచ్‌వేసింది. ఇందుకోసం జట్టులో కీలక మార్పులు చేసింది. భారత్‌పై సెంచరీ చేసిన ఆటగాడికి జట్టులో చోటు కల్పించింది. దీంతో పింక్ బాల్ టెస్ట్‌లో ఎలాగైనా గెలవాలని ఆస్ట్రేలియా భారీ మార్పు చేసింది. ఆసీస్ జట్టులో ఆల్ రౌండర్ బ్యూ వెబ్‌స్టర్‌కు చోటు కల్పించారు. మిచెల్ మార్ష్ గాయం దృష్ట్యా, ఈ టాస్మానియా ఆటగాడు అడిలైడ్ టెస్టు కోసం జట్టులో చేరాడు. అందుకు కారణం బ్యూ వెబ్‌స్టర్ ఇటీవలి ఫామ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఇటీవల ఇండియా ఎ తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకు న్నాడు. బ్యూ వెబ్‌స్టర్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 12 సెంచరీలతో 5297 పరుగులు చేశాడు. ఈ కాలంలో అతని బ్యాటింగ్ సగటు 37 కంటే ఎక్కు వగా ఉంది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో బంతితో 148 వికెట్లు తీశాడు. ఇండియా ఏ తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లోనూ వెబ్‌స్టర్ అద్భుత ప్రదర్శన చేశాడు. 2 మ్యాచ్‌ల్లో 4 ఇన్నింగ్స్‌ల్లో ఒక అర్ధ సెంచరీతో 150కి పైగా పరుగులు చేసి 7 వికెట్లు పడగొట్టాడు. న్యూ సౌత్ వేల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా బ్యూ వెబ్‌స్టర్ అద్భుత ప్రదర్శన చేశాడు.

ఈ మ్యాచ్‌లో టాస్మానియా 55 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఈ యంగ్ ప్లేయర్ బంతి, బ్యాట్ రెండింటితోనూ కీలక సహకారం అందించాడు. వెబ్‌స్టర్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 110 పరుగులు చేశాడు. అలాగే బంతితో 5 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం అతని ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుని మార్ష్‌కు ప్రత్యామ్నాయంగా అతడిని జట్టులోకి తీసుకోవాలని ఆస్ట్రేలియా టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయించింది.




## వన్డే సిరీస్ పాకిస్థాన్ సొంతం

### 2-1 తేడాతో జింబాబ్వేపై విజయం

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో జరిగిన మూడో వన్డేలో పాకిస్థాన్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. బులవాయో స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జింబాబ్వేతో జరిగిన మూడో వన్డేలో 99 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో పాకిస్థాన్ సొంతం చేసుకుంది. ఇక 304 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 40.1 ఓవర్లలో 204 పరుగులకు అలౌట్ అయింది. అతిథ్య జింబాబ్వే బ్యాటర్లలో కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ 51 పరుగులతో అర్ధ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే బెన్నెట్37 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. పాకిస్థాన్ బౌలర్లలో సైమ్ అయూబ్ 2 వికెట్లు, అర్బర్ అహ్మద్ 2 వికెట్లు, హ్యారీస్ రౌఫ్ 2 వికెట్లు, జమాల్ 2 వికెట్లు పడగొట్టారు.

ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 303 పరుగుల భారీ స్కోర్ సాధించింది. పాకిస్థాన్ బ్యాటర్లలో కక్రమాన్ గులాం 103 పరుగులు చేసి తొలి వన్డే సెంచరీ సాధించగా, షఫిక్ 50 పరుగులతో అర్ధ సెంచరీ చేసి మెరిశాడు. అలాగే మహ్మద్ రిజ్వాన్ 37 పరుగులు, సల్మాన్ అఘా 30 పరుగులు చేసి జట్టు స్కోరును పెంచారు. జింబాబ్వే బౌలర్లలో రజా 2 వికెట్లు, నగరవా 2 వికెట్లు దక్కించుకోగా, ముజాబ్‌రనీ, అక్రమ్ చెరో వికెట్ పడగొట్టారు.. ఇక ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ డిసెంబరు 1వ తేదీ నుండి ప్రారంభం కానుంది.



## లంక 42 పరుగులకు ఆలౌట్

**న్యూఢిల్లీ:** స్వదేశంలో శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో దక్షిణాఫ్రికా పేసర్ మార్కోజాన్సెన్ (7/13) బెంబేలెత్తించడంతో లంకేయులు విలవిల్లాడారు. జాన్సెన్‌తో పాటు గెరాల్డ్ కొయెట్జీ (2/18)ధాటికి తొలిఇన్నింగ్స్‌లో లంక 13.5 ఓవర్లలో 42 పరుగులకే ఆలౌట్‌అయింది. టెస్టులలో ఇది వారికి అత్యల్ప స్కోరు (అంతకుముందు పాక్‌పై 71). జాన్సెన్ 6.5 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి 13 పరుగులే ఇవ్వగా ఓ మెయిడిన్‌తో పాటు 7వికెట్లుతీసి లంకను కోలుకో లేని దెబ్బ కొట్టాడు. జాన్సెన్ ధాటికి శ్రీలంక బ్యాటర్లలో ఏకంగా ఐదుగురు డకౌట్ అవగా మరో నలుగురు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. కమిందు మెండిస్ (13), లాహిరు కుమార (10) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో సఫారీలకు 149 పరుగుల ఆధిక్యం దక్కగా రెండో ఇన్నింగ్స్‌లో 40 ఓవర్లలో 130/3 పరుగులు చేశారు.

## ఖేలో ఇండియాలో

# 323 కొత్త స్పోర్ట్స్ ప్రాజెక్ట్‌లు

### కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మండవీయా

**న్యూఢిల్లీ:** ఖేలో ఇండియా నేషనల్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ 2016-17 కింద 323 కొత్త స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని కేంద్ర క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవియా రాజ్యసభకు లిఖితపూర్వకంగా తెలిపారు. వీటి విలువ 3,073.97 కోట్ల రూపాయల విలువైన ఈ ప్రాజెక్టులను త్వరలో చేపడుతున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా క్రీడలలో విస్తృత భాగస్వామ్యాన్ని, నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. 2017-18 నుంచి 2019-20 వరకు 1,756 కోట్ల రూపాయల ఆర్థిక వ్యయంతో ఈ పథకానికి 328.77 కోట్ల రూపాయల బడ్జెట్ అందించగా, 2020-21 వరకు ఒక సంవత్సరం పాటు మధ్యంతర పొడిగింపు ఇచ్చారు. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడం ద్వారా దేశ వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి గణనీయంగా దోహదవడ్డాయి. 323 కొత్త క్రీడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదంతో 1041 ఖేలో ఇండియా కేంద్రాలు ఉన్నాయి.



ఇందులో భాగంగా పిల్లలకు శిక్షణ అందించడం, మాజీ క్రీడాకారులకు మద్దతు ఇవ్వడం, అట్టడుగు స్థాయిలో క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

## హాకీ టోర్నీలో భారత్‌కు మరో విజయం



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ జూనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జట్టు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మస్కట్‌లో జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్‌లో భారత జట్టు 3-2 గోల్స్ తేడాతో జపాన్‌ను ఓడించింది. భారత్ తరపున ధోక్‌చోమ్ కింగ్సన్ సింగ్ 12వ నిముషంలోను, రోహిత్ 36వ నిముషంలో, అరిజిత్ సింగ్ హుండల్ 39వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. జపాన్ జట్టుకు నియో సాటో 13వ నిముషం, 38వ నిముషాల్లో 2 గోల్స్ అందించారు. ఈ మ్యాచ్‌లో జపాన్ జట్టుకు ఏకంగా 16 పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. అయితే జపాన్ రెండింటిని మాత్రమే గోల్స్‌గా మలిచింది. భారత్ జట్టుకు 5 పెనాల్టీ కార్నర్‌లు దక్కగా, ఇందులో రెంటిని సద్వినియోగం చేసుకుంది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన భారత్ జట్టు 6 పాయింట్లుతో గ్రూప్ ఎలో అగ్రస్థానంలో ఉంది. ఇక శనివారం జరిగే మూడో లీగ్ మ్యాచ్‌లో చైనీస్ తైపీ జట్టుతో భారత్ హాకీ జట్టు తలపడుతుంది.

# తగ్గుతున్న వేతనాలు..పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి

**న్యూఢిల్లీ, నవంబరు 29:** భారత వృద్ధికి వెన్నెముకగా ఉంటున్న మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ద్రవ్యోల్బణం, గృహ ఖర్చులు, రవాణా ఖర్చులు పెరగడం.. వంటి విభిన్న అంశాలు ఇందుకు కారణమని ఎలరా సెక్యూరిటీస్‌ని అందించారు. జులైసెప్టెంబర్ త్రైమాసికంలో ద్రవ్యోల్బణం వల్ల లిస్టెడ్ నాన్ ఫైనాన్షియల్ కంపెనీల్లో వతనాలు 0.5 తగ్గినట్లు ఎలారా గుర్తించబడింది. ఎలరా సెక్యూరిటీ వివరాల ప్రకారం.. గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణ ప్రజల ఆదాయాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మధ్యతరగతి, పేద ప్రజలు రోజువార్ నిత్యావసర వస్తువుల కొనుగోలుకు ఇబ్బంది పడుతున్నారు. ఆదాయాల్లో మంద గమనం ప్రారంభమైంది. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా వంటి కంపెనీలకు చెందిన వస్తువుల పట్టణ డిమాండ్ క్షీణిస్తోంది. ఆయా కంపెనీ త్రైమాసిక వృద్ధికి సంబంధించి ముందుగా అంచనావేసిన దానికంటే బలహీనమైన వృద్ధి నమోదు అవు తోంది. దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి 202425 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగంలో గ్రామీణ విక్రయాలు 8 వృద్ధి చెందగా, పట్టణ విక్రయాలు 2 తగ్గాయి. ప్రభుత్వం వస్తువుల డిమాండ్‌ను పెంచేందుకు వడ్డీరేట్ల కోతలు ప్రారంభించాలని యోచిస్తోంది. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్రవ్యోల్బణ నియంత్రణ కు ప్రాధాన్యతనిస్తూ వివిధ మార్గాలను



కొనసాగిస్తోంది. దాంతో వడ్డీరేట్ల కోత నిర్ణయం వాయిదా పడుతోంది. సెప్టెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధిని 7 శాతం నుంచి 6.5 శాతం కట్ చేశారు. అంచనా ల కంటే భిన్నంగా జీడిపి వృద్ధి నమోదవుతుండడం ఆందోళన కలిగించే అంశం. మెట్రో నగరాల్లో ఇంటి ఖర్చులు భారీగా పెరుగుతున్నాయి. ఈ ఏడాదిలో రియల్ ఎస్టేట్ ధరలు ఇప్పటికీ 23 పెరిగాయి. ఇంటి అద్దెలు పట్టణ ప్రజల

## అల్టర్నేటివ్ వేదికగా ఎన్ఎస్ఇ, బిఎస్ఇ

**ముంబై, నవంబరు 29:** మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)తాజాగా ప్రముఖ ఎక్స్ఛేంజీలు ఎన్ఎస్ఇని అండ్ బిఎస్ఇని అల్టార్నేటివ్ ట్రేడింగా వ్యవహరించాలని జారీ చేసిన సర్క్యులర్ ద్వారా ఆదేశించింది. ఈ ఆదేశాలు 1 ఏప్రిల్ 2025 నుండి అమలులోకి రానున్నాయి. ఎక్స్ఛేంజీలతో చేర్చించిన తరువాత బిఎస్ఇకి ఎన్ఎస్ఇ అల్టార్నేటివ్ ట్రేడింగా ఉంటుంది, ఈరెండు ఎక్స్ఛేంజీలు జాయింట్ ఎస్ఒపిని రెడీ చేస్తాయి, అలాగే ఎక్స్ఛేంజ్ అండ్ అలెర్నేటివ్ ట్రేడింగ్ అవెన్యూ ఒకదానికి ఒకటి బాధ్యత వహిస్తాయి అని సెబీ తెలిపింది. ఎస్ఒపి సర్క్యులర్ జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల లోపు సెబీకి అందించాలి అని తెలిపింది. క్యాష్ మార్కెట్, ఈక్విటీ డెరివేటివ్‌లు, కరెన్సీ డెరివేటివ్‌లు, ఇంట్రెస్ట్ రేటు డెరివేటివ్‌లు ఉన్న ఎక్స్ఛేంజీల ఇంటర్ఆపరబుల్ విభాగాలకు కూడా రెగ్యులేటర్ ఈ ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ ప్రోటోకాల్ అంతరాయం ఏర్పడితే ఎక్స్ఛేంజ్ 75 నిమిషాలలోపు ఇతర ఎక్స్ఛేంజ్ అండ్ సెబీకి తెలియజేయల్సి ఉంటుంది. ఇది మార్కెట్ స్థిరత్వాన్ని పెంపొందించడం ఇంకా అంతరాయాలను తగ్గించడంపై సెబి దృష్టిని నొక్కి చెబుతుంది, స్టాక్ మార్కెట్ ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో ప్రారంభమయ్యాయి. గ్లోబల్ ఈక్విటీలలో మిశ్రమ ధోరణి మధ్య అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎన్టీపిసి గ్రీన్ ఎనర్జీ లాభాలతో కొనసాగుతుండగా వోడాఫోన్, జొమాటో షేర్లు రెడ్ మార్కులో ఉన్నాయి. బిఎస్ఇ బెంచ్ మార్క్ సెన్సెక్స్ 740 పాయింట్ల ఎగిసి 79,043.74వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 160 పాయింట్లు లాభంతో 24,275 వద్ద కొనసాగుతుంది.




## ట్యాక్స్ కోడ్‌ను సరళీకరించాలి: మస్క్

**వాషింగ్టన్, నవంబరు 29:** అమెరికాలో ట్యాక్స్ విధానాలను మరింతగా చేయాలనేలా యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ట్రంప్ విజయం సాధించాక తన కార్యవర్గంలో మాస్క్ వివకరామస్వామిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిసియన్సీ (పేజీ) సంయుక్త సారథులుగా నియమించిన విషయం తెలిసింది. రానున్న బ్రువ్ పాలన కాలంలో అమెరికాలోని పన్ను విధానాలను సరళీకృతం చేయడం మాస్క్ యోచిస్తున్నారు. అష్లోర్ సిట్ కెన్ అపాస్ మోస్ ఫ్రీకియావో గేమేనే అనే రీ గ్రామీ ప్రపంచంలోని వివిధ దేశాల్లో ప్రధానంగా ఉన్న పన్ను విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో వెలసిన పోస్టికకు ఎలాన్‌మస్క్ స్పందించారు. పాశ్చాదేశాల్లో యూకి తర్వాత పన్ను అమలుకు సంబంధించిన విధానా లను గరిష్ఠంగా అమెరికా అనుసరిస్తుందని, దాన్ని మరింత హిరుబద్ధీకరించి సరిగ్గా మార్చాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఎస్టర్న్ దేశాల్లో ట్యాక్స్ కోడకు సుబంధించిన విధానాలు యూకేలో 17,000 ప్లస్ పేజీలున్నాయి. తర్వాతి స్థానంలో యూఎస్ 6,800 పేజీలు ఉన్నాయి. ట్యాక్స్ విధానాలపై చెల్లింపుదారులలో రుదంగోళం నెలకొనకుండా చాలా దేశాలు వాటిని సరళీరిస్తున్నాయి. స్వీడన్ కనిష్ఠంగా కేవలు 100 పేజీల పన్ను విధానాలను అమలు చేస్తోంది.




## ఎన్విరో ఇన్‌ఫ్రా లిస్టింగ్ అదుర్స్

## వాణిజ్యం


**ముంబై, నవంబరు 29:** సీవేజ్ ట్రీట్‌మెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎన్విరో ఇన్‌ఫ్రా ఇంజినీర్స్ దలాల్ స్ట్రీట్‌లో ఘనంగా ఎంట్రీ ఇచ్చింది. శుక్రవారం ఈ కంపెనీ షేర్లు స్టాక్ ఎక్చేంజీల్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.148 కాగా, ఎన్ఎస్ఇలో 48.65శాతం ప్రీమియంతో రూ.220 వద్ద అరంగేట్రం చేసింది. అటు బిఎస్ఇలో 47.3శాతం లాభంతో రూ.218 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టింది. ఇటీవల ముగిసిన ఈ కంపెనీ ఐపిఒకు భారీ స్పందన లభించిన విషయం విదితమే. నవంబరు 26తో ఈ ఐపిఒ ముగియగా, 89.90 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మొత్తం 3 కోట్ల షేర్లను అందుబాటులో ఉంచగా, రూ.276 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 157.05 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 153.80 రెట్లు, రిటైల్ పోర్షన్ 24.48 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.195 కోట్లు సమీకరించింది. రూ.650 కోట్ల ఐపిఒలో భాగంగా ధరల శ్రేణిని రూ.140-148గా నిర్ణయించింది. 3.87 కోట్ల ఈక్విటీ షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా జారీ చేయగా, ప్రమోటర్లు 52.68 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించారు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను మూలధన అవసరాలకు, రుణాలు తిరిగి చెల్లింపులు, అనుబంధ సంస్థ ఇఐఇఎల్ మధుర ఇన్‌ఫ్రా ఇంజినీర్స్‌లో పెట్టుబడులకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు సంస్థ వినియోగించనుంది. ఎన్విరో సంస్థ వాటర్, వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ల




నిర్వహణ బాధ్యతలను చూస్తుంది. దేశవ్యాప్తంగా ఈ సేవలు అందిస్తోంది. హోమ్ సెక్యూరిటీస్ సంస్థ బుక్ రన్నింగ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.

## 17వేలకుపైగా వాట్సాప్ అకౌంట్లు బ్లాక్!

**ముంబై, నవంబరు 29:** కేంద్రం 17,000 కంటే ఎక్కువ వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేసింది. ఈ ఖాతాలన్ని ఇక్కడివి కావు. ఆగ్నేయాసియాకు చెందిన హ్యాకర్లవిగా గుర్తించింది. పలువురు కేటుగాళ్లు ఇన్వెస్ట్‌మెంట్ ప్రాఫిట్ ఆఫర్లు, గేమ్‌లు, డేటింగ్ యాప్‌లు, ఫేక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌ల పేరుతో ఖాతాలు తెరిచి ప్రజలను ఆకర్షిస్తూ మోసగిస్తున్నారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ కలిసి అలాంటి వాట్సాప్ ఖాతాను బ్లాక్ చేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను నాశనం చేయడమే లక్ష్యం నివేదికల ప్రకారం సైబర్‌దోస్త్, టెలికమ్యూనికేషన్స్ విభాగం సహకారంతో ఆగ్నేయాసియాలో సైబర్ నేరాలకు పాల్పడే వ్యక్తుల జాబితాను రూపొందించినట్లు తెలిపారు. ఆ తర్వాత వారి వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేశారు. సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగించిన వాటిని తొలగించి, భారతదేశ డిజిటల్ భద్రతను బలోపేతం చేయడమే ఈనిర్ణయం లక్ష్యమని అధికారులు అన్నారు. మే 2024లో కంబోడియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, లావోస్ వంటి సౌత్‌ఈస్ట్ ఆసియా దేశాల నుంచి సైబర్ నేరాల ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాత భారత హోం మంత్రిత్వ శాఖ ఓ దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ విచారణలో భారత్‌లో 45శాతం సైబర్ నేరాలు ఆగ్నేయాసియా దేశాలకు చెందిన వ్యక్తులే చేస్తున్నారని తేలింది. దీంతో భారతీయులు భారీగానష్టపోతున్నారు. ఈ క్రమంలోనే హ్యాకర్లు పెట్టుబడిపెట్టడం ద్వారా భారీ లాభాలను సంపాదించవచ్చని ఆకర్షిస్తున్నట్లు గుర్తించారు. ఆన్‌లైన్ గేమ్‌లతో ప్రజలను ఆకర్షిస్తూ డబ్బును లాగేస్తూ మోసం చేస్తున్నారు.




## ఒటిపిల ఆలస్యంపై ట్రాయ్ క్లారిటీ

**న్యూఢిల్లీ, నవంబరు 29:** బ్యాంకింగ్ సేవలు, ఇ-కామర్స్ సంస్థల ఒటిపి సందేశాలు డిసెంబరు 1 నుంచి ఆలస్యమవుతాయంటూ జరుగుతున్న ప్రచారంపై టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ స్పష్టత ఇచ్చింది. మోసాలను అరికట్టేందుకు సంక్షిప్తసందేశం ఎక్కడి నుంచి వస్తుందో గుర్తించడంపై టెలికాం సంస్థలకు ఇచ్చిన కారణంగా మెసేజ్‌ల డెలివరీలో జాప్యం ఉండబోదని పేర్కొంది. ఒటీపీలు కూడా ఎప్పటిలానే సత్వరం అందం అందించింది. ఆలస్యమవుతుందని ప్రచారంలో నిజం లేదని. ఈ మేరకు ట్రాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గత కొన్ని రోజులుగా స్పామ్ కాల్స్, సందేశాలకు చెక్ పెట్టేందుకు ట్రాయ్ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బల్క్ ఎస్సెమ్మెస్‌లు ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలుసుకు నేందుకు టెలికాం కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. మోస పూరిత, అవాంఛిత సందేశాలు అరికట్టడమే లక్ష్యంగా ట్రెసబిలిటీని ప్రవేశపెట్టింది. ముందుగా నవంబర్ 1 నుండి దీన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉంది. డిసెంబర్ 1 నుంచి వచ్చిన ప్రతి సందేశం తాలూక మూలాల్ని టెలికాం కంపెనీలు గుర్తించాల్సి ఉంటుంది. ఈ విధంగానే ఒటిపిలు ఆలస్యం అవుతాయంటూ వార్తలు రావడంతో ట్రాయ్ వివరణ ఇచ్చింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.